# క్రాంతి

సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి., ఎస్.టి., ఎ.ఒ.బి. కమిటీల అధికార పత్రిక

సంపుటి: 33 సంచిక: 2 మార్చి - ఏప్రిల్ 2009 వెల: ఐదు రూపాయలు



### లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| పాలస్తీనా పోరాటం | ......... 9 |
| ఎన్‌కౌంటర్లపై హైకోర్టు తీర్పు | ......... 19 |
| సంక్షోభం-మహిళలు | ......... 20 |
| సిద్ధాంత వ్యాసం | ......... మధ్య పేజీలో |
| ఎల్.టి.టి.ఇ. మహిళా సైనికులు | ......... 24 |
| రాజకీయ ఖైదీల పోరాటం | ......... 27 |
| మార్చి 23, సంస్మరణ | ......... 32 |
| అమరుల చరిత్రలు | ......... 34 |
| పోరాటాలు | ......... 36 |
| మర్కగావ్ ఆంబుష్ | ......... 41 |


# వందేళ్లు దాటిన ప్రపంచ సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభం

# 1930ల నాటి పరిస్థితుల్ని తిరిగి తెరకెక్కించిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం

1930ల నాటి ప్రపంచ ఆర్థిక సంక్షోభం (గొప్ప మాంద్యం)కు ముందునుండి కొనసాగుతూ వచ్చిన 19వ శతాబ్దంనాటి పెట్టుబడిదారీ సంక్షోభాలు 20వ శతాబ్దం ప్రారంభానికే సాధారణ సంక్షోభాలుగా, సామ్రాజ్యవాద యుద్ధాలుగా ప్రపంచ చరిత్రలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించాయి. సాధారణ సంక్షోభపు మొదటి దశ మొదటి ప్రపంచ యుద్ధ పరిణామాలను, రెండవ దశ రెండవ ప్రపంచ యుద్ధ పరిణామాలను రుచి చూపించి నేడు మూడో దశలోకి పీకల్లోతుకు కూరుకుపోయింది.




"పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభాలు-వెల్లువ, స్థబ్దత, మాంద్యం, సంక్షోభం- ఒకదాని తర్వాత మరొకటి వలయాలుగానూ, అనివార్యంగానూ వస్తాయని," మార్క్స్ చెప్పినది వాస్తవమని ప్రస్తుత సంక్షోభం మరోసారి తిరుగులేకుండా నిరూపించింది. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం 1930 నాటి ఆర్థిక మాంద్యంను అన్ని విధాలా గుర్తుకు తెస్తోంది. ఆనాడు రెండవ ప్రపంచ యుద్ధంకు దారితీసిన పరిణామాలు తిరిగి నేడు కనబడుతున్నాయి. పెట్టుబడిదారీ విధానం చెప్పే స్వేచ్ఛా మార్కెట్ కల్లబొల్లి కబుర్లకు కాలం చెల్లిపోయింది. గుత్త సంస్థలయిన కార్పొరేట్ రంగాలు ఆర్థిక, రాజకీయ రంగాల్లోనే కాకుండా మిలటరీపరంగా పంచుకోవడం, పునర్విభజన కార్యకలాపాలల్లో హెచ్చుతగ్గుల్ని మిలటరీ బలగాలతో సరిచూసుకోవడానికి పూనుకుంటున్నాయి. మార్కెట్ సమీకరణలు, మార్పులు, పోటీ, కుమ్మక్కులు అన్నీ ఆర్థిక, మిలటరీ బలగాలకు అనుగుణంగా సాగుతున్నాయి. అందుకే ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని ప్రపంచ యుద్ధం రాజకీయాలతో కలిపి ఆలోచించవలసి వస్తుంది. ఆర్థిక యుద్ధాలు, రాజకీయ యుద్ధాలు, మిలటరీ యుద్ధాలు అనేవాటి మధ్య రూప బేధమే తప్ప సారాంశంలో ఈ యుద్ధాలన్నీ సామ్రాజ్యవాద

యుద్ధాలే. సాధారణ పరిస్థితుల్లో ప్రజలకు ఆకలిని వరంగా ప్రసాదిస్తాయి. కాదంటే దురాక్రమణ దాడిలో, జాతి విద్వేష దాడిలో, మతోన్మాద దాడిలో చావును ప్రసాదిస్తాయి ఈ దోపిడీ పాలకవర్గాలు. దోపిడికి వ్యతిరేకంగా పోరాడడానికీ, తమ అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి ప్రజలు ప్రత్యామ్నాయ రంగాలను ఎంచుకొని ప్రతిఘటిస్తున్నారు. రష్యా, చైనా విప్లవాలతో పాటు అనేక జాతీయోద్యమాలు అందుకు చారిత్రక నిదర్శనాలు. ఇరాక్, ఆఫ్ఘాన్, పాలస్తీనా, జమ్మూ-కాశ్మీర్, తమిళ ఈలం పోరాటాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా రగులుకుంటున్న విప్లవోద్యమాలే నేటి ప్రత్యక్ష యుద్ధ రంగాలు. ఈ ఆర్థిక సునామి పెట్టుబడిదారీ స్వేచ్ఛా మార్కెట్‌ను, అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థను, స్టాక్ మార్కెట్‌ను, సరుకుల చలామణీ, పెట్టుబడి ఎగుమతి, ఆఖరుకు జాన్‌మేకర్ కీన్స్ సిద్ధాంతం అన్నింటినీ కలిపి ఒక్క దెబ్బతో కకావికలం చేసేసింది.

అక్టోబర్ 15న ఒక్క రోజున ఒక ట్రిలియన్ వంద బిలియన్ డాలర్ల స్టాక్ మార్కెట్ కోల్పోయింది. సెప్టెంబర్ నెలలో 7 ట్రిలియన్ డాలర్లు కోల్పోయింది. మొత్తంగా ప్రపంచ మార్కెట్ సంక్షోభ ఫలితంగా అక్టోబర్ మధ్యలో 27 ట్రిలియన్ డాలర్లు నష్టపోయింది. 2.5 ట్రిలియన్ డాలర్ల ఫెన్షన్ నిధులతోపాటు 700 బిలియన్ డాలర్లు బ్యాంకులు కోల్పోయాయి. రుణ విధానం విషపూరితమై, పరపతి క్షీణించి తీవ్ర పరిణామాలు సంభవించాయి. ఈ పరిణామాలకు గృహ రుణాల సంక్షోభం ఉత్ప్రేరకం అయ్యింది. సబ్‌ప్రైమ్ అనే కొత్త పోకడ ద్రవ్యపెట్టుబడి సృష్టించిన విషనాగు.

**సబ్‌ప్రైమ్ అంటే** - అర్హతలేని, యోగ్యత లేని వారికి రుణాలివ్వడం. ఆ రుణాలకు వారు గ్యారంటీ చూపకపోయినా పరవాలేదు. గృహాలపై అప్పును లేదా తనఖాను అమ్మడాన్ని గృహరుణాల ద్రవ్య సంస్థలు, ద్రవ్య ఉత్పత్తులు (డిరైవేటివ్స్, మార్ట్‌గేజ్ బేస్డ్ సెక్యూరిటీస్, కొల్లాటరలైజ్డ్ సెక్యూరిటీస్) అని అన్నారు. అందులో ద్రవ్యాన్ని, ఉత్పత్తిని చూడలేం. ఆ తనఖాలను కొన్ని తనఖా సంస్థలు, ద్రవ్య సంస్థలు, బ్యాంకులు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు కొనుక్కున్నాయి. ఇది ఒక విషవలయం లాంటిది. దీనిలో ఇల్లు కొనుక్కున్న కుటుంబం, అప్పిచ్చిన బ్యాంకు, ఆ తనఖాను కొనుక్కున్న తనఖా సంస్థలు, అవి తయారుచేసిన "ద్రవ్య వుత్పత్తులను" కొనుక్కున్న దేశ దేశాల ద్రవ్య సంస్థలు అలాగే మారుబేరగాళ్లు, మధ్యవర్తి దళారీ సంస్థలు ఉన్నాయి. వీరికి (రుణ గ్రహీత మినహా) వడ్డీలలో కమీషన్లు కావాలి. ఈ గృహ రుణాల 'పేకమేడల'కు నిబంధనలకు భిన్నంగా బ్యాంకులు అప్పులిచ్చాయి. అమెరికాలో 2001 నుండి పెరిగిన గృహ అవసరాలను వ్యాపార మార్గంగా మార్చివేసి ఇండ్ల విలువలను విపరీతంగా పెంచేశారు. ఒక లక్ష డాలర్ల విలువ చేయకున్నా 5 లక్షల విలువైనదిగా ప్రచారం చేశారు. బ్యాంకులు ఆశపడ్డాయి, రుణ గ్రహీత అప్పు తీర్చకపోయినా ఇల్లు అమ్మితే తనఖా సొమ్ము గ్యారంటీగా వస్తుందని అనుకున్నాయి. ఈ అత్యాశతో ఆదాయం, ఆస్తులతో సంబంధం లేకుండా బ్యాంకులు అప్పులిచ్చాయి. అర్హతలేని, యోగ్యతలేని వారికి రుణాలిచ్చి (దానినే సబ్‌ప్రైమ్ అంటారు) రుణ గ్రహీతల వర్గాన్ని తయారుచేశారు. 53 వేల (బ్రోకరేజి) కంపెనీలు 4 లక్షల మంది ఉద్యోగులతో ప్రజల్ని రుణాల వైపు, బ్యాంకులవైపు ఆకర్షించే బృహత్తర కార్యక్రమం చేపట్టి అమెరికాలో 90 శాతం జనాభాకు ఇళ్ల సౌకర్యం కల్పించారు. అమెరికాలోని 12 ట్రిలియన్ డాలర్ల తనఖా వ్యాపారంలో అత్యధిక భాగం గృహరుణాల సబ్‌ప్రైమ్ తనఖాలే. నెలవారీ వాయిదాలు కట్టకపోవడంతో సంక్షోభ కథ మొదలయింది. 2006లో 12 లక్షలు, 2007లో 15 లక్షలు, 2008లో 25 లక్షల గృహ రుణాలు మొండివి, చెల్లింపులు జరగని బాకీలుగా మిగిలాయి. 2009కి 65 లక్షలు కావచ్చని ఒక అంచనా తెలుపుతోంది. ఇంకోవైపు ఇండ్ల అవసరాలు పెరగడంతో రియల్ ఎస్టేట్ కంపెనీలు విపరీతంగా ఇండ్లు కట్టడం వలన అధికోత్పత్తి జరిగి 42 లక్షల ఇండ్లు ఎవరూ కొనకుండానే మిగిలిపోయాయి. బకాయి చెల్లింపు నిలిచిపోయి, ఇళ్ల కొనుగోలు స్థంభించిపోవడంతో ఇళ్ల ధరలు కనిష్టంగా తగ్గిపోయాయి. 2007లో గృహ విలువ 6 లక్షల డాలర్లకు పైగా తగ్గింది. గృహ రుణగ్రహీతలు నెలవారి వాయిదాలు చెల్లించలేదు. తనఖా సంస్థలకు, బ్యాంకులకు ఆదాయం తగ్గిపోయింది. తనఖా కాగితాలు చిత్తు కాగితాలయ్యాయి. ఈ విషయం తెలిసి షేర్ల ధరలు పడిపోయాయి. మదుపు పెట్టిన బ్యాంకులు దివాళా తీసాయి. మార్చి 2008లో బేర్‌స్టెర్న్ బ్యాంకు మొదట దివాళా తీసింది. అమెరికా ప్రభుత్వం జోక్యంతో ఫెడరల్ రిజర్వ్ 30 బిలియన్ డాలర్ల సహాయం చేసింది. దానిని జె.పి.మోర్గాన్ అనే ద్రవ్య, బీమా సంస్థ కొనుగోలు చేసింది. నిజానికి ఈ బ్యాంకు 1930ల మహా సంక్షోభంలో చెక్కు చెదరని భారీస్థాయి పెట్టుబడి బ్యాంకు. 2007లో కూడా షేర్ విలువ 133 డాలర్లు పలికింది. మార్చి 24, 2008 నాడు షేర్ విలువ 10 డాలర్లకే (మొత్తం బ్యాంకు 11 వందల కోట్ల డాలర్లకే) అమ్ముడు పోయింది. మరికొన్ని దివాళా తీసిన పెద్ద బ్యాంకుల్ని చూస్తే

అమెరికన్ ఇంటర్నేషనల్ గ్రూపు సంస్థ (ఎ.ఐ.జి)కు 130 దేశాల్లో, ఒక లక్షా 16 వేల మంది ఉద్యోగులున్నారు. ఒక లక్ష కోట్ల డాలర్ల బ్యాలన్స్ షీటు వున్న అతిపెద్ద వ్యాపార సంస్థ. దీని షేరు విలువ 70 డాలర్ల నుండి 2 డాలర్లకు పడిపోయింది. ప్రభుత్వం 8 వేల 500 కోట్ల డాలర్లు ఇచ్చి దీనిని ఆదుకుంది. లిమ్మన్ బ్రదర్స్ దివాళా

పెద్ద దివాళాగా చెప్పాలి. ఇది అతిపెద్ద సంస్థ. 26 వేల మంది ఉద్యోగులున్నారు. ఒక్క ఇంగ్లండ్‌లోనే 5 వేల మంది పని చేస్తున్నారు. మెరిల్‌లించ్ ఒక సంవత్సరంలోనే రోజుకు సుమారు 5 కోట్ల డాలర్లకుపైగా (అంటే ఒక సంవత్సరంలోనే ఒక వేయి 920 కోట్ల డాలర్లు) నష్టపోయింది. ఇండియన్ అమెరికా అనే తనఖా సంస్థకు 3 వేల 200 కోట్ల డాలర్లు చెల్లించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఫ్రెడ్డీమాక్, ఫానిమే రెండూ కలిసి 11 కోట్ల డాలర్లు నష్టపోయాయి. వాషింగ్టన్ మ్యూచ్‌వల్స్ సంస్థకు రెండు వేల 239 బ్రాంచీలున్నాయి. 43 వేల మంది ఉద్యోగులున్నారు. దీనిని 190 కోట్ల డాలర్లు ఇచ్చి మోర్గాన్‌చేజ్ కొన్నది. అలాగే షేర్ విలువలు పడిపోయాయి. ఎన్నో బ్యాంకులు, సంస్థలు దివాళాతీసాయి. వాకోవియా సంస్థ 15 వందల కోట్ల డాలర్లకు అమ్ముడుపోయింది. ఆమాత్రం కనీస విలువ కూడా రాక గాలికి కొట్టుకుపోయినవెన్నో.

ఈ బ్యాంకుల కార్యకలాపాలను పరిశీలిస్తే ఆ సంస్థల, ప్రభుత్వ అధికారులు చేసిన అవినీతి, ఆర్థిక కుంభకోణాలు బయటపడ్డాయి. సెప్టెంబర్‌లో ఫానిమే అండ్ ఫ్రెడ్డీమాక్, లెమన్ బ్రదర్స్, మెరిల్‌లించ్, అమెరికన్ ఇంటర్నేషనల్ గ్రూప్ ఆ తర్వాత వాషింగ్టన్ మ్యూచువల్ కూలిపోయాయి. తనఖా, ద్రవ్య, బీమా సంస్థలు సంక్షోభం నుండి బయటకు రావాలంటే 700 బిలియన్ల డాలర్లు కావాలని ప్రభుత్వ నిర్ణయం. యూరప్‌లో సబ్‌ప్రైం లెండింగ్ బాగా విస్తరిస్తోంది. ఇటలీ, జర్మనీలలో వందల కోట్ల యూరోలు సెకండరీ మార్కెట్లో చక్రం తిప్పుతున్నాయి. అమెరికా బ్యాంకుల్లో యూరో సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. ఇప్పుడు అక్కడ ద్రవ్యకొరత ఏర్పడింది. యూరప్‌లోని ద్రవ్య సంస్థలు, బ్యాంకులు కూడా కుప్పకూలడానికి సిద్ధంగా వున్నాయి. అదే ద్రవ్య సంక్షోభం.

లాభం కోసం పెట్టుబడి పెట్టే పరుగులకు అమెరికాలో గృహ మార్కెట్ ఒక ఆలంభన అయ్యింది. లాభం గూబల్లోకి వచ్చి గృహ ధరలు 23 శాతం పడిపోయి, 1/6 వంతు గృహాలు నష్టాల్లో మునిగిపోయాయి. గృహ విలువకన్నా తనఖా విలువ ఎక్కువగా ఉండడంతో 40 లక్షల గృహాలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నాయి. వాటిని ధర తగ్గించి (9%) అమ్మితే కూడా 1.6 శాతం మాత్రమే అమ్ముడుపోయాయి. గృహ రుణాల వలన ఒక ట్రిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది.

ఈ సంక్షోభం నిరుద్యోగాన్ని పెంచింది. అమెరికా లేబర్ డిపార్ట్‌మెంటు చెప్పిన లెక్కల ప్రకారం అమెరికాలో నిరుద్యోగం 11 శాతం వుంది. నిజవేతనాలు క్షీణించాయి. బ్యాంకుల్ని పాక్షికంగా జాతీయం చేసినా ధరలు పెరిగాయి. డాలరు విలువ పడిపోయింది. అనేక ట్రిలియన్ డాలర్లు మద్దతు అందించినా పరపతిస్థాయి పెరగలేదు. మాంద్యం పేరుకుపోయి అనేక కార్పోరేషన్లు దివాళా తీసాయి. కొన్ని సంస్థలు మూసివేత వైపుకు దారితీస్తున్నాయి. ఒక్క బ్యాంకింగ్ వ్యవస్థను పునర్నిర్మిస్తేనే సరిపోవడంలేదు. గృహ, ఆటో, ఎయిర్‌లైన్స్ లాంటి అనేక పరిశ్రమలు దివాళా తీసాయి. అమెరికా గృహ రుణాల గాలిబుడగ అనేక దేశాలకు విస్తరించి పేలిపోవడంతో ఆ దేశాలు కూడా గృహ రుణాల సంక్షోభంలో కూరుకుపోయాయి.

జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్ దేశాలు కూడా తిరోగమనంలో పయనిస్తున్నాయి. యూరప్ బ్యాంకింగ్ వ్యవస్థ క్షీణించింది. కరెన్సీ విలువలు పడిపోయాయి. బ్రెజిల్‌లో 40 శాతం, కొరియాలో 50 శాతం తగ్గితే ఐస్‌లాండ్ దేశమే దివాళా తీసింది. ఈ సంక్షోభ ఫలితంగా ప్రపంచ వాణిజ్య వ్యవస్థే కూలిపోవడానికి సిద్ధంగా వుంది.

## గత సంక్షోభాల చరిత్ర

1929 నాటి మహా సంక్షోభానికి నేటి 2008 సంక్షోభానికి మధ్య 80 సంవత్సరాల కాలంలో 18 ప్రధాన సంక్షోభాలు వచ్చాయి. అందులో అతిపెద్దవిగా అయిదింటిని చెపుతారు. 1) 1977లో వచ్చిన స్పెయిన్ సంక్షోభం సందర్భంగా జి.డి.పి. 16 శాతం తగ్గింది 2) 1987లో నార్వేలో వచ్చిన సంక్షోభం మూలంగా జి.డి.పి. 8 శాతం తగ్గింది. 3) 1991లో ఫిన్‌లాండ్‌లో వచ్చిన సంక్షోభం 4) 1991లోనే స్వీడన్‌లో వచ్చిన సంక్షోభం మూలంగా జి.డి.పి. 6 శాతం తగ్గింది 5) జపాన్‌లో వచ్చిన సంక్షోభం మరీ తీవ్రమయినది. దీనివల్ల జి.డి.పి. 20 శాతం తరుగుదల చూపింది. ఈ సంక్షోభాన్ని "కోల్పోయిన దశాబ్దం'' అని కూడా అన్నారు. మిగిలిన దేశాలయిన బ్రిటన్ (1974), కెనడా (1983), అమెరికా (1984), ఐస్‌లాండ్ (1985), న్యూజిలాండ్, డెన్మార్క్ (1987), ఆస్ట్రేలియా (1989), ఇటలీ (1990), బ్రిటన్ గ్రీస్ (1991), ఫ్రాన్స్ (1994), బ్రిటన్ (1995)లలో వచ్చిన సంక్షోభాలన్నీ బ్యాంకింగ్ మరియు ద్రవ్యరంగంలో వచ్చినవే అయినప్పటికీ మొదటి ఐదింటితో పోల్చినపుడు ఈ 13 చిన్నవే. జి.డి.పి. తరుగుదల కూడా తక్కువే. కాని ఆయా దేశాలపై, ప్రపంచ ఆర్థిక రంగంపై బలమైన ప్రభావాన్ని చూపాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తాలూకు అనేక కుదుపులను తేటతెల్లం చేశాయి. నేటి సంక్షోభంతోపాటు ఇప్పటి వరకు వచ్చిన సంక్షోభాలన్నింటిలోను సాధారణంగా కనబడే ప్రధాన లక్షణాలు సుమారుగా ఒకే విధంగా వున్నాయి.

**స్థిరాస్థి పెరగడం-తరగడం:** సంక్షోభ సమయానికి ముందు స్థిరాస్థి ధరలు (100 నుండి 127 పాయింట్లకు) పెరిగి, సంక్షోభ కాలంలో (98 పాయింట్లకు) తగ్గాయి. ఇంకా తీవ్రంగా పడిపోయే సూచనలున్నాయని (35 శాతం తగ్గవచ్చునని) గణాంకాలు

చెబుతున్నాయి. ఫిన్‌లాండ్, ఫిలిప్పైన్స్, కొలంబియా, హాంకాంగ్ దేశాలలో 50 నుండి 60 శాతం ధరలు పడిపోయినట్లు దాఖలాలున్నాయి. 2008 నాటికి అమెరికాలో 28 శాతం ధరలు పడిపోయాయి. గత సంక్షోభ కాలాల్లో వచ్చిన ఈ పతనాలు సగటున ఆరు సంవత్సరాలు వెంటాడితే, జపాన్‌లో మాత్రం 17 సంవత్సరాలపాటు కొనసాగాయి.

**షేర్ మార్కెట్ పెరగడం-తరగడం:** సంక్షోభకాలానికి ముందు షేర్ ధరలు (100 నుండి 115 పాయింట్లకు) పెరిగి తర్వాత తగ్గినా, మరల (132 పాయింట్ల దగ్గర) స్థిరపడినట్లు కనబడింది. అమెరికా విషయంలో అసలు 2007లో ఈ తరుగుదల కనబడలేదు. ఎందుకంటే సంక్షోభ దశలోనే ప్రోత్సాహక ప్రక్రియలో భాగంగా ఫెడరల్ రిజర్వ్ చాలా పెద్ద మొత్తాన్ని (వేల బిలియన్ల డాలర్లు) పంపిణీ చేసి తాత్కాలికంగా నిలబెట్టింది. కానీ ఆ అతుకులు తాత్కాలికమే అయ్యాయి. షేర్ల ధరలపై ఈ ప్రభావం 55 శాతం తరుగుదలగా నమోదై 3,4 సంవత్సరాలు కొనసాగవచ్చని ఆర్థిక నిపుణుల అంచనా. అత్యధికంగా ఐస్‌లాండ్‌లో 90 శాతం, ఆస్ట్రియాలో 70 శాతం షేర్ల ధరలు పడిపోయాయి. 2008లో కొన్ని ముఖ్యమైన దేశాల షేర్ల సూచి పరిశీలిస్తే పతనాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం అవుతుంది. బ్రిటన్ (69 శాతం), చైనా (62 శాతం), ఇండియా (48 శాతం), బ్రెజిల్ (43 శాతం), జర్మనీ, ఫ్రాన్స్ (42.5 శాతం), కెనడా (33 శాతం), అమెరికాలో (30 శాతం) షేర్లు పతనమయ్యాయి. ఒక్క అమెరికాలో 2008 సంవత్సరంలో ఇండ్ల ధరలు, షేర్ల ధరలు తీవ్ర స్థాయిలో పడిపోవడంతో ప్రజలు రెండు లక్షల కోట్ల డాలర్లు నికరంగా కోల్పోయారు. మే 21 వాల్‌స్ట్రీట్ కుప్పకూలిన విషయం కూడా ఈ సందర్భంగా గుర్తించుకోవాలి.

**ఎగుమతి-దిగుమతుల లోటు:** సంక్షోభం కారణంగా అన్ని చోట్ల లోటు సుమారుగా 6 శాతం దాటింది. అమెరికాలో ఇంకా ఎక్కువే వుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఒత్తిడిని ఎలా తట్టుకుంటుందో వేచి చూడాల్సిందే.

**జాతీయ స్థూల ఉత్పత్తి తరుగుదల:** అమెరికాలో 2.75 శాతం నుండి 0.95 శాతానికి తగ్గింది. ప్రస్తుత సంక్షోభ ఫలితంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, స్పెయిన్ దేశాలలో తరుగుదల కనబడుతుంది. ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలలో 2007 నాటికి ఉన్న 9 శాతం వృద్ధి 2009 నాటికి 5 శాతానికి తగ్గిపోతుందని, సంక్షోభ ఫలితంగా తలసరి ఆదాయం 9 శాతం పడిపోయిందని చెప్పింది. విదేశీ పెట్టుబడులు అకస్మాత్తుగా ఆగిపోవడం, తిరోగమించడంతో అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ పతనం మరింత ఎక్కువగా నమోదవుతున్నది.

**ప్రభుత్వ రుణ విస్ఫోటనం:** 100 నుండి 145 పాయింట్లకు పెరిగి సంక్షోభ సమయాన 210 పాయింట్లకు పెరిగింది. అమెరికాలో 130 పాయింట్లే పెరిగింది కానీ వ్యక్తిగత రుణాలు కలిపితే పరిస్థితి ఏమాత్రం కూడా ఆశాజనకంగా కనబడదు. ప్రభుత్వ రుణం సంక్షోభం తర్వాత మూడు సంవత్సరాలలో 85 శాతం పెరిగింది, పన్నుల రాబడి తగ్గిపోయింది. బ్యాంకులను సంక్షోభం నుండి బయటపడేయడానికి పెట్టిన మదుపులను తెచ్చిన రుణాలతో పోల్చితే స్వల్పమే. ప్రధానమైన విషయానికి వస్తే కృశించిన ఉత్పాదకత, ప్రభుత్వం అనుసరించిన విధానాలు, సంపద పంపిణీలో తీవ్రమైన అసమానతలు కారణాలుగా వున్నాయి. ప్రభుత్వ ఆదాయాలు తగ్గి, ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి.

**నిరుద్యోగం:** 2007తో పోలిస్తే 2009 నాటికి 3 నుండి 5 కోట్ల వరకు ప్రపంచ నిరుద్యోగుల సంఖ్య పెరగవచ్చునని ఆ లెక్కలు తెలియజేస్తున్నాయి. ఐ.టి. రంగంపై సంక్షోభం పిడుగులా పడింది. ఒక్క అమెరికా ఐ.టి. రంగంలోనే 20.4 శాతం ఉద్యోగుల్ని తొలగించింది. ప్రపంచంలో నిరుద్యోగుల సంఖ్య చాలా వేగంగా పెరిగిపోతోంది. 2007లో 19 కోట్లు ఉండగా 2008లో 20 కోట్లకు చేరింది. 2009లో 21 కోట్లు దాటవచ్చని అంచనా.

**పేదరికం:** 40 శాతం దేశాలు సంక్షోభ ఫలితంగా తీవ్ర దారిద్ర్యం ఎదుర్కొంటున్నాయి. మరో 56 శాతం దేశాలు ప్రభావితం అవుతున్నాయి. ఇండియా, బంగ్లాదేశ్, ఇథియోపియా, హైతీ, మొజాంబిక్, జాంబియాలకు ఈ సంక్షోభాన్ని ఎదుర్కునే పరిస్థితి తక్కువగా వుంది. రోజుకు రెండు డాలర్లు వెచ్చించే వారి సంఖ్య 140 కోట్లు వుంది. వీరు కూడా ఒక డాలరు ఆదాయ లెక్కల్లోకి చేరితే పేదరికం భూమండలాన్ని అతలాకుతలం చేస్తుంది.

వీటికితోడు అన్ని దేశాలలోని కరెన్సీ విలువలు పడిపోయాయి. ధరలు 150 నుండి 200 శాతం పెరిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ద్రవ్యోల్బణం రేట్లకన్నామించిన లోతైన పరిణామాలే కనబడుతున్నాయి.

## ప్రపంచీకరణ చరిత్రలో అమెరికా ఆర్థిక వ్యవస్థ

19వ శతాబ్దం వరకు గ్రేట్ బ్రిటన్ దాని అధికారంతో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయకరణ చేయడంలో ప్రధాన పాత్రను పోషించింది. రెండవ అంతర్జాతీయకరణ సార్వభౌమాధికార రాజ్యాల ఆధ్వర్యంలో జరిగింది. 1883లో జాన్ డి రాక్‌ఫెల్లర్ 'స్టాండర్డ్ ఆయిల్ ట్రస్ట్ కంపెనీని' స్థాపించాడు. ఇది మొదటి పెద్ద బహుళజాతి సంస్థ. ఆనాటి నుండి ఆర్థిక

అంతర్జాతీయకరణ మూడవ దశలోకి ప్రవేశించింది. 1983 నుండి ఆర్థిక వ్యవస్థ నికర పెరుగుదల వుంది. 19వ శతాబ్దం చివరి నాటికి అమెరికా అతిపెద్ద పారిశ్రామిక శక్తిగా ఎదిగింది. 1890 నుండి 1929 వరకు అమెరికా సామాజిక, ఆర్థిక జీవనాన్ని గుత్త సంస్థలు శాసించాయి. మూడు దశాబ్దాలు కొనసాగడానికి యూరప్‌లోని యుద్ధాలు తెచ్చిన డిమాండ్ తోడ్పడింది. పెట్టుబడిదారీ విధానంలో వినూత్న ప్రయోగాలు, ఆవిష్కరణలు జరిగాయి. అభివృద్ధి కొనసాగింది. అయితే మొదటి ప్రపంచ యుద్ధ విరమణ తర్వాత యూరప్ నుండి డిమాండ్ తగ్గింది. దేశంలో సంపద పంపిణీలో అసమానతల కారణంగా గిరాకీ తగ్గింది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గి ఉత్పత్తులు పోగుపడ్డాయి.

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఇసుక తుఫానులకుతోడు ప్రభుత్వ రాయితీల రద్దు కారణంగా వ్యవసాయ రంగం పతనమయ్యింది. స్థూల జాతీయోత్పత్తి 103.13 బిలియన్ డాలర్ల నుండి నుండి 55.7 బిలియన్ డాలర్లకు పతనమయ్యింది. ఒకటిన్నర కోట్ల మంది నిరుద్యోగులు పెరిగారు. ప్రభుత్వం వద్ద జీతాలు చెల్లించడానికి డబ్బులేదు. ఐదు వేలకు పైగా బ్యాంకులు దివాళా తీసాయి. ఇవన్నీ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. 1929 అక్టోబర్‌లో స్టాక్ మార్కెట్ పతనంతో మాంద్యం అధికారికంగా మొదలైంది. దీనికి తోడు బంగారం వాణిజ్యంలో వచ్చిన మార్పులు మాంద్యం విశ్వవ్యాపితం కావడానికి దారి తీసాయి. మాంద్యం తీవ్రంగా ఉన్న 1929-33 సంవత్సరాల కాలంలో లాభాల రేటు పడిపోయింది.

| | జాతీయాదాయం | కంపెనీ లాభం |
|---|---|---|
| 1929 | 87.814 | 8259 |
| 1930 | 75.729 | 2480 |
| 1931 | 5.970 | - 1278 |
| 1932 | 42.543 | - 3402 |
| 1933 | 40.159 | - 370 |

(మిలియన్ డాలర్లలో)

జాతీయాదాయం సగానికి పైగా తగ్గితే, కంపెనీల లాభాలు క్రమంగా తగ్గి నష్టాల్లోకి వెళ్లిపోయాయి. పెట్టుబడి విషయంలో కూడా 14.3 శాతం (1900-10), 12.2 శాతం (1919-24), 10.9 శాతం (1925-30), 5 శాతం (1935-37)కు పెట్టుబడి సమీకరణ క్రమంగా పతనమైంది. పారిశ్రామిక ఉత్పత్తి 40 శాతానికి, ప్రపంచ వాణిజ్యం 30 శాతానికి తగ్గింది. నిరుద్యోగం 24 శాతం పెరిగింది.

లాభపురేటు పతనం మాంద్యానికి ముందే మొదలై ఈ కాలంలో విస్తృతమైంది. వాస్తవానికి 1926 నుండీ క్లిష్ట పరిస్థితులు మొదలయ్యాయి. ఫైనాన్స్ మార్కెట్ల స్పెక్యులేషన్, అవినీతి కారణంగా సంపన్నుల చేతిలో లెక్కలేనంత సంపద పోగుపడి గుత్తాధిపత్యం పెరిగిపోయింది. అనేక సంవత్సరాలపాటు వేతనాల రేటుకన్నా లాభాలరేటు, అంతకన్నా స్టాక్ ధరలు పెరిగాయి. సాధారణ ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ఈ సంక్లిష్ట పరిస్థితి నుండి బయటపడవేయడానికి పెట్టుబడిదారీ వర్గ ప్రయత్నాలు అన్నీ జరిగాయి. కీన్స్ సలహాతో సంక్షోభ నివారణ చర్యలు, న్యూడీల్ పథకాల పేర సంక్షేమ పథకాలు (నిరుద్యోగ భృతి, ఆరోగ్య బీమా)తోపాటు 1935లో నేషనల్ లేబర్ రిలేషన్స్ చట్టాన్ని అమెరికా ప్రభుత్వం తెచ్చింది. శ్రేయోరాజ్య విధానాలు ఎక్కువ కాలం సాగలేదు. అయితే కార్పోరేట్ రంగం వీటిని ఆచరణలో అమలు జరగకుండా అడ్డుపడింది. కంపెనీలు దివాళా తీయడం, లాభపు రేటు కరిగిపోవడంతో ఆ వర్గాలు గందరగోళం చెందాయి. వేరే మార్గాలు ఎంచుకున్నాయి. పెట్టుబడి ఎగుమతికి దారి సుగమం చేసుకుంటూ పోయారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కీన్స్ సమక్షంలో 1944లో బ్రెటన్ వుడ్స్‌లో రూజ్‌వెల్ట్ ఆధ్వర్యంలో 44 మిత్ర దేశాలు సమావేశమై స్వేచ్ఛా వ్యాపారం, స్వేచ్ఛా పోటీ అంశాలు చర్చించి నూతన ప్రపంచ ఆర్థిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. డాలర్ ముఖ్య కరెన్సీగా మారింది. అమెరికన్ ఫెడరల్ బ్యాంకు ప్రపంచ కేంద్ర బ్యాంకుగానూ మారింది. ఈ నూతన ఒప్పందం అమలుకు, 3 సంస్థలు 1) అంతర్జాతీయ ద్రవ్యనిధి 2) ప్రపంచబ్యాంకు 3) గాట్ (ఇదే ప్రపంచ వాణిజ్య సంస్థ) ఏర్పడ్డాయి.

ఇక్కడే పెట్టుబడిదారీ ప్రపంచం ఆకాశానికెత్తిన ఆర్థికవేత్త కీన్స్ గురించి తెలుసుకుందాం.

## అసలు కీన్స్ ఏం చెప్పాడు?

బూర్జువా ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ సమతుల్య బడ్జెట్ విధానానికి భిన్నంగా మాంద్యం నెలకొన్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఆర్థిక సహాయక ప్యాకేజీలు ప్రకటించాలని ప్రతిపాదించాడు. 1920ల్లో అమెరికా ఆర్థిక వ్యవస్థ గొప్ప ముందంజ వేసింది. షేర్ మార్కెట్లు గతంకన్నా బాగా పుంజుకున్నాయి. అమెరికా ప్రభుత్వం సమతుల్య విధానాన్ని అనుసరించింది. "ప్రభుత్వం తక్కువగా ఖర్చుబెడితే ప్రయివేట్ పెట్టుబడిదారులలో విశ్వాసం పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతుంది''. దీనిని ప్రధాన స్రవంతి ఆర్థిక వేత్తలంతా బలపరుస్తున్నారు.

అయితే 1929 నాటి సంఘటనలు ఒక్క అమెరికాకే కాదు ప్రపంచానికీ గొప్ప విషాదాన్ని మిగిల్చాయి. షేర్ మార్కెట్లు హఠాత్తుగా కుప్పకూలాయి. ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఆ మహా

సంక్షోభంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థనే దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడింది.

తక్కువ ధరలు కొత్త డిమాండ్‌ను ఉత్పన్నం చేస్తాయని, ఆర్థిక వ్యవస్థ మళ్లీ పుంజుకుంటుందని సమతుల్య విధానాన్ని కొనసాగించాలని ఆర్థికవేత్తలు సూచించారు. అయితే మాంద్యం తీవ్రం కావడంతో అమెరికా ప్రభుత్వ ఆదాయం బాగా తగ్గిపోయింది. అలాగే వివిధ రంగాల్లో ప్రభుత్వ వ్యయమూ తగ్గిపోయింది. మొత్తంగా ఈ విధానం మాంద్యం పెరగడానికి తోడ్పడింది. అప్పుడు రంగంలోకి ప్రవేశించాడు కీన్స్.

వినియోగదారులు భయపడిపోయారని, అవసరాలకు కూడా ఖర్చు చేయడం లేదని కీన్స్ వాదించాడు. ఖర్చులు-ఆదాయం చక్రీయం (రొటేషన్) ఆగిపోయిందన్నాడు. లోటు బడ్జెట్ అయినప్పటికీ ప్రభుత్వం ఖర్చులు ఇతోధికంగా చేయాలని సూచించాడు.

కీన్స్ వాదనలతో ఏకీభవించిన అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డిరూజ్వెల్ట్ 'న్యూడీల్ పథకాన్ని' ప్రవేశపెట్టాడు. దీనికింద అంతర్-రాష్ట్ర హైవేలు, బహుళార్థసాధక ప్రాజెక్టులు నిర్మించాడు. ప్రజల కొనుగోలు పెరిగింది; సంక్షేమ, ఉపాధి, బీమా పథకాలతోపాటు కార్మిక అనుకూల చట్టం చేశాడు. కీన్స్ ప్రతిపాదించిన భారీ ఆర్థిక ప్యాకేజీ విధానం వలన పరిమిత ఫలితాలే వచ్చాయి. ఇవి తాత్కాలిక ఉపశమనాలేతప్ప మరేమీ కాదని అమెరికా చరిత్ర, ప్రపంచ చరిత్ర స్పష్టం చేస్తోంది. ఉత్పత్తి-ఆదాయం పంపిణీలో వున్న అసమానతల కారణంగా ప్రజలు మరింత దారిద్ర్యంతో కొనుగోలు శక్తి కోల్పోయారు. కీన్స్ ప్రజల డబ్బుతో పెట్టుబడిదారుల కష్టాలు తీర్చి మరిన్ని లాభాలు చేకూర్చే పనికి ప్రభుత్వం బాధ్యతపడాలని సూచించాడు.

1929 మహా మాంద్యంకు ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అసమానతలు, స్టాక్ మార్కెట్ పతనం, ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం లాంటి కీలక అంశాలు కారణం. కీన్స్ ప్రతిపాదనలు సమస్యను పరిష్కరించలేదు. పెట్టుబడి లాభాల వేటలో పోటీపడి లాభపు రేటును తిరిగి సాధించడానికి వాళ్లు సృష్టించే సంక్షోభాలే ఇవి.

అయితే కీన్స్ ప్రతిపాదనలు పరోక్షంగా ఉపయోగపడ్డాయి. దీనినే మరో రూపంలో నాజీ జర్మన్ ఫాసిస్టు హిట్లర్, అమెరికన్ గుత్త పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ ధనాన్ని ఆయుధోత్పత్తికి మరలించి అమలు చేశారు. కార్మిక సమ్మెలను పాశవికంగా అణచివేశారు. కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్టారు. ఉత్పత్తి పెరిగింది. కాకుంటే ఆ ఉత్పత్తి మానవ మారణహోమానికి కారణమయింది. అలా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ఆర్థిక మాంద్యం తొలగింది. పెట్టుబడిదారీ వర్గం ప్రపంచాన్ని రెండు యుద్ధ శిబిరాలుగా విభజించింది. రెండవ ప్రపంచ యుద్ధంలో ఐదు కోట్ల ప్రజల్ని బలిగొంది. ఆస్తి నష్టాన్ని, ప్రజల కడగండ్లను లెక్కగట్టలేం. ప్రజలు ఎంత మూల్యం చెల్లిస్తే 1929 సంక్షోభం గట్టెక్కిందో తలుచుకుంటే భయం కలుగుతుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిస్టు వ్యతిరేక కూటమిలో ఉంటూ అమెరికా ఫాసిస్టులైన జర్మనీ, జపాన్, ఇటలీలకే ఆయుధాలు అమ్ముకుంది. బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రియాలకు నేరుగానే మార్కెట్ చేస్తూ రెండు చేతులా సంపాదించింది. జపాన్‌పై అణుబాంబులు వేసింది. హిట్లర్ గెలవకూడదనీ, అలాగే ఓడిపోకూడదని కూడా అమెరికా కోరుకున్నది. యుద్ధానంతరం బహుళజాతీయ సంస్థలు బాగా పెరిగాయి. 1970లలో ప్రపంచంలో 7 వేలు వుంటే 50 వేలు వాటి అనుబంధ సంస్థలున్నాయి. ఇందులో అధికశాతం అమెరికా సంస్థలే. 1970లలో అమెరికాలో బంగారు నిల్వలు తగ్గాయి. వియత్నాం యుద్ధ నష్టాల కారణంగా బంగారం ప్రమాణాన్ని పక్కనబెట్టి డాలర్లు ముద్రించింది. 1976 నాటికి అస్థిర కరెన్సీ ప్రపంచాన్ని చుట్టివేసింది. పెట్టుబడుల స్వేచ్ఛా ప్రవాహం ప్రపంచ వ్యాప్తమయ్యింది. ధరలపై నియంత్రణ, వేతనాలు, పెట్టుబడులపై శాసనాలు తొలగించారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరించారు. సోవియట్ రష్యా అగ్రరాజ్యంగా పతనమయ్యాక నయా ఉదారవాదం వచ్చింది. ఏకధృవ ప్రపంచంలో ఏకైక మార్కెట్ అనే విధానం వచ్చింది. 21వ శతాబ్దపు ప్రపంచీకరణ ఇది. కీన్స్‌ను పైకెత్తి అన్ని దేశాల బడ్జెట్‌లను నడిపిస్తున్న అమెరికాని నేటి సంక్షోభ సమయంలో కీన్స్ పరిష్కారాలు గట్టెక్కించడంలేదు. ప్రభుత్వం ప్రకటించిన వందల బిలియన్ డాలర్ల మద్దతు కార్పోరేట్ సంస్థలను, బ్యాంకులను కాపాడలేకపోతున్నాయి. అంతాకలిసి పని చేయాలని జి-7 దేశాలు నిర్ణయించాయి. భయపడాల్సిన పనిలేదని పరస్పరం ధైర్యం చెప్పుకున్నాయి. కానీ షేర్ మార్కెట్ పతనం ఆగలేదు. ఒక దశలో ఇటలీ, రష్యా, ఆస్ట్రియా దేశాలు వ్యాపార లావాదేవీలను నిలిపివేశాయి. అమెరికా మొత్తంగా 2 లక్షల కోట్ల డాలర్లు, 15 యూరో దేశాలు మొత్తంగా 2 లక్షల 90 వేల కోట్ల యూరోలు, జపాన్ కూడా పెద్ద మొత్తాన్నే బ్యాంకులకు మద్దతుగా విడుదల చేసినా, కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీరేట్లు తగ్గించినా, భారత్ లాంటిచోట రిజర్వ్ బ్యాంకు వాణిజ్య బ్యాంకులకిచ్చే వడ్డీ రేటు (రెపోరేట్)తోపాటు నిల్వ నిధుల నిబంధనలను భిన్నంగా మూడుసార్లు (సి.ఆర్.ఆర్.) తగ్గించినా ఫలితం శూన్యం. ప్రభుత్వాల దగ్గరున్న ప్రజల డబ్బు గుట్టలుపోసి పంచుకుంటున్నా గుత్తపెట్టుబడిదారుల ఆకలి తీరడంలేదు, బొజ్జలు నిండడంలేదు.

కీన్స్ తెరమరుగు అయ్యాడిప్పుడు. మరో హిట్లర్ రావాలి. ఇరాక్‌పైన యుద్ధం, ఆఫ్ఘనిస్తాన్‌పైన యుద్ధం చమురు సంక్షోభాన్ని తాత్కాలికంగా పరిష్కరించినా ఆ యుద్ధాలు అమెరికాను ఒంటరి చేసి మరింత ఊబిలోకే లాగాయి. వియత్నాం యుద్ధం నాటి ఒంటరైపోయిన భయాలు అమెరికాను వెంటాడుతున్నాయి. రష్యన్ విప్లవం, చైనా విప్లవం నాటి పరిస్థితులు భయపెడుతున్నాయి. కీన్స్ కాదు, హిట్లర్ కాదు, బుష్‌లు కాదు ఇప్పుడెవరు రక్షించాలి? భారత్‌లో సింగూర్ టాటాను 'గుజరాత్' మోడీ ఆదుకున్నాడు కానీ ప్రపంచ పరిణామాలను సంక్షోభాల నుండి కాపాడి బయటపడవేసే పరిష్కారం ఏది?

## పరిష్కారాల దిశగా

2008 నవంబర్ 15న వాషింగ్టన్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ బుష్ జి-20 దేశాల సదస్సు ఏర్పాటు చేశాడు. అడుగంటిన ద్రవ్యలభ్యత, కరెన్సీ విలువల హెచ్చుతగ్గులు, స్టాక్ మార్కెట్ పతనాలు, మూతపడుతున్న కంపెనీలు, ఊడుతున్న ఉద్యోగాలు, కూలుతున్న ఆర్థిక వ్యవస్థల నేపథ్యంలో ఈ సదస్సు జరిగింది. రెండు దశాబ్దాలకుపైగా ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, వుదారీకరణల ప్రభావంతో ప్రపంచ దేశాలన్నీ పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థలతో ముడిపడి వున్నాయి. అమెరికాలోని సంక్షోభం ప్రపంచాన్ని చుట్టివేయడానికి ఇదే ప్రధాన భూమిక. సమస్య మూలాలు, కారణాలు పశ్చిమ దేశాల విధానాల్లోనే ఉన్నా పరిష్కారం పేరుతో అభివృద్ధి చెందుతున్న దేశాలను మరింత బలంగా తమ చట్రంలో బంధిస్తున్నారు ప్రపంచ నేతలు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిధిలో జి-20 దేశాలకు 90 శాతం వాటా, 75 శాతం జనాభా ఉన్నప్పటికీ అదుపాజ్ఞలు మాత్రం జి-8 దేశాలదే. అందుకే అమెరికా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్ లాంటి దేశాలు స్పష్టంగానే గడుసుదనాన్ని ప్రదర్శించి ఆర్థిక భారాన్ని బడుగు దేశాల మీదికి నెట్టివేసాయి. బ్రిక్ దేశాలుగా చెప్పుకుంటున్న బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో సహా మిగిలిన దేశాలు ఆ సదస్సులో స్పష్టంగా మాట్లాడలేకపోయాయి. ఆ సదస్సు నుండి బయటకి వచ్చిన భారత ప్రధాని మన్‌మోహన్ సింగ్ సదస్సు విజయవంతం అయిందన్నాడు.అమెరికా అణుఒప్పందంతో ముడిపడిన భారత పాలకుల మాటలు మరోలా ఊహించడం సాధ్యంకాదు కూడా.

భారతదేశంలో పరిస్థితులు అమెరికా పరిస్థితులతో పోల్చనవసరంలేదు. ఇక్కడి సంక్షోభానికి ప్రత్యక్ష కారణాలకన్నా పరోక్షకారణాలే ఎక్కువ. అంతర్గత కారణాలకన్నా బహిర్గత కారణాలే ప్రధానం. భారత ఆర్థిక వ్యవస్థ స్వతంత్రమైనది కాదు. ఇది ప్రపంచ బ్యాంకు ఆదేశాలకనుగుణంగా, అమెరికా ఆర్థిక విధానంచేత నడపబడుతున్నది. కాబట్టి అమెరికా, ప్రపంచ సంక్షోభాల భారాన్ని భారతదేశం కూడా మోయకతప్పదు. 2008 సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో భారతదేశపు సెన్సెక్స్ (బి.ఎస్.ఇ.) 21 వేల నుండి 8 వేలకు పతనమయింది. ఒక్క అక్టోబర్ నెలలోనే 48 శాతం పతనమయింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎంత వేగంగా వచ్చాయో అంతే వేగంగాను వెళ్లిపోయాయి. ఉత్పత్తుల మీద, ఎగుమతుల మీద, ఉపాధి అవకాశాల మీద, ధరల మీద తీవ్ర ప్రభావాన్ని వేసిన పరిస్థితులు ముఖ్యంగా బయటనే ఏర్పడ్డాయి.

కీన్స్ చెప్పిన ఆర్థిక సహాయక ప్యాకేజీలు ప్రత్యక్షంగా ప్రజలకు చేరినప్పుడు ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను పెంచగలవు. విదేశీ ఎగుమతుల డిమాండ్ మరల పెరగడం, చమురు ఎగుమతి చేసే దేశాల పెట్రో డాలర్లు (పెట్టుబడులు) మన దేశంలో మదుపు పెట్టడం, అమెరికా లాంటి దేశాలు ఔట్ సోర్సింగ్ అవకాశాలను మన దేశానికి కల్పించడం చేస్తాయని అప్పుడు (త్వరలోనే) మనం మాంద్యం నుండి బయటపడతామని, ద్రవ్యోల్బణం తగ్గుతుందని, జి.డి.పి. పెరుగుతుందని, రూపాయి విలువ పెరుగుతుందని మన ప్రభుత్వం ఆశగా కలలుకంటున్నది. అమెరికా, అభివృద్ధి చెందిన దేశాలు (జి-8) వారి ఆర్థిక సంక్షోభ భారాన్ని మనమీద (జి-20 దేశాల సదస్సులోని అభివృద్ధి చెందుతున్న దేశాలపై) మరింతగా రుద్దాలని చూస్తున్నాయి. ప్రపంచంలో కనీస వేతనాలున్న దేశం మనది. మన శ్రమను (మేధో, శారీరక శ్రమను) యదేచ్ఛగా కొల్లగొడుతున్నది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు స్వేచ్ఛగా వచ్చిపోవడమే కాకుండా పబ్లిక్ రంగ సంస్థలైన బ్యాంకులు, బీమా సంస్థలు వారి సేవలకు ఎదురు చూస్తున్నామని గేట్లు బార్లా తెరచి మదుపరులను ఆహ్వానిస్తున్నారు మన పాలకులు.

ఇక్కడ ప్రకృతి సహకరించి పంటలు బాగా పండడంతో ప్రజలు గిట్టుబాటు ధరలు లేకున్నాగాని అర్ధాకలితోనయినా బతుకుతున్నారు. ఇంతకుమించి ఇక్కడ ఏ ఫండమెంటల్స్ పని చేయడంలేదు. భారత ఆర్థిక వ్యవస్థ సంక్షోభపు సుడి గుండంలోకి వెళ్లకుండా ఆపడం ఎవరికీ సాధ్యంకాదు. ఇప్పుడు మన ఆహార సమస్య కూడా ప్రపంచ ఆహార సంక్షోభ సమస్యతో ముడిపడిపోయింది. కనుక ఆ అర్ధాకలి బతుకులకు కూడా గ్యారంటీ లేదు.

## ఆర్థిక సంక్షోభం రాజకీయ సంక్షోభంగా మారితీరుతుంది

చరిత్రలో గత సంక్షోభ పరిణామాలు మనకు తెలిసినవే. అవి సామాజిక విప్లవాలకూ దారి సుగమం చేశాయి. కామ్రేడ్ లెనిన్ సామ్రాజ్యవాద యుగాన్ని విప్లవాల యుగమని, సామ్రాజ్యవాదం

విప్లవానికి తొలి సంధ్య అని వ్యాఖ్యానించాడు. మొదటి దశ సాధారణ సంక్షోభ దశ రష్యా విప్లవానికి, రెండవ సంక్షోభ దశ చైనా విప్లవానికి దారి తీసాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలతోపాటు యూరప్‌లో కూడా విప్లవ విజయానికి అవకాశాలు కనబడుతున్నాయి. లాటిన్ అమెరికాలోని వెనిజులా, బొలీవియా, క్యూబా, ఈక్వెడార్‌లలో '21వ శతాబ్దపు నూతన సోషలిజం' ఒక ఉద్యమంగా పురోగమిస్తుంది. సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయం అంటూ తన ప్రయత్నాలు మొదలుపెట్టింది. పర్యవసనాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సి వుంది.

నేటి అమెరికన్ ఆర్థిక సంక్షోభం ప్రపంచవ్యాపిత సంక్షోభంగా మారింది. కేవలం కార్మికులు, రైతాంగమే కాదు, ఉద్యోగులు, మధ్యతరగతి, చిన్న వ్యాపారులు, చిన్న పెట్టుబడిదారులు కూడా దెబ్బతిన్నారు. ప్రజల అసంతృప్తి, ఆగ్రహం రాజకీయ ఉద్యమాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. గ్రీస్‌లో మొదలయిన ఆందోళన యూరప్ దేశాలను భయపెట్టి అనేక ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా చేసింది. ఐస్‌లాండ్‌లోని ఆర్థిక చౌర్యానికి నిరసనగా మిలిటెంట్ ఆందోళనలు జరిగాయి. అక్కడి ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వం రెండూ కుప్పకూలిపోయాయి. జనవరి 29న ఫ్రాన్స్‌లో జరిగిన జనరల్ సమ్మెలో ప్రధాన యూనియన్లన్నీ పాల్గొన్నాయి. 200 చోట్ల ప్రదర్శనలు జరిగాయి. లక్షలాది మంది భారీ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. 70 శాతం ప్రజలు సమ్మెకు మద్దతునిచ్చారు. కొన్నిచోట్ల పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు సర్కోజి గొంతు మారింది కాని చేతలు మారలేదు. ఫ్రాన్స్ కార్మికులు లేవనెత్తిన ప్రశ్నలు ఒక్క దేశానికే కాదు. సంక్షోభంలో కూరుకున్న అన్ని దేశాలకు ప్రభుత్వాలు అన్నీ సమాధానం చెప్పాలి. సర్కోజీ పెన్షన్ ప్రయోజనాలకు కోతపెట్టడం, ఉద్యోగాల నుండి తొలగించడం, ఉదారవాద సంస్కరణలను కొనసాగించడం చేస్తున్నాడు. బ్యాంకుల ఉద్దీపనకు 26 బిలియన్ కోట్ల రూపాయలు ప్రకటించాడు. ప్రజల సంక్షేమానికి కోతకోసి దివాళాతీసిన సంస్థలకు ప్రజల డబ్బుతో ఉద్దీపనా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సామాజిక అనిశ్చితి ఏర్పడవచ్చని ఐ.ఎం.ఎఫ్. హెచ్చరిస్తున్నది. చరిత్రకారుడు ఫ్రెడ్రిక్ ఎరిక్‌సన్ నేటి ఫ్రాన్స్ పరిస్థితిలో 1789లో ఫ్రెంచ్ విప్లవ పరిస్థితుల్నిపోల్చి గుర్తుచేస్తున్నారు.

యూరప్ అంతటా ఆర్థిక అనిశ్చితి వుంది. స్పెయిన్, జర్మనీ, ఇటలీ, బ్రిటన్ దేశాలలో పరిస్థితి మరింతగా దిగజారుతున్నది, ఉత్పత్తి పూర్తిగా పడిపోయింది, గృహ నిర్మాణాలు ఆగిపోయాయి. ఈ పరిస్థితి ఎంతటి సామాజిక ఉద్రిక్తతలకు దారితీస్తుందోనని భయపడుతున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అత్యంత ఘోరమైన మాంద్యం ఇది. రోజూ ఉద్యోగాలు ఊడిపోయిన వార్తలే వినబడుతున్నాయి. స్పెయిన్‌లో 14.4 శాతం, లాట్వియాలో 10.4 శాతం నిరుద్యోగం వుంది. గ్రీస్, స్పెయిన్, ఇటలీ, స్కాట్‌లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, చెక్ రిపబ్లిక్‌లలో పెద్ద ప్రదర్శనలు జరగగా బల్గేరియా, హంగరీ, లాత్వియా, లిథుయేనియాలలో నిరసనలు హింసా రూపం తీసుకున్నాయి. జీతంలో కోతనా, ఉద్యోగం ఊడాలా అనేది పీకలమీద కత్తిలా ప్రశ్న. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రజలకు చేస్తున్న మేలు ఇది.

మన దేశంలో ఇక్కడ కొన్ని ఉదాహరణలు చూద్దాం. మన పాలకులు ఇక్కడ సంక్షోభ ప్రభావం లేదంటున్నారు. వాస్తవాల్లోకి వెడితే నిజాలు మనకండ్లు తెరిపిస్తాయి.

ఈ సంక్షోభం ప్రభావం వలన మన దేశంలో తోళ్ల పరిశ్రమ దెబ్బతిన్నది. విదేశాల్లో తోలు సరుకులకు 50 శాతం గిరాకీ పడిపోయి ఎగుమతులు నిలిచిపోయాయి. ఇప్పటికే మూడున్నర లక్షల మంది ఉపాధిని కోల్పోయి వున్నారు. మరో 5 లక్షల మంది పరిస్థితి సుడిగుండంలో వుంది. చిత్తు కాగితాలు ఏరుకునే వారి బతుకుల్లో చిచ్చు రగిలింది. అవి కూడా దిగుమతులు పెరిగిపోయి ఇక్కడ సేకరించే చిత్తు కాగితాలకు ధర తగ్గి కూలి గిట్టకుండా పోయింది. ఎర్రంగుట్ల, బేతంచర్ల నాపరాయి బ్రెజిల్ లాంటి దేశాలకు ఎగుమతి అయ్యేది. నాపరాయి ఎగుమతి ఆగిపోయి వేలాది మందికి ఉపాధి లేకుండాపోయింది. ఇనుము ఎగుమతి తగ్గడంతో ఇనుమును తవ్వితీసే కార్మికులతోపాటు రవాణా విభాగాలు, కృష్ణపట్నం లాంటి రేవు కార్మికులు 50 శాతం ఉద్యోగులు, ఉపాధిని కోల్పోయారు. స్పాంజి ఐరన్ పరిశ్రమల్లో పని నిలిచిపోవడంతో ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు గనుల్లో లక్షలాది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. 51 వేల అద్దె కార్లు, 10 వేల బస్సులు పనిలేక మూలనపడ్డాయి, 10 లక్షల మందికి ఉపాధి సమస్య. వీరికితోడు ప్రయివేటు కార్ల యజమానులు సంక్షోభ ప్రభావంతో డ్రైవర్లను తొలగించి తామే కార్లను నడుపుకుంటున్నారు. భవన నిర్మాణాలు స్థంభించిపోవడంతో ఒక్క విశాఖలోనే 40 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఇంకా దేశంలో లక్షల్లోనే, కాదు కోట్ల సంఖ్యలో ఉండొచ్చు. స్టీల్ ప్లాంట్‌కు కావాల్సిన మాంగనీస్ సరఫరా ఆగిపోయి 10 వేల మంది ఉపాధిని కోల్పోయారు. షాపింగ్ మాల్స్ కొనుగోళ్లు తగ్గిపోయి కార్మికుల ఉపాధి దెబ్బతిన్నది. చిన్న దుకాణాలు కొద్దొగొప్పో నిలదొక్కుకున్నాయి. అనుకున్నవి కూడా ఈసారి మూతపడి లక్షల మంది రోడ్డున పడ్డారు. ఆర్థిక సంక్షోభం కుటుంబ-వివాహ సంబంధాల మీద ప్రభావం చూపిస్తోంది. పెండ్లి కొడుక్కు అమెరికా

➡

# 60 సంవత్సరాల విపత్తుకు పాలస్తీనా ప్రజల అవిశ్రాంత ప్రతిఘటన

పాలస్తీనా ప్రజల అవిశ్రాంత జాతివిముక్తి పోరాటానికి 2008 నాటికి 60 సంవత్సరాలు నిండాయి. ప్రపంచాధిపత్యం చెలాయిస్తున్న పెద్ద శక్తులు అరవై సంవత్సరాల క్రితం పాలస్తీనా ప్రజల మాతృదేశ హక్కును కాలరాచివేసి ఇజ్రాయెల్‌ను సృష్టించాయి. అప్పటి నుండి ఇజ్రాయెల్ అని పిలవబడుతున్న ఆ రాజ్యం పాలస్తీనా భూభాగాలను హద్దూ అదుపు లేకుండా ఆక్రమిస్తూ, విస్తరిస్తున్నది. పాలస్తీనా ప్రజల పోరాట చరిత్ర అమెరికా, ఇతర సామ్రాజ్యవాద శక్తుల వెన్ను దన్నుతో దురాక్రమణకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ దుష్టశక్తికి, చట్టవ్యతిరేక యూదు దురహంకార రాజ్యానికి వ్యతిరేకంగా స్వేచ్ఛాకాముకులైన పాలస్తీనా ప్రజలు జరుపుతున్న వీరోచిత ప్రతిఘటనకు సంబంధించిన చారిత్రక పోరాట వీరగాథ.

మే 14వ తేదీన ఇజ్రాయెల్ 'స్వాతంత్ర్య యుద్ధం' యొక్క 60వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. పాలస్తీనీయులను నిర్వాసితుల్ని చేసి, వారి మాతృభూమిని ఆక్రమించి, కష్టాల కడగండ్లపాలు చేసిన రోజది. పాలస్తీనీయులు మే 15 తమకు 'ఆపద(అల్‌నక్బ)' ప్రారంభమైన దినంగా గుర్తిస్తున్నారు.

1930లలో జాతీయ సైనిక సంస్థ; క్రూర ముఠావంటి యూదు దురహంకార ఉగ్రవాద మూకను ఏర్పాటుచేసి, పాలస్తీనా జాతి నిర్మూలనకు ప్లాన్ దలెత్ అనే రహస్య పథకాన్ని రూపొందించారు. 1948లో లాంఛనప్రాయంగా ఇజ్రాయెల్‌ను ఏర్పాటు చేయడానికి రెండు నెలలముందు మార్చి 10న డేవిడ్ బెన్ గురియెన్, ఇంకా ఇతర అత్యున్నత యూదు దురహంకార నాయకులు రహస్యంగా సమావేశమై ఈ రహస్య పథకానికి తుదిరూపమిచ్చారు. యూదు రాజ్య స్థాపనకోసం ఈ పథకంలో భాగంగా పాలస్తీనా గ్రామాలను, పట్టణాలను బాంబులతో నేలమట్టం చేసి, కొల్లగొట్టి జనహననం సాగించారు. ఈ విధంగా ఏర్పరచిన యూదు రాజ్యంలో అరబ్బులను అతి తక్కువగా మిగలనిచ్చారు. "ప్రతి ఒక్కదాడి

---

➡

ఉద్యోగం గ్యారంటీ లేదుకాబట్టి ఉన్నత, మధ్యతరగతి కుటుంబాల్లో పెండ్లిళ్లు సందిగ్ధంలో పడుతున్నాయి. విదేశాల్లో ఉద్యోగాలు కోల్పోయి స్వదేశానికి తిరిగి వస్తున్న సంఖ్య లక్షల్లో పెరుగుతుంది. ఇక్కడ సెటిల్ కాలేకపడే అవస్థలు లెక్కలేనన్ని వుంటున్నాయి.

తక్కువ జీతానికి ఒప్పుకో లేదా పని నుండి తప్పుకో. ఎక్కువ గంటలు పనిచేయి, అణగిమణిగి క్రమశిక్షణగా వుండు. ఆంక్షలకు, అణచివేతలకు మారు మాట్లాడకుండా పని చేసుకో... ఇదీ ఇక్కడ పని పరిస్థితి, ఉద్యోగ భద్రత! ఈ సంక్షోభం సామాన్య ప్రజల బతుకుల్లో కల్లోలాన్నే నింపుతుంది. సంక్షోభ ప్రభావం మనదేశంలో ఉండదని అంటున్న మన పాలకుల మాటల్ని ఎలా అర్థం చేసుకోవాలి?

రోమ్‌లో జరిగిన 2009, ఫిబవరి 15 జి-7 సదస్సులోని వారి మాటల్లోనే ఈ సంక్షోభం లోతైనది, విస్తృతమైనది, గతంకన్నా పెద్దది. పది సంవత్సరాల వరకు కొనసాగగలదని అర్థమవుతుంది.

ఒబామా నాయకత్వంలో లండన్ జి-20 సదస్సు ఆర్థిక పుద్దీపనకు ఒక ట్రిలియన్ (1.1 ట్రిలియన్) వంద బిలియన్ల డాలర్ల సహాయాన్ని ప్రకటించింది. ఆర్థిక క్రమశిక్షణకు అనేక సూచనలు చేసింది. వారు చేసిన సూచనలకు వారే పాటించరు కాబట్టి సంక్షోభం ఆ రకంగా పరిష్కారమేకాదు.

అదే సదస్సుకు బయట ప్రపంచ దేశాల నుండి వచ్చిన అనేక రంగాల ప్రజలు పెద్దఎత్తున ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి నిరసన చేపడుతూ "సామ్రాజ్యవాదం నశించాలి. సోషలిజం వర్ధిల్లాలి" అని ఆందోళన చేపట్టారు. నేడు పెట్టుబడిదారీ విధానం ప్రస్తుత సంక్షోభాన్ని సృష్టించిందని, దాని నుండి బయటపడడం కష్టమని సోషలిజమే మార్గమని ప్రజలు, ప్రజాస్వామిక శక్తులు గుర్తించి పోరాటాల్లో సమీకృతం అవుతున్నారు. మార్క్స్ 'పెట్టుబడి', లెనిన్ 'సామ్రాజ్యవాదం' చెప్పిన సిద్ధాంతాలు చూపిన కార్యాచరణతో ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించే విప్లవాల బాటలో ముందుకుసాగుదాం. ఇప్పుడిప్పుడే ప్రపంచంలోని అర్థికవేత్తలు మార్క్స్ 'పెట్టుబడి'ని చదవాలని సంకల్పిస్తున్నారు. ఇది మంచి పరిణామమే. ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించే విప్లవాల బాటలో ముందుకుసాగుదాం. చరిత్ర ముగిసింది పెట్టుబడిదారీ విధానానికే. నూతన ప్రజాస్వామిక విప్లవాలు సోషలిజం లక్ష్యంగా ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా విజయాల్ని సాధిస్తాయి.

★

కూడా ఆక్రమణ, విధ్వంసం, అరబ్బుల బహిష్కరణతోనే పూర్తికావాలి'' అని బెన్‌గురియెన్ ఖచ్చితమైన ఆదేశాలిచ్చాడు. అందులో భాగంగానే దెర్‌యాసిన్ వంటి మారణకాండలు జరగటంలో ఆశ్చర్యం లేదు. ఎనిమిది లక్షల మంది పాలస్తీనీయులు శరణార్థులయ్యారు. గ్రామాలు, పట్టణాలు, నగరాలన్నింటిని లూటీచేసి, టెల్‌అవీవ్, హైఫా, జెరూసలెం ఇంకా ఇతర ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించారు, వందల వేల అమాయక పౌరులను క్రూరంగా హతమార్చారు. అరవై సంవత్సరాల క్రితం ఒక పద్ధతి ప్రకారం అరబ్బులను క్రూరంగా నిర్మూలించి, ఇజ్రాయెల్‌ను ఏర్పాటుచేసిన తీరు ఇది.

'సిన్హా ఫ్లాపిన్ రచించిన "ఇజ్రాయెల్ పుట్టుక : కల్పన, వాస్తవాలు'' అనే గ్రంథం నుండి మనం అనేక వాస్తవాలను గ్రహించవచ్చు. 'అది యూదుల రాజ్యాన్ని అంగీకరిస్తూ 1947, నవంబర్ 29న ఐక్యరాజ్యసమితి చేసిన విభజన తీర్మానం. దీనిని 1988 అక్టోబర్ మంత్లీ రివ్యూ ''పాలస్తీనాలోనే యూదు రాజ్యం ఏర్పాటు, పాలస్తీనీయుల స్వంత రాజ్యం హక్కును గుర్తించే భావనను యూదు సమాజం కాలరాచి వేసినందువల్ల సమీప భవిష్యత్తులో యూదులు, అరబ్బుల మధ్య రాజీ సాధ్యం కాని తీర్మానం'' అని వ్యాఖ్యానించింది. ఇది ఇజ్రాయెల్ భవిష్యత్ విస్తరణకు సంబంధించిన ఎత్తుగడ అనేది ఆ తర్వాత వాస్తవాలు రుజువు చేశాయి. ఈ విధంగా ఏర్పడిన ఇజ్రాయెల్‌లో 40 శాతం జనాభా యూదులు కారనేది కాదనలేని వాస్తవం. అరబ్‌లీగ్ లేదంటే పాలస్తీనా అరబ్బులు ఈ ప్రణాళికను ఆమోదించారు. ఇజ్రాయెల్ ఆవిర్భావం జరిగిన వెంటనే యూదు దురహంకారులకు, స్వేచ్ఛాకాముక పాలస్తీనీయులకు నడుమ ఘర్షణలు మొదలయ్యాయి. అప్పటికే యూదులకు సైన్యం వుండగా, పాలస్తీనీయులు అరబ్ విముక్తిసేన ఏర్పరచి, అనేకరెట్లు బలోపేతం చేశారు. ఈజిప్టు, ఇరాక్, లెబనాన్, సిరియా, జోర్డాన్ దేశాల అరబ్ సేనలు ఇజ్రాయెల్ మీద అనేక వైపుల నుంచి దాడులు చేసినప్పటికీ, ఇజ్రాయెల్ సైన్యంతో తలపడలేకపోయాయి.

ఇక పాలస్తీనాలో ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున జాతి నిర్మూలన ప్రారంభించింది. అరబ్బు రాజ్యాల మధ్య అనైక్యత, దురాశ ప్రముఖంగా చోటు చేసుకున్నాయి. గోల్డామీర్ (తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని అయ్యాడు), ఇతర యూదు దురహంకార నాయకులు తాత్కాలిక జోర్డాన్ (తర్వాత జోర్డాన్‌గా పేరు పొందింది) రాజు అబ్దుల్లాతో రహస్యంగా చర్చలు జరిపారు. తన రాజ్యానికి సరిహద్దులు కావాలనుకుంటున్న అబ్దుల్లా, ఇజ్రాయెల్ నాయకులూ స్వతంత్ర పాలస్తీనాకు అవరోధం కల్పించారు. మొదట యూదు దురహంకారులను వెళ్లగొట్టకుండ పాలస్తీనా రాజ్యం సిద్ధించదని 1949 తర్వాత రుజువైంది. 20 శాతం అరబ్బులు (2000 మంది) తీవ్రమైన బెదిరింపుల మధ్య, బహిష్కరణ, నిర్బంధంలో బతుకుతున్నారు. అనేక మంది సౌదీ అరేబియాకు, ఇతర పొరుగు దేశాలకు పారిపోయారు.

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత పశ్చిమ యూరప్ నుండి చిన్న చిన్న యూదు సమూహాలు పాలస్తీనాలోకి వచ్చి, చిన్న యూదు ఆవాసాలు, పట్టణాలు ఏర్పరచుకున్నాయి. థియోడర్ హెర్జెల్ యూదుల గురించి గ్రంథ రచన చేసిన తర్వాత, త్వరలోనే 1987లో స్విట్జర్లాండ్‌లోని బాసెల్ నగరంలో యూదుల ప్రథమ మహాసభ జరిగింది. పాలస్తీనాలో స్వతంత్ర యూదు రాజ్య స్థాపనకై ఒక కార్యక్రమాన్ని ప్రకటించారు. ఆ విధంగా యూదు మతవాదం (దురహంకారవాదం) నిర్దిష్ట రూపాన్ని సంతరించుకుంది. 1902లో బ్రిటీష్ ప్రభుత్వం ఆఫ్రికా ఖండంలోని ఉగాండా దేశంలో 40 నుండి 50 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని యూదులకు కేటాయించే ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదనకు హెర్జెల్ అంగీకరించినప్పటికీ అతని సహచరులు అంగీకరించలేదు. ఈ ప్రతిపాదన చేసిన వెంటనే యూదుల జట్లు పాలస్తీనాకు చేరాయి. శతాబ్దాలుగా యూదు వ్యతిరేక రాజకీయాలకు యూదులు బలి అవుతుండటం వల్ల యూదుల ఉద్యమానికి యూరప్‌లో కొంత మద్దతు తయారైంది. ఆసక్తికరమైన అంశమేమిటంటే, యూరప్ నుండి వలస వచ్చి పాలస్తీనాలో స్థిరపడిన యూదులతో స్థానిక పాలస్తీనీయులు స్నేహభావంతో మెలిగేవారు. సెఫారిడిక్ యూదు (అరబ్ యూదులని పిలవబడే వీరు అరబ్బీ మాట్లాడుతారు. జాతిపరంగా వీరిని అరబ్బులుగానే గుర్తిస్తారు) సమూహాలు సుదీర్ఘ కాలంగా పాలస్తీనాలో జీవిస్తుండటం గమనించదగినది. దీనికితోడు, వలస వచ్చిన యూదులు తమ వెంట తెచ్చిన వైద్య, వ్యవసాయ పరిజ్ఞానం స్థానిక పాలస్తీనీయులను ఆకర్షించింది. అంతకు ముందు కొన్ని ఇక్కట్లు వున్నప్పటికీ, మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత పెద్ద ఎత్తున యూదుల వలస పెరిగి, తర్వాత అసలు సమస్యలు మొదలయ్యాయి. 1914లో పాలస్తీనా జనాభాలో యూదులు 6 శాతంకాగా, యూదుల్ని నిర్మూలించే నాజీ విధానం మొదలైన తర్వాత 1939లో పాలస్తీనాలో యూదుల సంఖ్య 30 శాతానికి పెరిగింది. యూదులు సుదీర్ఘ కాలంగా యూదు వ్యతిరేకవాదానికి, ఫాసిస్టు దాడులకు బాధితులు. కానీ, పాలస్తీనాలో పెరిగిన యూదుల సంఖ్య జాతి ముఖచిత్రాన్ని మార్చడమేగాక, పాలస్తీనీయుల భూమి పెద్ద యెత్తున అన్యాక్రాంతమైంది. బ్రిటీష్ ప్రభుత్వం యొక్క అసలు ఉద్దేశం కూడా బాగానే స్పష్టమైంది. అమెరికా ప్రభుత్వం కూడా యూదుల ఆధిపత్యం కలిగిన పాలస్తీనా భవిష్యత్‌లో చమురు రంగంలో పశ్చిమ దేశాల ప్రయోజనాలను నెరవేర్చగలదని

భావించింది. 1917 డిసెంబర్ 2న బ్రిటీష్ ప్రధానమంత్రి ఆర్థర్ బుఫోర్డ్ బ్రిటీష్ యూదునాయకుడైన రోత్‌స్కిల్డ్‌కు 'పాలస్తీనాలో యూదు ప్రజల మాతృభూమి స్థాపనకు తమ ప్రభుత్వం అనుకూలం' అని హామీనిస్తూ లేఖ రాశాడు. అరబ్ నాయకులు దీన్ని గట్టిగా నిరసించారు. యూదుల వలస ప్రవాహం అసలు సమస్యల్ని సృష్టించింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత అరబ్‌లీగ్ సభ్యులు బ్రిటీష్ ప్రభుత్వాన్ని యూదుల వలస ప్రవాహాన్ని ఆపాలనీ, పాలస్తీనీయుల ఆస్తుల పరిరక్షణకు చట్టం చేయాలని అడిగి, పాలస్తీనా స్వేచ్ఛకోసం డిమాండ్ చేశారు. యూదుల సమస్యను అరబ్‌లీగు ఉపేక్షించలేదు.

పాలస్తీనా జనాభాలో యూదుల సంఖ్య చాలా తక్కువశాతమే. చారిత్రకంగా, ఒట్టోమాన్ సామ్రాజ్య కాలంలో ఒక పురోహితుని కుమారుడు మొదటగా యూదు రాజ్య ప్రస్తావన చేశాడు. వాస్తవానికి, ప్రత్యేక యూదు రాజ్యం కొరకు మతాన్ని, జాతీయతను కలగలిపిన మొదటి చారిత్రక ప్రయత్నాల్లో ఇది ఒకటి. అయితే, సుదీర్ఘ కాలం తర్వాత హంగరీ దేశస్తుడైన థియోడర్ హెర్జెల్ ప్రత్యేక యూదు రాజ్యం కోసం నిలకడైన ఉద్యమం సాగించాలని సిద్ధాంతీకరించాడు. 1896లో యూదు రాజ్యం (డెర్ జూడన్ స్టేట్)పై అతడు రచించిన పుస్తకం యూదుల్లో బాగా ప్రాచుర్యం పొంది, అనేక దేశాలకు వ్యాపించింది. అయితే, ఈ యూదు సిద్ధాంతకర్త యూరప్‌కు దూరంగా వున్న ప్రస్తుత పాలస్తీనాలో యూదు రాజ్యం ఏర్పడాలని భావించలేదు.

యూదులపై సాగిన మారణహోమం, ఇజ్రాయెల్ ఏర్పాటు, 1948లో పాలస్తీనా విపత్తు (అల్‌నక్బ అంటారు) ఒకదానికొకటి దగ్గరి సంబంధం గల ఏకీకృత దృగ్విషయాలు. యూదుల మారణహోమం యూరప్‌లో ఫాసిజం సృష్టించిన భయంకర చరిత్ర. ఫాసిస్టు క్రూరత్వానికి యూదులు బలికావటం, యూదు దురహంకార సమస్య, ఉద్వేగపూరిత సమస్యలను ఉపయోగించుకోవటం, పాలస్తీనా ప్రజల మాతృదేశ హక్కును కాలరాచివేసి, పశ్చిమ దేశాలు ఆధిపత్యం చెలాయించటం మొదలైన సమస్యలన్నీ పాలస్తీనా సమస్యను అర్థం చేసుకోవటానికి సరైన దృష్టితో పరిశీలించవలసిన సమస్యలు. పాలస్తీనీయుల మాతృభూమిని కబ్జా చేసి ఇప్పటికి 60 సంవత్సరాలు గడిచిపోయాయి.

జర్మనీలో యూదుల బహిష్కరణ జరిగినపుడు యూదు సమాజంలోని కమ్యూనిస్టులను కూడా పెద్ద సంఖ్యలో బహిష్కరించారనే వాస్తవం మరుగుపరచబడింది. హిట్లర్ యూదుల పట్ల ఎంత ద్వేషాన్ని ప్రదర్శించాడో, కమ్యూనిస్టులపట్ల కూడా అంతే ద్వేషాన్ని ప్రదర్శించాడు. కమ్యూనిస్టుల్లో అనేకులు యూదులు. అందువల్ల ఈ మారణహోమానికి సంబంధించిన బాధితులు మొత్తం నాజీజానికి బలైన జాతి బాధితులే కాదు, అందులో కమ్యూనిస్టులు కూడా వున్నారనే వాస్తవాన్ని గ్రహించాలి. తమ చమురు ప్రయోజనాలను నెరవేర్చడంలో సహాయపడేందుకు ఆంగ్లో-అమెరికన్ స్థావరాన్ని ఏర్పాటుచేయడానికి బలమైన పశ్చిమ దేశాల ప్రత్యక్ష మద్దతు, సహాయంతో ఇజ్రాయెల్‌ను ఏర్పాటు చేశారు. దీని వెనుక వున్న ఉద్దేశాన్ని కప్పిపుచ్చడానికి ఈ వాస్తవాన్ని (కమ్యూనిస్టులు కూడా బాధితులైన వాస్తవాన్ని) ఉద్దేశపూర్వకంగా మరుగుపరిచారు. యూదులపై జరిగిన మారణకాండను మాత్రమే ముందుకు తీసుకొచ్చారు.

ఇప్పటి వరకు కొనసాగుతున్న ఇజ్రాయెల్ విధానం మొదట యూదు మత భావజాలంతో ప్రారంభంకాగా, తర్వాత ప్రధానంగా అమెరికా దానికొక రూపునిచ్చింది. అదే ప్రస్తుత ఇజ్రాయెల్ విధానం. యూదు భావజాలం 19వ శతాబ్దంలో పాలస్తీనా భూభాగంలో పుట్టి, పాశ్చాత్య సామ్రాజ్యవాదుల మద్దతుతో పెరిగి, యూదు రాజ్యస్థాపన కోసం అదిప్పుడు వీలైనంత ఎక్కువ పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించజూస్తున్న సమస్యగా తయారైంది. సామ్రాజ్యవాదులు దాన్ని ఆరని రావణకాష్టంగా తయారు చేశారు. ప్రత్యేకించి 1917 నుంచి పాలస్తీనాకు చెందిన బ్రిటీష్ వలసపాలకులు యూదు దురహంకార వాదానికి అన్ని రకాల జవజీవాలు అందించారు. పాలస్తీనాను యూదులతో నింపేయడం అంటే అర్థం అరబ్‌రహిత పాలస్తీనాగా, జాతి నిర్మూలన చేయటం. 1947 ఫిబ్రవరిలో బ్రిటీష్ పాలకులు పాలస్తీనాను వదిలివెళుతూ, యూదు దురహంకార కార్యక్రమాన్ని చురుకుగా సాగించటానికి దుర్మార్గమైన పథకంతో పునాదులు వేసిపోయారు. 1948లో కుట్రపన్ని, సామ్రాజ్యవాదుల అండతో ఆ సంవత్సరం ఫిబ్రవరి-అక్టోబర్ మధ్య ఇజ్రాయెల్ సైన్యం పాలస్తీనాపై దాడిచేసి, 500కు పైగా గ్రామాలను, 11 పట్టణాలను నేలమట్టం చేసి, పాలస్తీనీయులను చంపి, వారి ఆస్తులను కొల్లగొట్టి, జీవితాలను సర్వనాశనం చేసింది. దీనితో వేలాది పాలస్తీనీయులు తమ మాతృభూమిని విడిచి శరణార్థులుగా పరాయి భూభాగాలకు పారిపోయారు. బ్రిటీషు ప్రభుత్వ అండతో యూదు దురహంకారులు హిట్లర్ పద్ధతుల్లో జాతి హననం సాగించి, పాలస్తీనాలోని సగం జనాభాను తరిమివేసి, వారి ఆస్తులను, సాంస్కృతిక ప్రదేశాలను ఆక్రమించారు. ఈ జాతి నిర్మూలనకు, యూదు దురహంకార పథకాన్ని అమలుచేయడానికి పునాదులు వేస్తూ బ్రిటీషు ప్రభుత్వం ఒక దశాబ్దానికి ముందే 1936-39లో పాలస్తీనీయులు తిరుగుబాటు చేసినప్పుడు తిరుగుబాటుకు నాయత్వం వహించిన పాలస్తీనా నాయకులను పథకం ప్రకారం హత్యలు చేయించి, దేశ బహిష్కృతుల్ని చేసింది. ఆ విధంగా 1948 నాటికి పాలస్తీనీయులు

భయోత్పాతానికి గురై, రక్షణలేని వారుగా, జనాభా క్షీణించిన స్థితిలో ఇజ్రాయెల్ సైన్యాన్ని తగినంతగా ప్రతిఘటించటంలో విఫలమయ్యారు. పాలస్తీనీయులు ఈ ఆపద, మాతృభూమి ఆక్రమణ నుండి తమను రక్షించడానికి సత్తాలేని అరబ్‌లీగు మీద ఆధారపడ్డారు. ఈ అఖిల అరబ్ సంఘీభావం సత్తాలేనిదని మరొకసారి రుజువైంది.

## అరబ్ జాతీయవాదం

మహమ్మద్ ప్రవక్త మరణం తర్వాత అరబిక్ భాషతోపాటు ఇస్లాం విశ్వాసాలు సౌదీఅరేబియా నుంచి కువైట్, ఖతర్, ఒమన్, యెమెన్, బహ్రెయిన్, లెబనాన్, సిరియాలకు, పశ్చిమాసియాకు చెందిన జోర్డాన్ నుంచి ఆఫ్రికాలోని సూడాన్, ఈజిప్టుకు అక్కడి నుంచి మధ్యధరా సముద్రానికి దక్షిణాన వున్న సిరియా, ట్యునీషియా, అల్జీరియా, మొరాకో మొదలైన దేశాలకు వ్యాపించాయి. ఈ దేశాలన్నీ అరబ్బీ భాషను రాష్ట్ర భాషగా స్వీకరించాయి. మొదట టర్కీ పాలనకు, తర్వాత ఆంగ్లో-అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం నుండి అఖిల అరబ్ జాతీయతావాదం వృద్ధి చెందినప్పటికీ, చీలికలు, ఆంగ్లో-అమెరికా-ఫ్రెంచి కుట్రలు, అరబ్ పాలకుల ద్రోహం వల్ల ఇజ్రాయెల్ రాజ్యం ఏర్పడినప్పటి నుంచి అది కార్యరూపం దాల్చలేదు. అరబ్ రాజ్యాల మధ్య నిరంతర పోటీ కొనసాగింది. 1958లో ఈజిప్టు అధ్యక్షుడు నాసర్ ఐక్యఅరబ్ కూటమిని నిర్మించాలనుకున్నాడు. కాని 1961లో సిరియా ఈ కూటమి నుంచి విరమించుకుంది. అరబ్ రాజ్యాలు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా కూడా పోరాడలేకపోయాయి. సామ్రాజ్యవాద వత్తిడికి తలొగ్గాయి. 1991 గల్ఫ్ యుద్ధంలో, అమెరికా ఇరాక్‌పై దాడి చేసినప్పుడు ఏ ఒక్క అరబ్ దేశం కూడా ఇరాక్‌కు మద్దతుగా నిలబడలేదు. ఇజ్రాయెల్ మీద ఓడిపోయిన ఈజిప్టు అధ్యక్షుడు మరింతగా తలొగ్గి, పేరుమోసిన క్యాంపు డేవిడ్ ఒప్పందంపై సంతకం చేశాడు. జోర్డాన్, యెమెన్, సౌదీ అరేబియా మొదలైన దేశాల్లో తప్ప ఎక్కువ దేశాల ప్రజలకు అరబ్బీ మాతృభాషకాదనే వాస్తవాన్ని లెక్కలోకి తీసుకోకుండా, వివిధ అరబ్ దేశాల జాతీయాభిమానాలను వదిలేసి, అఖిల అరబ్ జాతీయతావాదం రాజ్యాధికార భావనను సాధించటంలో విఫలమైంది. 1950లలో వలె బలమైన మార్క్సిస్టు, వామపక్ష ఉద్యమాలు లేకపోవడంతో, అరబ్ దేశాల్లోని చమురు వనరులను కొల్లగొట్టటానికి అమెరికా, ఇజ్రాయెల్‌ను పావుగా ఉపయోగించుకుని కుట్రలు, దురాక్రమణలు చేసి ఆధిపత్యం చెలాయించగలిగింది.

అరబ్ దేశాలు వర్గాలుగా విభజన జరిగి వున్నాయనేది నిర్వివాదాంశం. అందులో కొన్ని దేశాలు భూస్వామ్య-మత రాజరికం అమలు చేస్తున్నాయి. అందులో కొన్ని అమెరికా అనుకూల దేశాలు. సౌదీ రాజరికం అమెరికా చమురు అవసరాలను సగం వరకు తీర్చుతున్నది. 1970లలో ఒపెక్ (ఒ.పి.ఇ.సి.) దేశాలు చమురు ధరలు పెంచటంలో అమెరికా మద్దతు వుందనేది ఇప్పుడు స్పష్టమవుతున్నది. చమురు ఆదాయం సమృద్ధిగా వున్న ఈ దేశాలు ప్రత్యేకించి అమెరికా నుండి ఆయుధాలు పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటున్నాయి. ఇందుకుగాను ముడుపులు అప్పజెపుతూ వారిని అమెరికా సంతోషపెడుతోంది. 1970ల చివర్లో సౌదీ అరేబియా, ఇరాన్‌లు అమెరికా, ఇతర పశ్చిమ దేశాల నుండి ఆయుధాలు దిగుమతి చేసుకోవటంలో అగ్రస్థానంలో వున్నాయి. బ్రిటన్‌తో, సౌదీఅరేబియా పెద్దమొత్తంలో ఆయుధాల లావాదేవి సాగించినందుకు బ్రిటన్ రక్షణ మంత్రి సౌదీఅరేబియా యువరాజు బందర్‌కు ఒక బిలియన్ (వంద కోట్లు) పౌండ్లు ముడుపులు ముట్టజెప్పాడని 2007లో బ్రిటీష్ మీడియాలో వార్తలొచ్చాయి. బ్రిటన్‌కు చెందిన బి.ఎ.ఇ.సిస్టమ్స్ అనే పెద్ద ఆయుధాల కంపెనీ సంవత్సరానికి 120 మిలియన్ పౌండ్ల చొప్పున వాషింగ్టన్‌లో గల రెండు సౌదీ ఖాతాలలో సొమ్ము జమ చేసింది. సౌదీఅరేబియాలో గల రామ్‌కో (అరేబియా అమెరికా చమురు కంపెనీ) అనే చమురు పరిశ్రమకు అమెరికా మద్దతు పుష్కలంగా వుంది.

## అరబ్ శిఖరాగ్ర సభ

పాలస్తీనా దేశం గుర్తింపుకు సంబంధించి పాలస్తీనా అరబ్బులందరినీ ఐక్యం చేయడంలో ఇది విఫలమయ్యింది - సమస్య పరిష్కారం కోసం పిలుపుతో పాటు, ఇజ్రాయెల్‌తో గల అంతర్‌రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకోవటం ప్రాధాన్యతగా 1964-90ల మధ్య అరబ్ దేశాల శిఖరాగ్ర సమావేశాలు 20కి పైగా జరిగాయి. ఇవి ఆర్థికంగా పట్టించుకుని సహకరించడానికి స్పష్టమైన మార్గాన్నేర్పరచాయి అని అబ్రహాంసేలా రచించిన పరిశోధనాత్మక గ్రంథం అరబ్-ఇజ్రాయెల్ ఘర్షణ క్షీణత, మధ్య ఆసియా రాజకీయాలు, ప్రాంతీయ అధికారం కొరకు అన్వేషణ, (న్యూయార్క్ ముద్రణాలయ రాష్ట్ర విశ్వవిద్యాలయం 1998)లో చెప్పాడు. వారి మధ్యనున్న సాంస్కృతిక బంధాలు గట్టిగా వేళ్లూనుకొని వున్నప్పటికీ, అఖిల అరబ్ ప్రాంతీయ వ్యవస్థ నుంచి దూరం కావడం ఇప్పటికే కన్పించింది.

అమెరికా సామ్రాజ్యవాదం ప్రవేశం, ఆ తర్వాత వచ్చిన మరొక అగ్రరాజ్యం సోవియట్ యూనియన్ కష్టాల్లో వున్న వారికి చేయాల్సిందంతా చేసి ఇజ్రాయెల్ సంతోషించేలా చేసారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఒకే లక్ష్యాలు కలిగిన అరబ్ దేశాల అభిమానాల వ్యక్తీకరణగా అరబ్‌లీగు (1945) ఆవిర్భవించింది. కాని

బ్రిటీష్ ప్రభుత్వం తన చమురు ప్రయోజనాలు కాపాడుకోవటానికి ప్రత్యక్షంగా కుయుక్తులు పన్నినందువల్ల అరబ్‌లీగ్‌లో అనైక్యత సమసిపోలేదు. ఈనాటి వరకు పాలస్తీనా సమస్య ఒక కొలిక్కి రాకపోయినా, అర్ధ శతాబ్దానికి పైగా గడచిన కాలంలో అరబ్ దేశాల ప్రయత్నాలు, అరబ్ సోషలిజం ద్వారా ముందుకు వచ్చిన అఖిల అరేబియావాదం, సామ్రాజ్యవాద వ్యతిరేకతలు చీలికలకు, అభ్యంతరాలకు, ప్రాంతీయతత్వాలకు దారులు వేశాయి. 1964 నాటి మొదటి అరబ్ శిఖరాగ్ర సమావేశం, ఆ తర్వాత జరిగిన మరొక రెండు సమావేశాల్లో ప్రాంతీయాధిపత్యం కోసం పోటీలు పడడం కాకుండా, నదీ జలాల సమస్య (ఇజ్రాయెల్‌కు నదీ జలాల నిరాకరణతో పాటు), ఉమ్మడి అరబ్ కమాండ్, పాలస్తీనాను రాజకీయంగా సంఘటితం చేసే కార్యక్రమ ప్రారంభం వంటి ఉమ్మడి చర్యలు చేపట్టారు. తక్కువకాలమే కొనసాగిన అరబ్ దేశాల ఐక్యతలో ఇది జరిగింది. దీనితో పాలస్తీనీయుల పోరాటం తీవ్రమైంది. అదే సమయంలో సిరియా-1, ఈజిప్టుల మధ్య-ఐక్య అరబ్ రిపబ్లిక్ (యునైటెడ్ అరబ్ రిపబ్లిక్-యు.ఎ.ఆర్) ఇరాక్‌ల మధ్య తాత్కాలిక ఐక్య సంఘటనలు ఏర్పడ్డాయి. అప్పుడు అరబ్ దేశాలన్నీ పాలస్తీనా సమస్య, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం పట్ల కనీసంగా పైకి కన్పించడానికైనా ఉత్సాహం ప్రదర్శించాయి. మొత్తం మీద, అరబ్ రాజ్యాల్లో గట్టి పోరాట సాంప్రదాయం పెరిగింది. అటువంటి పరిస్థితిలో 1967 జూన్‌లో ఇజ్రాయెల్, ఈజిప్టుల మధ్య జరిగిన ఆరు రోజుల యుద్ధంలో ఈజిప్టు అవమానకరమైన ఓటమి చవిచూసిన తర్వాత అరబ్ రాజ్యాల నైతిక స్థైర్యం దెబ్బతిన్నది. 1967లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చేసిన తీర్మానం 242ను ఈజిప్టు, జోర్డాన్‌లు అంగీకరించిన తర్వాత అరబ్ రాజ్యాల్లో స్పష్టమైన చీలికలొచ్చాయి. 1969లో అమెరికా మద్దతుతో ఈజిప్టు నిర్వహించిన ఇస్లామిక్ దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని సిరియా, ఇరాక్‌లు బహిష్కరించాయి. అదే సంవత్సరం డిసెంబర్‌లో రబత్‌లో జరిగిన మరొక శిఖరాగ్ర సమావేశం పాలస్తీనా జాతీయతావాదానికి అధికారిక గుర్తింపును పెంచింది. 1967 తర్వాత కాలంలో అది మరింత బలపడింది. కాని త్వరలోనే 1970 వేసవిలో జోర్డాన్ ద్రోహం బయటపడింది. ఇజ్రాయెల్ యూదు దురహంకారులపై పోరాటం ప్రారంభించిన పాలస్తీనా శిబిరాలపై జోర్డాన్ సైన్యం దాడులు చేసి ధ్వంసం చేసింది. అమెరికా డబ్బుకు అమ్ముడుపోయి జోర్డాన్ ఈ ద్రోహానికి ఒడిగట్టింది. అనేక అరబ్ దేశాలు జోర్డాన్‌ను చీదరించుకుని దానితో సంబంధాలు తెంచేసుకున్నాయి. అయితే, 1973 అక్టోబర్ 6న ఈజిప్టు చేసిన యుద్ధ ప్రకటనతో ఇజ్రాయెల్ ఖంగుతిన్నది. దాని ఆత్మస్థైర్యం దిగజారి, అవమానకరమైన చేదు అనుభవాన్ని చవిచూసింది. అయితే, ఈజిప్టు అమెరికా ఒత్తిడికి గురై 1974, జనవరి 18న జోర్డాన్‌తో కలిసి అవమానకరమైన "బలగాల ఉపసంహరణ ఒప్పందంపై" సంతకాలు చేసింది. అరబ్ ఐక్యత అధికారికంగా విచ్ఛిన్నమైంది. ఆ తర్వాత త్వరలోనే సిరియా, లెబనాన్‌పై దాడి చేయటం, ఆ తర్వాత 1975 అంతర్యుద్ధం ((క్రైస్తవులకు, ముస్లింలకు మధ్య) చెలరేగి 50 వేల మంది ప్రజలు చనిపోయారు. ఇందులో అమెరికా-ఇజ్రాయెల్ కుట్ర వుందనేది స్పష్టం. 'లెబనాన్‌పై సిరియా ఆక్రమణ అమెరికా మధ్యవర్తిత్వంలో ఇజ్రాయెల్‌తో ముందుగా చేసుకున్న రహస్య ఒప్పందం ప్రకారం జరిగిన దాడి. ఇది లెబనాన్ గడ్డపై సరిహద్దు మీద సిరియా సైనిక సామర్థ్య ప్రదర్శన' అని అబ్రహం సేలా అన్నాడు. సిరియా సైన్యం లెబనాన్‌లో గల పి.ఎల్.ఓ.తో జరిపిన యుద్ధం చెప్పుకోదగిన స్థాయిలో కలకలం సృష్టించింది. అయితే 1976 అక్టోబర్‌లో జరిగిన మరొక అరబ్ శిఖరాగ్ర సమావేశంలో తాత్కాలిక శాంతి స్థాపన జరిగింది. కాని, ఇది 1977లో పి.ఎల్.ఓ. ముఖ్యమైన అడుగువేసే వరకే నిలిచింది. పాలస్తీనా సమస్యకు యెల్లెడల విస్తృతమైన మద్దతు, ప్రోత్సాహం లభిస్తున్న ఆ సమయంలో అమెరికా స్పష్టమైన సోవియట్ మద్దతుతో (1977 అక్టోబర్ 1 నాటి అమెరికా-సోవియట్ ప్రకటన) దౌత్యపరమైన ఎత్తుగడ వేసింది. 1977 నవంబర్ 20న ఈజిప్టులో ఇజ్రాయెల్‌తో ఈజిప్టుకు రాజీ కుదిర్చింది. దీనితో బలహీనంగా వున్న అరబ్ ఐక్యత, ఇజ్రాయెల్‌తో సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ సమావేశంలో ఇజ్రాయెల్ ఈజిప్టు అంశాన్ని తటస్థం చేసి, పాలస్తీనీయులకు పశ్చిమతీరం, గాజాపట్టీలపై సార్వభౌమాధికారాన్ని తిరస్కరించి, ఆ ప్రాంతాలపై స్వయం ప్రతిపత్తిని మాత్రమే ఇచ్చే పథకాన్ని లాంఛనంగా ముందుకు తెచ్చింది. ఈ రాజీసమావేశ ఫలితంగా అప్రతిష్టాకరమైన క్యాంపుడేవిడ్ ఒప్పందం జరిగింది. ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ సంతకం చేసిన ఈ ఒప్పందానికి మొరాకో, సూడాన్, సోమాలియా, ఒమన్, ట్యునీషియాలు మద్దతు తెలుపగా, సిరియా, ఇరాక్, లిబియా, అల్జీరియా యెమెన్ (పి.డి.ఆర్.వై), పి.ఎల్.ఓ. కూడా గట్టిగా తిరస్కరించాయి. దీనితో అరబ్ శిబిరం స్పష్టంగా చీలిపోయింది. అమెరికా అనుకూల సౌదీ అరేబియా, జోర్డాన్, గల్ఫ్ ఎమిరేట్స్ వంటి దేశాలు ఈ ద్రోహంపై ఉద్దేశ్యపూర్వకంగా మౌనం వహించాయి. కాని ఈ శిఖరాగ్ర సమావేశ రాజకీయాలను 1978లో ఇరాక్ ప్రారంభించిన సమావేశంలో సమీక్షించి, యుద్ధంలో పాల్గొన్న రాజ్యాలకు, పి.ఎల్.ఓ.కు ఆక్రమిత ప్రాంతాల్లో పాలస్తీనీయులకు సంవత్సరానికి 3.5 బిలియన్ డాలర్ల చొప్పున 10 సంవత్సరాలు ఇవ్వడానికి అరబ్ నిధిని ఏర్పాటు చేయటం జరిగింది. ఈజిప్టు గనుక ఇజ్రాయెల్‌తో లాంఛనప్రాయమైన శాంతి ఒప్పందంపై సంతకం పెడితే, ఈజిప్టుపై జరిమానా విధించాలని నిర్ణయం

జరిగింది. కాని, త్వరలోనే ఇరాన్-ఇరాక్ యుద్ధంతో ఈ ఏకాభిప్రాయం రెండు సంవత్సరాల తర్వాత ఉనికిలో లేకుండాపోయింది. ఇక 1979లో ట్యునిస్‌లో జరిగిన మరొక సమావేశంలో ఈజిప్టుపై జరిమానా విధించటంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీనితోపాటు అమెరికా ఆర్థిక సహాయానికి వ్యతిరేకంగా నిధులు మంజూరు చేసే ప్రతిపాదనపై నిర్ణయం, లెబనాన్‌కు యుద్ధంలో పాల్గొన్న రాజ్యాలకు ఆర్థిక సహాయంపై నిర్ణయం కూడా మరింత వాయిదా పడింది. 1980లో అమ్మన్‌లో జరిగిన అరబ్ శిఖరాగ్ర సమావేశాన్ని సిరియా, లెబనాన్, అల్జీరియా, పి.ఎల్.ఒ.లు బహిష్కరించాయి. ఈ సమయంలో ఇజ్రాయెల్ దాని ప్రయత్నాలు ముమ్మరం చేసి, లెబనాన్ అంతర్యుద్ధంలో క్రైస్తవులకు బహిరంగంగా మద్దతిచ్చి లెబనాన్‌లో సమస్యను మరింత జటిలం చేసింది. ఇరాక్-ఇరాన్ యుద్ధం, ఈజిప్టు విద్రోహం, తర్వాత దాని బహిష్కరణ, 1982లో లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి, అక్కడి ప్రజల దయనీయ స్థితి మొదలైనవి దశాబ్దాల పాలస్తీనా సమస్యను నామమాత్రం చేశాయి. తదుపరి అరబ్ శిఖరాగ్ర సమావేశాలన్నీ అరబ్ రాజ్యాల మధ్య ఐక్యత భగ్నమై, చీలికలు పెరగడాన్ని బయటపెట్టాయి. మధ్య ఆసియాలో సోవియట్ సామ్రాజ్యవాదుల ప్రాబల్యాన్ని తగ్గించే ఎత్తుగడలను అమెరికా ఉపయోగించింది. యాసర్ అరాఫత్ నాయకత్వంలోని పి.ఎల్.ఒ. కూడా లెబనాన్‌లోని తన శిబిరాలు చెల్లా చెదురైన తర్వాత క్రమంగా లొంగుబాటు తత్వాన్ని ప్రదర్శించింది. 1985లో అరాఫత్, రాజు హుస్సేన్‌లు శాంతి స్థాపన కొరకు అమ్మాన్ ఒప్పందంపై సంతకం చేశారు. పాలస్తీనా సమస్యపై అరాఫత్ ఇజ్రాయెల్‌తో చర్చలకు అంగీకరించాడు.

ఆవిధంగా అఖిల అరబ్ రాజకీయాలు, వరస శిఖరాగ్ర సమావేశాలు పాలస్తీనా సమస్యను పరిష్కరించటంలో ఏమీ సాధించకుండానే విఫలమయ్యాయి. 1987 డిసెంబర్‌లో మొదటి ఇంతిఫాద (తిరుగుబాటు) ఉజ్వలంగా ప్రారంభమై, ప్రసిద్ధి చెందింది. ఆక్రమిత ప్రాంతాలలో అంటుకున్న తిరుగుబాటు జ్వాల పాలస్తీనీయులకు నిశ్చయాత్మకమైన ప్రత్యామ్నాయాన్ని చూపిస్తూ, పాలస్తీనా సమాజంలో తిరుగుబాటు స్ఫూర్తిని నింపి, పోరాట జ్వాలల్ని రగిలించింది. అదే సమయంలో పశ్చిమ తీరం, గాజాపట్టీలపై అమెరికా ప్రోత్సాహక ఇజ్రాయెల్ ఆక్రమణ యధాతధ స్థితి, అలాగే పాలస్తీనీయుల స్వయం నిర్ణయాధికార హక్కు ఎప్పటికీ శాశ్వత పరిష్కారాలు కావు అనే బలమైన సందేశాన్ని కూడా తిరుగుబాటు అందించింది. మొదటి ఇంతిఫాద (గాజాపట్టీ, పశ్చిమతీరంలో పెద్ద ఎత్తున నిలకడగా జరిగిన తిరుగుబాటు) ప్రజల్ని పెద్దఎత్తున సంఘటితపరిచింది. ఈ తిరుగుబాటు 9 నెలలు సాగిన తర్వాత 221 మంది పాలస్తీనీయులు చనిపోయారు. వేలాది మంది తుపాకి తూటాలకు గాయపడ్డారు. 'పశ్చిమ తీరం, గాజాలకు చెందిన ఆరు వేల మంది పాలస్తీనీయులు నిర్బంధించబడ్డారు' అని 1988 ఆగస్టు 19 నాటి న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది.

ఇంతిఫాదకు విస్తృతమైన గొప్ప ప్రజామద్దతు లభించింది. సౌదీ అరేబియా, గల్ఫ్ ఎమిరేట్స్ దేశాలు పాలస్తీనీయులకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చాయి. దీనితో అమెరికా సామ్రాజ్యవాదం ఖంగుతిని, ఇంతిఫాద నిలకడగా, సంఘటితంగా ముందుకు సాగుతుందని గుర్తించింది. వెంటనే పాలస్తీనీయులకు స్వయం నిర్ణయాధికారం లేని స్వయం పాలన పథకాన్ని తయారుచేసింది.

1990లో పి.ఎల్.ఒ., ఇజ్రాయెల్‌ల మధ్య జరిగిన ఓస్లో శాంతి ఒప్పందంలో మధ్య జెరుసలేంలోని ఇస్లాం పుణ్యక్షేత్రాలపై పాలస్తీనీయులకు హక్కు, యూదుల ఆవాసాలపై ఆంక్షలు మొదలైన కొన్ని హక్కులను కల్పిస్తానని వాగ్దానం చేసింది. కాని ఎహుద్ బరాక్ నాయకత్వంలోని ఇజ్రాయెల్ ప్రభుత్వం పాలస్తీనీయులపై భయోత్పాతాన్ని తీవ్రం చేసి, 2000 సంవత్సరంలో ఈ వాగ్దానాన్ని సమాధి చేసింది.

## యూదు దురహంకారవాదం, ఇజ్రాయెల్ విస్తరణ

1967లో ఇజ్రాయెల్ చేతిలో ఈజిప్టు తీవ్ర నష్టాలు పొందిన తర్వాత, 1968లో రోమ్ విదేశాంగ శాఖామంత్రి చేపట్టిన శాంతి కార్యక్రమం గురించి మొహమ్మద్ హస్నెన్ 'రోడ్ టు రమదాన్' (రమదాన్‌కు మార్గం) అనే పుస్తకంలో (కాలిన్స్, లండన్, 1975) రాశాడు. అప్పటి ఈజిప్టు అధ్యక్షుడు గామెల్ అబ్దుల్ నాసర్ ఇజ్రాయెల్ పూర్తిస్థాయి సరిహద్దులతో కూడిన యూదు రాజ్యం (గ్రేటర్ ఇజ్రాయెల్) మ్యాప్‌ను తనముందు, ప్రపంచం ముందుపెడితే పరిస్థితి ఏమిటని శాంతి కార్యక్రమం ముందు ప్రశ్నను లేవనెత్తాడు. నాసర్ ప్రశ్నకు ఇజ్రాయెల్ సమాధానం ఇవ్వటానికి సిద్ధం కాకపోవటంతో శాంతి కార్యక్రమం విఫలమైందని ఈజిప్టు రాజనీతిజ్ఞుడు, పాత్రికేయుడు హీకల్ రాశాడు. 2010 నాటికి ఇజ్రాయెల్ తన సరిహద్దుల్ని నిర్ణయిస్తుందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి ఎహుద్ ఓల్మర్ట్ ప్రకటించినప్పుడు, యూదు దురహంకార పాలనకు సంబంధించిన ఈ విస్తరణవాద ప్రకటనను ప్రపంచమంతా వ్యతిరేకించింది. ఇతడు 2006లో అధికారంలోకి వచ్చిన కదిమా పార్టీ నాయకుడు. అంతేగాక, జోర్డాన్ నుండి మధ్యధరా సముద్రం వరకు విస్తరించివుండే గ్రేటర్ ఇజ్రాయెల్ (విశాల ఇజ్రాయెల్)ను కాంక్షించే పేరుమోసిన ఏరియల్ షరాన్

యూదు దురహంకారాన్ని పుణికి పుచుకున్న వాడితడు. 1980లలో ఇంతిఫాద ప్రారంభమైనప్పుడు అరబ్ 'జన సంఖ్యా బలం మా జీవితాలకు ప్రమాదం' అని ఇదే ఓల్మర్ట్ ప్రకటించాడు. ఇజ్రాయెల్‌లో ఏ పార్టీ అధికారంలో వున్నా ఇజ్రాయెల్ సరిహద్దుల్ని విస్తరిస్తూనే వున్నది. కాని తీవ్రమైన ఆర్థిక సమస్యలు, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. వివిధ యూదు దురహంకార విధానాలను, చట్టవ్యతిరేక యూదు ఆవాసాల నిర్మాణానికి, సైనిక వ్యయానికి పెద్ద యెత్తున ప్రజల సొమ్మును ఖర్చు పెడుతుండటాన్ని ఇజ్రాయెల్‌లోని కొన్ని చిన్న చిన్న రాజకీయ సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. ఇజ్రాయెల్‌ను రెండు జాతుల రాజ్యంగా ప్రకటించాలని కూడా కొంత మంది డిమాండ్ చేస్తున్నారు.

అన్ని రకాల అమెరికా ప్రోత్సాహంతో పాలస్తీనీయుల గృహాల ధ్వంసం, జనాభా తరలింపు, ఉద్దేశపూర్వకంగా జరుపుతున్న పాలస్తీనా నాయకుల హత్యలు, ఆస్తులు కొల్లగొట్టడానికి సంబంధించిన ఇజ్రాయెల్ దుర్మార్గపు జాతి దురహంకార ఎత్తుగడలను పాలస్తీనీయులు సుదీర్ఘకాలంగా దృఢంగా ప్రతిఘటిస్తున్నారు.

## పాలస్తీనీయులపై చుట్టివేత, వారి నిరంతర ప్రతిఘటన

1993 ఓస్లో ఒప్పందం జరిగినప్పటి నుండి పాలస్తీనా సమాజం, రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలు మరింత ముక్కలు చేయబడి, క్రూరత్వానికి గురయ్యాయి. గాజా, పశ్చిమతీరాల్లోని పాలస్తీనీయులు తీవ్రమైన నిరుద్యోగం, సర్వవ్యాపిత భయోత్పాతంతో ఇప్పుడు ఆకలికి అలమటిస్తున్నారు. అరాఫత్ ఇతర అభివృద్ధి నిరోధక నాయకులు కుహనా ప్రతిష్టను ఆశిస్తూ, అత్యుత్సాహంతో సంతకం చేసిన ఓస్లో ఒప్పందం ఇజ్రాయెల్ యూదు దురహంకార కార్యక్రమానికి చట్టబద్దత కల్పించి, పాలస్తీనీయుల స్వయం నిర్ణయాధికార హక్కు కోసం పెద్దఎత్తున ప్రతిఘటిస్తున్న శక్తికి ప్రజల నుండి లభిస్తున్న విస్తృత సంఘటిత శక్తిని, మద్దతును గణనీయంగా తగ్గించింది. ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా మునుపటి దృఢమైన జాతీయవాద పోరాటంలో నాయకత్వం వామపక్ష, సెక్యులర్ భావాలతో ఉన్నతంగా కన్పించినప్పటికి, తెగించి ముందుకు రాలేదు. కాని, ప్రస్తుత పోరాటం స్వయం నిర్ణయాధికారమనే మౌలిక డిమాండుకు అంటిపెట్టుకున్నది. ఈ పోరాట నాయకత్వం ప్రధానంగా ఇస్లామిక్ సమాజంలోని వివిధ మత జాతీయతావాద సమూహాలకు చెందినది. 1991లో గొప్ప ప్రజా తిరుగుబాటుగా వెల్లువెత్తిన మొదటి ఇంతిఫాదలో ముఖ్యంగా యూదు దురహంకారులు అమెరికా సామ్రాజ్యవాదం భీతిల్లిపోయింది. ఓస్లో ఒప్పందం తిరుగుబాటు మరింత వున్నతస్థాయికి పెరగకుండ ఆపే ముఖ్యమైన అవసరంగా వారు పరిగణించారు. పాలస్తీనీయులను మరింత లొంగదీసుకోవడానికి యాసర్ అరాఫత్ వంటి మితవాద నాయకులను కలిసి ఇజ్రాయెల్ నిబంధనలకు, షరతులకు తలొగ్గేటట్లు చేశారు. ఇందుకు పాశ్చాత్య మీడియా, సామ్రాజ్యవాదులు ఈ మితవాద నాయకులను అత్యుత్సాహంతో పోటీపడి అభినందించారు. కానీ, వాస్తవానికి, ఓస్లో ఒప్పందం ద్వారా పాలస్తీనా సమస్యకు లభించిన పరిష్కారమేమంటే, గాజా, తూర్పు తీరాలలో గల పాలస్తీనీయుల అధిక జనసాంద్రతను చెదరగొట్టడానికి, ఉద్దేశ్యపూర్వకంగా పాలస్తీనీయులను చిన్న చిన్న గ్రామాలకు పరిమితం చేసి, వాటి చుట్టూ యూదు ఆవాసాలను నిర్మించి, పాలస్తీనీయుల స్వేచ్ఛా సంచారంపై అడుగడుగునా మిలిటరీ ఆంక్షలు విధించి, వారి జీవితాల్లో నిరంతరం అభద్రత సృష్టించి మాతృభూమి నుంచి వారిని తరిమివేసే హద్దు అదుపులేని దాడి క్యాంపెయిన్ తీవ్రమైంది. ఈ దుర్మార్గ పథకం యూదు దురహంకార పాలనపై వేలాది పాలస్తీనీయులు జరుపుతున్న వుమ్మడి పోరాటాన్ని బాగా నీరుగార్చింది. ప్రజాప్రతిఘటనకు గల పరిధి, అవకాశాలను బాగా కుదించివేసింది. అప్పటి నుండి పాలస్తీనా పోరాటకారులు ఇజ్రాయెల్ సైనిక బలగాలపై దళాలుగా, సాయుధ దాడికి, ఆత్మాహుతి దాడులకే ఎక్కువగా పరిమితమవుతున్నారు. **అయితే, ముఖ్యమైన అంశమేమంటే, ఉమ్మడి వ్యూహం కొరవడినప్పటికీ పాలస్తీనీయులు లొంగిపోయేందుకు మొండిగా నిరాకరిస్తూ, ఇజ్రాయెల్ యూదు దురహంకారులపై, వారి సామ్రాజ్యవాద యజమానులపై నిజమైన పోరాటం సాగిస్తున్నారు.**

ప్రస్తుత ఇజ్రాయెలీ దుర్మార్గ విధానం పాలస్తీనీయుల స్వేచ్ఛా సంచారాన్ని అడ్డుకుంటున్నది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న రోడ్డు బ్లాకులు, తనిఖీ కేంద్రాలన్నీ కలిసి మొత్తం 546 వరకు వున్నాయి. గాజా, పశ్చిమ తీరాల మధ్య, ఇజ్రాయెల్‌కు బయటి ప్రపంచానికి మధ్య రాకపోకలు, సంబంధాలను బలవంతంగా ఆపివేశారు. రెండవ ఇంతిఫాదతో పెరిగిన ఇజ్రాయెల్ పాలనా నియంత్రణ, పాలస్తీనీయుల విభజనలు వారి కనీస జీవించే హక్కులను కూడా కాలరాచి వేస్తున్నాయి. పాలస్తీనీయులకు వ్యతిరేకంగా పన్నిన వివక్షతా ప్రాంతాల కుట్ర వారి ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నది. నిరంతరాయంగా కొనసాగుతున్న తనిఖీలు, ఆటంకాలు ప్రజల రోజువారీ కొనుగోళ్ల అవసరాలను, వైద్య సౌకర్యాలను, పిల్లల పాఠశాల చదువును, వ్యవసాయం మొదలైన వాటన్నింటిని నిషేధిస్తూ వారి జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. వలస వచ్చి శ్రమ చేసుకుని బతికే ప్రజలకు ఇజ్రాయెల్‌లో పని దొరకదు. అయితే స్వతంత్రంగా బతకగలిగిన ధనికులైన పాలస్తీనీయులకు కొన్ని సడలింపులు ఇస్తున్నారు.

2006 జనవరిలో హమాస్ ఎన్నికలలో గెలిచి అధికారానికి వచ్చినప్పటి నుండి పాలస్తీనీయులపై ఇజ్రాయెల్ కఠిన వైఖరి మరింత తీవ్రమైంది. ఆర్థిక దిగ్బంధనాలు, అంతర్జాతీయ నిధులు అందకుండ చేయటం ద్వారా పాలస్తీనీయులను సమస్యల సుడిగుండంలో చిక్కుకునేటట్లు చేస్తున్నది.

ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లోకి ఇజ్రాయెల్ యూదులు పెద్ద ఎత్తున వలసరావడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. 2000 సంవత్సరంలో ఎహుద్ బరాక్ ప్రభుత్వంలో 4800 కొత్త గృహాల నిర్మాణం జరిగి విస్తృతంగా వలస పెరిగింది. వలసల్లో భాగంగా పాలస్తీనా భూభాగాలకు దగ్గరలో ఇటువంటి భూ ఆక్రమణలు పెరిగాయి. 2007లో ఈ భూ ఆక్రమణలు తీవ్రమై 4 లక్షల 50 వేల మంది వలస జనం పశ్చిమతీరం, తూర్పు జెరూసలేంలలో భూములు స్వాధీనం చేసుకున్నారు. పేరుమోసిన 703 కి.మీ. గోడ నిర్మాణం దాదాపుగా పూర్తయింది. ఇజ్రాయెల్ ఆవాసాలు చాలా వరకు దీని పరిధిలోకి వచ్చాయి. 85 శాతం గోడ పశ్చిమ తీరాన్ని చుడుతూ, 16 శాతం భూభాగాన్ని కలిపేసుకుంది. ఈ గోడ నిర్మాణం వల్ల నాలుగు లక్షల మంది పాలస్తీనీయులు పాక్షికంగానో, పూర్తిగానో దీని పరిధిలోకి వస్తారు. 2004 జూలై అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ద్వారా పాలస్తీనా భూభాగంలో జనాభా విభజన జరిగింది. ఈ తీర్పు ద్వారా పాలస్తీనా భూభాగంలో పాలస్తీనీయులకంటే ఇజ్రాయెలీల జనాభా పెరిగింది. జనాభాలో 2 లక్షల 37 వేల మంది పాలస్తీనీయులుంటే 3 లక్షల 20 వేల మంది ఇజ్రాయెలీలున్నారు. 1 లక్ష 60 వేల పాలస్తీనా జనాభాను చుడుతూ గోడ నిర్మాణం కావటం వల్ల వారు బలవంతంగా మిగతా సమూహాల మధ్య జీవించవలసిన స్థితికి నెట్టబడ్డారు. ఉదాహరణకు ఈ గోడ కాల్క్విలియా నగరాన్ని చుడుతూ నిర్మాణం కావటంవల్ల, నగరంలో నివసించే 40 వేల మంది ప్రజలు ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే తెరిచి వుంచే ఒకే ఒక్క సైనిక తనిఖీ కేంద్రం ద్వారా రాకపోకలు సాగించవలసిన పరిస్థితికి నెట్టబడ్డారు.

తరచుగా పాలస్తీనా ప్రాంతాలపై దాడులు, పాలస్తీనీయులపై హత్యలు, ఆస్తుల విధ్వంసం, పాలస్తీనీయులను చంపటం నిత్యకృత్యమైపోయింది. అల్-అక్స ఇంతిఫాద జరిగినప్పటి నుండి యూదు దురహంకార బలగాలు 4 వేల మంది పాలస్తీనీయులను చంపాయి. వేలాది మంది ఇప్పటికీ ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్నారు. ఇజ్రాయెల్ దాడుల క్రూరత్వం గురించి 2006లో ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టిన రిపోర్టు ప్రకారం, 2006 జూన్-నవంబర్ మధ్య కాలంలో ఇజ్రాయెల్ 400 మందికి పైగా పాలస్తీనీయులను చంపి, 1500 మందిని గాయపరిచింది. గాజాలోకి చొరబడి 364 ఆకస్మిక సైనిక దాడులు జరిపింది.

### పి.ఎల్.ఒ./పి.ఎ. లొంగుబాటు

పి.ఎల్.ఒ. అధికారం చేపట్టిన తర్వాత ఇజ్రాయెల్ నిరంతరం దాడులు కొనసాగించటం పాలస్తీనీయుల హక్కులను కాలరాయటం పెరిగింది. పాలస్తీనా అథారిటి (పి.ఎ.) కూడా పాలస్తీనీయుల రాజీలేని స్వయం నిర్ణయాధికార ఆకాంక్షను అణచివేయాలనే ఇజ్రాయెల్ డిమాండ్‌ను నెరవేర్చటానికి సాయుధ పద్ధతుల్లో, రాజకీయ నిర్బంధం ప్రయోగిస్తూ, నిరంకుశంగా వ్యవహరిస్తూ పాలస్తీనా సమాజం మీద అదుపును కొనసాగిస్తూ తన సేవక విధిని నిర్వర్తిస్తున్నది. అరాఫత్ సామ్రాజ్యవాద పథకాల అమలుకు సాధనంగా మారి, "పి.ఎల్.ఒ. ఉగ్రవాదాన్ని, ఇతర హింసాత్మక చర్యలను వదిలేసి పి.ఎల్.ఒ. కార్యకర్తలకు, శక్తులన్నింటికి బాధ్యత వహిస్తుందని హామీనిస్తూ, హింసను అరికట్టి, హింసకు పాల్పడే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుంది" అని 1993 సెప్టెంబర్ 9న మాట్లాడాడు. ఈ ప్రసంగం రాజీని కోరుతూ, పాలస్తీనీయుల అన్ని రకాల ప్రతిఘటనను అణచివేయజూస్తున్న సామ్రాజ్యవాద యూదు దురహంకార ప్రభుత్వ ప్రయత్నాలకు హామీనిస్తూ నీచంగా లొంగిపోయిన దిగజారుడుతనాన్ని చూపిస్తున్నది. ఇదీ ఓస్లో ఒప్పంద పర్యవసానంగా లభించిన ఫలితం. అంతేకాదు, పాలస్తీనీయుల స్వయం నిర్ణయాధికార పోరాటాన్ని గొంతు నులిమివేసే, వారి భూభాగాలను బలవంతంగా ఆక్రమించే, పాలస్తీనీయుల స్వేచ్ఛా సంచార హక్కును కాలరాచివేసే ఇజ్రాయెల్ చర్యలకు సాధికారత కల్పించే అవమానకరమైన వ్యాఖ్యలు కూడా ఇవి. ఓస్లో ఒప్పందం ద్వారా ఉనికిలోకి వచ్చిన పి.ఎల్.ఒ. నాయకత్వంలోని పాలస్తీనా ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాద కీలుబొమ్మ ప్రభుత్వంగా రుజువైంది. పాలస్తీనా అథారిటీ (పి.ఎ.) అధికార ప్రాపకం, సహకారాన్ని అనుభవించే అవినీతి అధికారుల సంస్థగా మారి, వేలాది పాలస్తీనీయులను బతుకుదెరువుకోసం, ఉద్యోగాల కోసం తన మీద ఆధారపడే స్థితికి నెట్టి, ట్రేడ్ యూనియన్ ఉద్యమాలన్నింటినీ అణచివేస్తున్నది. 2000 జూలైలో క్యాంపుడేవిడ్ చర్చల సందర్భంగా అరాఫత్ ప్రదర్శించిన దాస్య స్వభావాన్ని ఎవరూ మరువలేరు.

ఇప్పుడు హమాస్ (మిక్కిలి ప్రధానమైనది, శక్తివంతమైనది), పాలస్తీనా విముక్తి ప్రజా సంఘటన (పి.ఎఫ్.ఎల్.ఎఫ్.), పాలస్తీనా విముక్తి ప్రజాస్వామిక సంఘటనలు ప్రతిఘటనకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన గ్రూపులు.

చెదురుమదురు దాడులుకాక, ఆత్మాహుతి దాడులు, పెద్ద ఎత్తున ప్రజల కొవ్వొత్తుల ప్రదర్శనలు, అంతిమయాత్రల ఊరేగింపులు ప్రస్తుత పోరాట రూపాలు. తిరుగుబాటు రూపంలో పెద్దయెత్తున ప్రజలు కదిలి ప్రతిఘటించాలనే భావన తగ్గింది.

**హమాస్ విజయం**

జనవరి 2006లో జరిగిన చట్టసభ ఎన్నికల్లో హమాస్ విస్తృతంగా ప్రజల మద్దతు సంపాదించి ఫతా పార్టీని ఓడించింది. దాని సంస్కరణ, మార్పు ప్రకటన పాలస్తీనా ప్రజల పూర్తి రక్షణ హక్కుతోపాటు గాజా, పశ్చిమ తీరాల్లోని పాలస్తీనా ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కును స్పష్టంగా పునరుద్ఘాటించింది. అయితే, అది పాలస్తీనా సమాజాన్ని ఇస్లామీకరించే తన కార్యక్రమానికి కట్టుబడి వుంది. ఈ కార్యక్రమానికి 13 శాతం మాత్రమే ప్రజల మద్దతు వుంది. పోరాటాన్ని ముందుకు తీసుకుపోయే దాని దృఢ నిశ్చయంతోపాటు, దాని విస్తృత ప్రజాసంక్షేమ కార్యక్రమం పాలస్తీనీయుల హృదయాల్లో మిలిటెంట్ పోరాట స్ఫూర్తిని నింపింది. హమాస్ విజయంతో అమెరికా సామ్రాజ్యవాదం యూదు దురహంకార ఇజ్రాయెలీ ప్రభుత్వం భీతిల్లిపోయి హమాస్ మీద, ఎన్నికైన ప్రతినిధుల మీద సైతం అన్ని రకాల దాడులకు పాల్పడటం నిత్యకృత్యమైపోయింది. హమాస్ పాలనను కూలదోయడానికి అమెరికా కుట్రలు పన్నుతోంది. ఏకకాలంలో అమెరికా ప్రపంచాధిపత్యంతోపాటు, ప్రపంచీకరణతో కూడిన ఉదారవాద దాడిని సాగిస్తోంది. విప్లవకర మార్క్సిస్టు ఉద్యమాలు బలహీనంగా వున్న స్థితిలో బుష్ ప్రకటించిన 'ఉగ్రవాదంపై యుద్ధం' ఇస్లాం వాదాన్ని, 'ఇస్లాం'ను పాశ్చాత్య 'సామ్రాజ్యవాద శత్రువు'గా నిలబెట్టింది. ఇది ఇస్లాం తీవ్రవాదం తయారయ్యే పరిస్థితిని సృష్టించింది. ముస్లింల మీద పూర్తిస్థాయి దాడిని కొనసాగిస్తున్న తర్వాత, అమెరికా వ్యతిరేక పోరాటం ప్రారంభమైంది. మత-సామాజిక-ఆర్థిక అంశాలు కలిసిపోయి ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పాలస్తీనా మొదలైన దేశాల్లో ప్రధాన యుద్ధం సాగించే ముఖ్యమైన శక్తిగా తయారైంది. అయితే, మార్క్సిస్టులుగా మనం సోషలిస్టు, లౌకిక శక్తులకు ప్రాధాన్యతనివ్వాలి.

మధ్య ఆసియా, ఇంకా ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లోని ముస్లింలకు, యూరప్, అమెరికాలలోని క్రైస్తవులకు మధ్య నాగరికతల ఘర్షణ జరిగిందని చెప్పే హంటింగ్టన్ సిద్ధాంతం అంతర్జాతీయ కుట్ర. గల్ఫ్ దేశాల్లోని చమురును తరలించుకుపోవటంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా చేసుకోవడానికి అమెరికా ప్రధానంగా మధ్య ఆసియాలో ఇజ్రాయెల్‌ను స్థావర ప్రాంతంగా ఉపయోగించుకుంటున్నది. ఇప్పటి వరకు ప్రపంచంలో అమెరికాను ఎదుర్కోగల బలమైన విప్లవకర వామపక్ష శక్తులు లేకపోవటంతో ఆసియాలోని చమురు క్షేత్రాలను అదుపులో వుంచుకోవడానికి, తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి అమెరికా 'ఉగ్రవాదంపై యుద్ధం' కార్యక్రమాన్ని ప్రధానంగా ముస్లింలపై ఎక్కుపెట్టింది. అమెరికా ఆధిపత్యానికి సహాయపడేందుకు అది ఉద్దేశపూర్వకంగా ఇస్లాం భయాన్ని వ్యాపింపచేస్తున్నది. యూరప్‌లో వేగంగా పెరిగిన పెట్టుబడిదారీ విధానం ప్రస్తుత సామ్రాజ్యవాద ప్రపంచీకరణ దశలో కన్పిస్తున్నంత పెద్దయెత్తున క్రైస్తవ మతాన్ని ఇస్లాంకు వ్యతిరేకంగా నిలబెట్టకపోవడం ఆసక్తికరమైన అంశం. ప్రస్తుతం క్రైస్తవ మతాన్ని ఇస్లాంకు వ్యతిరేకంగా నిలబెట్టడానికి కారణం ప్రత్యేకించి, పశ్చిమాసియాలోని ముస్లింలు అమెరికాను తీవ్రంగా ప్రతిఘటిస్తుండడమే.

అపారమైన చమురు నిల్వలుగల మధ్య ఆసియా ప్రాంతం సామ్రాజ్యవాద శక్తుల మితిమీరిన దురాశకు కారణమైంది. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో బ్రిటన్, మక్కా పాలకుడు షరీఫ్ హుస్సేన్‌తో మంతనాలు జరిపి, టర్కీ ఆధీనంలోని భూభాగాలన్నింటిపై అతనికి అధికారాన్ని కట్టబెట్టడతానని హామీ ఇచ్చి, మొట్ట మొదటగా మధ్య ఆసియా పైకి తన అధికారాన్ని విస్తరించింది. అదే సమయంలో బ్రిటీష్ ప్రభుత్వం యూరప్ నుంచి వలస వచ్చి స్థిరపడిన యూదులకు పాలస్తీనా భూభాగాన్ని కేటాయిస్తానని యూదు నాయకులకు వాగ్దానం చేసింది. పెరుగుతున్న అరబ్ జాతీయతావాదాన్ని అదుపు చేయడానికి సైనిక బలగాలను చేరవేయడానికి, చమురు సరఫరాకు దగ్గర మార్గమైన సమీపంలోని సూయజ్ కాలువకు భవిష్యత్‌లో రాబోయే అరబ్ భయాన్ని దృష్టిలో వుంచుకుని ముందు చూపుతో వేసిన పథకమిది. అందుకుగాను, నాజీలపాలనలో యూదులపై జరిగిన మారణకాండలకంటే ముందుగానే పాలస్తీనాలో యూదు రాజ్యాన్ని ఏర్పాటు చేయాలనే దృష్టితో చేసిన వాగ్దానమిది. ముఖ్యమైన ఇజ్రాయెల్ రాజకీయ నాయకుడు అబ్బాయెబన్ "బ్రిటన్ అధికార శక్తిగా నిలబడటానికి మేము సహాయం చేస్తే, యూదుల మాతృదేశాన్ని అభివృద్ధి చేసుకోవడానికి బ్రిటన్ మాకు సహాయం చేస్తుంది" అన్నాడు. ఇవి అతడు కారణం లేకుండా మాట్లాడిన మాటలుకావు.

బ్రిటీష్ సామ్రాజ్యవాదుల ద్వంద్వ విధానం ఎక్కువకాలం సాగలేదు. 1930లలో తీవ్ర స్థాయిలో కొనసాగిన పాలస్తీనీయుల తిరుగుబాట్లను అణచటంలో పాలస్తీనాలో యూదు వలంటీర్లు బ్రిటీష్ బలగాలతో కలిసి పనిచేయగా, ప్రారంభంలో బ్రిటీష్ సంస్థలు

ఇరాన్, ఇరాక్‌లలోని చమురు వనరులపైకి చేతులు చాచాయి. ఆ తర్వాత బ్రిటీష్ సామ్రాజ్యవాద విధానం వెనకపట్టు పట్టింది. వలసవచ్చిన యూదులు పాలస్తీనాలో పెద్ద ఎత్తున భూములు స్వాధీనం చేసుకోవటంతో, శతాబ్దాలుగా ఆభూములకు అంటిపెట్టుకున్న వందలాది పాలస్తీనా రైతు కుటుంబాలు భూములు కోల్పోయాయి. వలసలపై వ్యతిరేకత పెరుగుతున్న పరిస్థితుల్లో పాలస్తీనీయుల్లో భయాన్ని తొలగించడానికి, అసంతృప్తిని తగ్గించడానికి 1930లలో బ్రిటీష్ ప్రభుత్వం యూదుల వలసలపై ఆంక్షలు విధించింది. ఈ విధంగా ఇరువైపులా విరోధాన్ని పెంచింది. గత రెండు దశాబ్దాలుగా యూదులు, పాలస్తీనీయులు ఇద్దరూ అర్ధ సైనిక బలగాలను ఏర్పాటు చేస్తున్నారు. అరబ్బులు బ్రిటీష్ సైన్యంపై దాడులు తీవ్రం చేశారు. ఫలితంగా 1947లో బ్రిటీష్ సేనలు వైదొలిగాయి. కాని బ్రిటీష్ చమురు ప్రయోజనాలను ఇరాక్, జోర్డాన్, ఈజిప్టులలో దాని కీలు బొమ్మలైన రాజరికాలు నెరవేర్చాయి. బ్రిటీషు వైదొలగడంతో, ప్రధాన శక్తులైన అమెరికా, సోవియట్ యూనియన్‌ల ఉమ్మడి ప్రోత్సాహంతో ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా పాలస్తీనాను విభజించి, జనాభాలో మూడోవంతు మాత్రమే వున్న ఇజ్రాయెలీలకు సగం భూభాగం కేటాయించి ఇజ్రాయెల్ స్థాపించబడింది. శతాబ్దాలుగా ఆద్యులైన పురాతన పాలస్తీనీయులు ఈ దుర్మార్గపు పథకం వల్ల బాధితులుగా మారారు. ఇజ్రాయెల్ సైన్యానికి అమెరికా విస్తృతంగా ఆయుధాలు సరఫరా చేయటంతో పాలస్తీనా గ్రామాలపై దాడులు మొదలయ్యాయి. దెర్ యాసిన్ అనే గ్రామం క్రూర మారణకాండలకు సాక్షిగా మిగిలింది. ఇటువంటి స్థితిలో అరబ్ రాజరికాలు పంపిన అసంఘటిత సైన్యం కేవలం 20 శాతం వాస్తవ భూమిని మాత్రమే చేజిక్కించుకోగా, అది కూడా ఈజిప్టు, జోర్డాన్ రాజులు పంచుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయెల్ అమెరికా ఆయుధ, ఆర్థిక సహాయంతో దురహంకారంతో ముందుకు దూకుతున్న యూదు రాజ్యం.

ఈజిప్టులో జాతీయవాద శక్తులు రాజరిక వ్యతిరేక భావాలను ఉపయోగించుకున్నాయి. కాని, ఇజ్రాయెల్ చేతిలో ఓడిపోయాయి. బ్రిటీష్ అనుకూల రాజరిక పాలన అంతమైన తర్వాత అబ్దుల్ నాసర్ అధికారంలోకి వచ్చాడు. వెంటనే నాసర్ బ్రిటన్, ఫ్రాన్స్ ఆధీనంలోని సూయాజ్ కాలువను జాతీయం చేయడానికి ప్రయత్నించగా, 1956 నవంబర్‌లో బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌లు ఉమ్మడి దాడులు చేశాయి. నాసర్ వెనక్కు తగ్గాడు. కాని, అమెరికా సామ్రాజ్యవాదం ప్రవేశించి, బ్రిటీష్ శక్తి క్షీణించిన మధ్య ఆసియా ప్రాంతాల్లో దోపిడి సాగించింది. బ్రిటీషు వ్యతిరేక ఉద్యమాలు వ్యాపించాయి. వెంటనే బ్రిటీషు దన్ను కలిగిన ఇరాకీ రాజరికం 1958లో తొలగించబడింది. బ్రిటీష్ పాత విధానమైన అరబ్ అనుకూల పాలనలతో కుమ్మక్కు కావటంతో పాటు, యూదు దురహంకారులకు ఆర్థిక మద్దతు, ఆయుధాలు అందించే విధానాన్ని అమెరికా అవలంభించింది. సౌదీ అరేబియా రాజరికం అమెరికాకు మద్దతునందించే ప్రధాన స్థావరంగా మారింది. 1962లో ఇరాక్‌లో సద్దాం హుస్సేన్ అధికార పీఠాన్ని అధిరోహించాడు. 1953లో ఇరాన్‌లో మళ్లీ రాజుషా పాలన పునఃస్థాపించడానికి అమెరికా సహాయం చేసింది. ఆవిధంగా మధ్య ఆసియా అమెరికా ఆధిపత్యంలోకి వచ్చింది. ఇజ్రాయెల్ శక్తి ద్విగుణీకృతమైంది. అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం మరలా పునరావృతమైంది. 1982లో ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడి చేసింది. అంతేగాక, అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి ప్రవేశించి, 1991లో, 2003లో ఇరాక్‌పై దాడిచేసి, ఆ తర్వాత ఇరాక్‌ను ఆక్రమించింది. ఇటువంటి అవసరమైన పరిస్థితులన్నింటిలో ఇజ్రాయెల్ అమెరికా ప్రధాన స్థావరంగా పనిచేసి, అమెరికా చమురు సరఫరాలు నిలకడగా సాగటానికి యథాశక్తి తోడ్పడింది.

1967 యుద్ధం నాటి నుంచి ఇప్పటి వరకు ఇజ్రాయెల్, జోర్డాన్, సిరియాలకు చెందిన కొన్ని ప్రాంతాలను ఆక్రమించే వుంది. కాని, ఆ రాజ్యాలు, సౌదీ అరేబియాలు అమెరికా ఆదేశాలను పాటిస్తూనే వున్నాయి. గోర్బచెవ్ అధికారం కొనసాగుతున్న కాలంలో 8 లక్షల మంది రష్యా యూదులు ఇజ్రాయెల్‌కు వలసపోయారు. గాజా, పశ్చిమ తీరాలకు స్వయం పాలనాధికారం కల్పిస్తే ఆ ప్రాంతాల్లో యూదుల ఆధిపత్యం పెరుగుతుందనే లక్ష్యంతో గాజా, పశ్చిమ తీరాల్లో యూదు ఆవాసాలను స్థాపించే విధానాన్ని ఉద్దేశ్యపూర్వకంగా అమలు చేశారు.

ఇక సద్దాం హుస్సేన్ పాలనలోని ఇరాక్‌లో అణ్వాయుధాలు, జీవరసాయన ఆయుధాలు వున్నాయని జార్జిబుష్ అబద్ధపు ప్రచారం సాగించాడు. కాని సామ్రాజ్యవాదుల (ప్రధానంగా అమెరికా) అండతో ఇజ్రాయెల్ అణుశక్తి మధ్యనే అభివృద్ధి అయింది. 1949లో ఫ్రెంచ్ అణుశాస్త్రవేత్త ఫ్రాన్సిస్ పెర్రిన్ ఇజ్రాయెల్‌కు వచ్చి నెజెవ్ ఎడారిలో యురేనియంను పాతడానికి స్థాన నిర్దేశం చేయటంలో సహాయం చేశాడు. 1952లో ఇజ్రాయెల్ అణుశక్తి కమీషన్‌ను ఏర్పాటు చేసింది. 1953లో ఇజ్రాయెల్-ఫ్రెంచి అణుసహకారం ఏర్పడింది. 1966లో ఇజ్రాయెల్ నెజెవ్ ఎడారిలో అణు పరీక్షలు నిర్వహించింది. 1968లో ఇజ్రాయెల్ అణ్వాయుధాలు మోహరించిందని సి.ఐ.ఎ. స్పష్టం చేసింది. తర్వాత దక్షిణాఫ్రికాతో కలిసి ఇజ్రాయెల్ విజయవంతంగా అణుపరీక్షలు నిర్వహించింది. ఇప్పుడు ఇజ్రాయెల్ దగ్గర అనేక అణ్వాయుధాలతో పాటు, రసాయనిక, జీవరసాయనిక ఆయుధాలు పెద్ద మొత్తంలో పోగుపడి

*(మిగిలాది 35వ పేజీలో...)*

# బూటకపు ఎన్‌కౌంటర్ల కేంద్రమైన ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు న్యాయమైన తీర్పును ఆహ్వానిద్దాం

"ఎన్‌కౌంటర్లన్నిటిని నేరాలుగానే పరిగణించాలి" అని 2009, ఫిబ్రవరి 6న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు చెప్పింది. దీనికి సర్వత్రా హర్షామోదాలు వ్యక్తమయ్యాయి. ఎన్‌కౌంటర్లన్నీ పోలీసు హత్యలే అన్న వాస్తవాన్ని న్యాయవ్యవస్థ అంగీకరించకపోయినా ఇప్పుడు కోర్టుల్లో చర్చించిన, జరుగుతున్న ఎన్‌కౌంటర్లన్నీ పోలీసులు చెబుతున్నట్లు జరిగినవి మాత్రం కాదని నమ్ముతున్నది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని న్యాయవ్యవస్థను అపహాస్యం చేస్తూ తామే శిక్షలు నిర్ధారించి అమలుచేసే సర్వోన్నత శక్తులుగా మారిన పోలీసు చర్యలకు ఇది ఒక చెక్ అని చెప్పుకోవచ్చు.

ఎన్‌కౌంటర్ అనే మాట తెలియని వాళ్లు లేరంటే అతిశయోక్తి కాదు - మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో. అయితే ఆ మాటకు అసలైన అర్థమేంటో చాలా మందికి తెలియదు. పోలీసులు ఆ మాటకు ఆపాదించిన అర్థం మాత్రమే అందరికీ తెల్సు. వుద్యమకారులనో, వుద్యమ సానుభూతిపరులనో పోలీసులు పట్టుకుంటారు, చిత్రహింసలు పెడ్తారు, ఆ తర్వాత కాల్చి చంపుతారు - ఇంకా మరికొన్ని రకాల 'ఎన్‌కౌంటర్లు' కూడా ప్రజలకు తెలుసు. తమ ఇన్ఫార్మర్ల ద్వారా సమాచారాన్ని తెలుసుకుని పోలీసులు గుట్టు చప్పుడు కాకుండా చుట్టుముట్టి పెద్ద ఎత్తున కాల్పులు జరిపి, బాంబులు వేసి వీలయినంత మందిని చంపేస్తారు. లేదంటే తమ కోవర్టుల ద్వారా విషమో, మత్తు మందో ఇచ్చి అపస్మారక స్థితిలో కాల్చి చంపేస్తారు. సుదీర్ఘకాలంగా పోలీసుల ఆచరణను చూసి సామాన్య ప్రజలు ఎన్‌కౌంటర్ అంటే అర్థం చేసుకున్న తీరు ఇది.

కానీ ఇవేవీ చట్టం ప్రకారం ఎన్‌కౌంటర్లు కావు, దారుణ హత్యలు. చట్టం ప్రకారం నక్సలైట్లు ఎదురుపడినా పోలీసులు వెంటనే కాల్పులు జరపకూడదు. వాళ్లను హెచ్చరించి, ఆ తర్వాత ప్రాణాపాయం రాకుండా కాళ్లకు మాత్రమే గురిపెట్టి కాల్చాలి. కానీ చరిత్రలో ఇటువంటి ఎన్‌కౌంటర్ ఒక్కసారి కూడా జరిగి వుండదు. కాబట్టి ఎన్‌కౌంటర్ అంటే ఇదని ప్రజలకు తెలియదు. కానీ పోలీసులకు తెలుసు కాబట్టి వాళ్లు హత్యలు చేసినప్పుడల్లా అది ఎన్‌కౌంటరని ప్రకటించడం కోసం ఆత్మరక్షణ కోసమే తాము కాల్పులు జరిపామని ఓ 'కథ' వినిపిస్తూ ఉంటారు. అది కట్టుకథేనని పసిపిల్లలకు కూడా తెల్సు. అయినా పోలీసులను ఏ చట్టాలూ ప్రశ్నించవు, ఏ కోర్టులూ విచారించవు. అలా ప్రశ్నించడం, విచారించడం వాటి స్వభావానికే విరుద్ధం.

కానీ ప్రజలూ, ప్రజాస్వామికవాదులు 'ఎన్‌కౌంటర్లు' మొదలైనప్పటి నుండీ 'ఎన్‌కౌంటర్లన్నీ పోలీసు హత్యలే' అని ఘోషిస్తున్నారు. 'ఎన్‌కౌంటర్' జరిగిన ప్రతిసారీ పోలీసులపై హత్యానేరం మోపి విచారించాలనీ ఉద్యమించారు. పోలీసులు ఎన్‌కౌంటర్ అని బుకాయించిన ఎన్నో సందర్భాల్లో అవి ఎన్‌కౌంటర్లు కావనీ, హత్యలనీ, మృతుల శరీరాలపైన గాయాలే అందుకు సాక్ష్యాలనీ, న్యాయవిచారణ జరిపించాలనీ, దోషులను శిక్షించాలని ప్రజలూ, ప్రజాస్వామికవాదులూ, మృతుల బంధు మిత్రులు వుద్యమించారు కోర్టుల్లోనూ న్యాయపోరాటం చేశారు.

అయినప్పటికీ ఎన్‌కౌంటర్ హత్యలకు పాల్పడిన ఏ పోలీసు అధికారినీ కోర్టులు శిక్షించలేదు. సరికదా ఎన్‌కౌంటర్ హత్యలకు పాల్పడిన వారిని ప్రభుత్వం సత్కరించి, ప్రమోషన్లు ఇస్తున్నది. నిజానికి బూటకపు ఎన్‌కౌంటర్లు అనేవి ప్రభుత్వ పాలసీలో భాగం. కాబట్టి ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన న్యాయవ్యవస్థకు బూటకపు ఎన్‌కౌంటర్లను ప్రశ్నించే స్వభావం ఉండదు. అందుకే తాను ప్రవచించే కోర్టులూ, చట్టాలూ, శిక్షలు వంటి ప్రక్రియల ఊసు నామమాత్రంగా కూడా లేకుండా ఉద్యమకారులను భౌతికంగా నిర్మూలించడం అనే ఆటవిక చర్యకు ప్రభుత్వం పాల్పడుతోంది.

అంతేకాదు తమ ఎన్‌కౌంటర్లకు సాధికారత కల్పించుకోవడం కోసం పోలీసులు కొందరు దొంగలూ, రౌడీలూ, అమ్మాయిల మీద యాసిడ్ దాడులకు పాల్పడిన పోకిరీలనూ కాల్చి చంపుతున్నారు. అట్లా ఎన్‌కౌంటర్ల మీద ప్రజలకున్న వ్యతిరేకత పోగొట్టాలనే ఒక దుర్మార్గపు కుట్రకు పాల్పడుతున్నారు.

ఈ నేపథ్యంలో ఎన్‌కౌంటర్లకు పాల్పడిన పోలీసు అధికారులపై హత్యానేరం మోపి విచారించాలని హైకోర్టు చెప్పిన తీర్పు ప్రత్యేకతను సంతరించుకుంది. కామ్రేడ్ మాధవ్ తదితరుల 'ఎన్‌కౌంటర్' ఘటన తర్వాత ఆ 'ఎన్‌కౌంటర్'ను సవాల్ చేస్తూ ప్రజాస్వామిక, పౌరహక్కుల ఉద్యమ నాయకులూ, మృతులు బంధువులూ ఈ పోలీసు అధికారులపై హత్యానేరం మోపాలని వుద్యమించారు. ఇది తీవ్రమైన చర్చనీయాంశమై, ఒక సుదీర్ఘ న్యాయ పోరాటంగా కొనసాగి ఇన్నాళ్లకు కోర్టు ఈ తీర్పు చెప్పగలిగింది. ఈ తీర్పును స్వాగతించాలి. సుదీర్ఘకాలంగా సాగుతున్న ప్రజాస్వామిక వుద్యమాల విజయంగా దీన్ని గుర్తించాలి.

➡

మార్చి 8 సందర్భంగా...

# మహిళలపై మరింత భారాన్ని మోపుతున్న ఆర్థిక సంక్షోభం

శ్రామిక మహిళలు తమ ఉనికిని ప్రపంచ వ్యాప్తంగా బలంగా చాటుకున్న రోజు మార్చి 8. భూస్వామ్య సమాజం మహిళలకూ, మహిళల శ్రమకూ స్వతంత్రమైన గుర్తింపునివ్వకుండా దోచుకుంది. పెట్టుబడిదారీ సమాజం మహిళలు స్వతంత్రులని చెప్తూనే వారి శ్రమను చౌక చేసింది. భూస్వామ్య సమాజంలో మహిళ భర్తతోపాటే దోపిడీకి గురయింది. పెట్టుబడిదారి సమాజంలో భర్తతోపాటే కాక విడిగానూ దోపిడీకి గురవుతోంది. ఇదే పెట్టుబడిదారీ సమాజం ప్రవచించే స్వతంత్రత! పెట్టుబడిదారీ సమాజం తన లాభ దాహాన్ని తీర్చుకోవడానికి పురుషుల శ్రమ ఒకటే సరిపోక మహిళలను కూడా సామాజిక ఉత్పత్తిలోకి తెచ్చింది. అయితే ఆ సామాజిక ఉత్పత్తి క్రమం ఇచ్చిన చైతన్యంతో మహిళలు పెట్టుబడిదారి విధానాన్నే సవాల్ చేశారు. 'మేం యంత్రాలం కాదు మనుషులమని' చాటారు. తమ శ్రమకు సరైన విలువ ఇవ్వాలన్నారు. మనుషులు పని చెయ్యగల్గేలా పని గంటలను తగ్గించాలన్నారు, పని పరిస్థితులను మెరుగుపర్చాలన్నారు. ఈ డిమాండ్లతో, వీటితోపాటు మరికొన్ని డిమాండ్లతో 1857 మార్చి 8న అమెరికా శ్రామిక మహిళలు ప్రపంచ చరిత్రలోనే మొదటిసారి సంఘటిత పోరాటం చేశారు. ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ 1908, మార్చి 8న మరోసారి మహిళలు పిడికిలెత్తారు. ఎంతో నిర్బంధాన్ని ఎదిరిస్తూ 13 వారాలపాటు స్ఫూర్తిదాయకంగా కొనసాగిన ఈ పోరాటం పీడిత ప్రజలందరికీ ఉత్తేజాన్నిచ్చింది. ఈ ఉత్తేజాన్ని ప్రపంచ పీడిత ప్రజలందరికీ వారసత్వంగా అందించాలని అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకురాలు క్లారాజెట్కిన్ సంకల్పించింది. ఈ ఉద్దేశ్యంతో 1910లో కోపెన్‌హెగెన్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు మహిళల మహాసభలో మార్చి 8ని అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాట దినంగా పాటించాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను మహాసభ ఆమోదించడంతో అమెరికా శ్రామిక మహిళలు చేసిన పోరాటం అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటాలకు సంకేతమయింది.

ఈ సంవత్సరం మార్చి 8 సందర్భంగా సి.పి.ఐ.(మావోవాది) కామ్రేడ్ అనురాధా గాంధీ విప్లవ జీవితాదర్శాలనూ, పోరాట విలువలనూ ఎత్తిపట్టాలనీ, ఆర్థిక సంక్షోభంలో నలిగిపోతున్న శ్రామిక మహిళలు పోరుబాట పట్టాలనీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఆర్థిక సంక్షోభ ప్రభావం మహిళలపై ఎలా వుంటుందో చూద్దాం.

వ్యక్తిగత లాభాపేక్ష పునాదిపై ఏర్పడిన పెట్టుబడిదారీ సమాజంలో సంక్షోభాలు అనివార్యమైనవి. ఈ సంక్షోభ ప్రభావం పీడిత ప్రజలపై తీవ్రంగా ఉంటుంది. సంక్షోభం నుండి పెట్టుబడిదారీ విధానాన్ని కాపాడ్డంకోసం పాలకవర్గాలు చేపట్టే చర్యలు పీడిత ప్రజలను మరింత తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఏ వైపరీత్యమైనా పీడితుల్లోకెల్లా పీడితులైన మహిళలను మరింత ప్రభావితం చేస్తుంది. ఎల్.పి.జి. విధానాలు మహిళల జీవితాలను ఎలా ఛిన్నాభిన్నం చేస్తున్నాయో ఇప్పటికే మన అనుభవంలోకి వచ్చింది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంక్షోభంలో కూడా మహిళల స్థితిగతులు మరింత దిగజారిపోవడం మనకు అర్థమవుతూనే వుంది. అమెరికాలో లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయి, ఇండ్లు కోల్పోయి రోడ్లమీద, పార్కుల్లోనూ, నదుల ఒడ్డున వేసుకున్న గుడారాల్లోనూ బతుకుతున్నారనీ, స్వచ్ఛంద సంస్థలు పంచే ఆహార పొట్లాల కోసం ఎదురుచూస్తూ ఆకలితో అలమటిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. మరి ఇలా రోడ్ల మీద బతికే వాళ్లలో దాదాపు సగభాగంగా ఉండే మహిళల పరిస్థితేంటి? వాళ్ల పిల్లల పరిస్థితేంటి? అనుక్షణం వెంటాడే ఆకలి, అభద్రతల నడుమ వారి భవిష్యత్తేంటి? ఇలా ఎన్నో ప్రశ్నలు ముందుకు వస్తాయి. సమాధానం మాత్రం కనుచూపుమేరలో కానరాదు.

---

➡

ఈ తీర్పు పోలీసు అధికారులకు పచ్చి వెలక్కాయలా గొంతుకడ్డం పడింది. తమ అధికారాల నిర్వహణకు ఈ తీర్పు అడ్డం పడుతుందనీ, ఈ లెక్కన ప్రతీ పోలీసు హత్యానేర విచారణను ఎదుర్కోవల్సి ఉంటుందనీ, పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతింటుందనీ, రకరకాల వాదనలతో సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టు ఈ తీర్పుపై వెంటనే స్టే విధించింది.

ఆ స్టేని రద్దు చేయాలని ప్రజలూ, ప్రజాస్వామికవాదులూ, బూటకపు ఎన్‌కౌంటర్ మృతుల బంధుమిత్రులూ పోరాడాలి. బూటకపు ఎన్‌కౌంటర్లకు కోర్టుల్లో పరిష్కారాలు దొరకవు. వ్యవస్థ మార్పుతోనే దాని పరిష్కారం ముడిపడి వుంటుంది. అయినప్పటికీ బూటకపు ఎన్‌కౌంటర్లపై ప్రజలకున్న వ్యతిరేకతకు ఉద్యమ రూపాన్ని ఇవ్వడం అవసరం. ప్రభుత్వ నగ్నత్వాన్ని అది మరింతగా బట్టబయలు చేస్తుంది. ★

2009లో ప్రపంచ వ్యాప్తంగా స్త్రీల నిరుద్యోగత 6.5 శాతం నుండీ 7.4 శాతం వరకూ పెరుగుతుందనీ, ప్రపంచ వ్యాప్తంగా మహిళా నిరుద్యోగుల సంఖ్య కోటి నుండి 2.2 కోట్లకు పెరుగనుందని అంతర్జాతీయ కార్మిక సమాఖ్య అంచనాలను ప్రకటించింది.

మన దేశం సంగతి చూస్తే సంక్షోభం ఫలితంగా 4 కోట్ల మంది ప్రజలు ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఇందులో మహిళల సంఖ్య అధికంగానే వుంటుంది. తమ ఉద్యోగాలు కోల్పోయినా, భర్తల వుద్యోగాలు కోల్పోయినా ఆ ప్రభావం మహిళలపై తీవ్రంగా వుంటుంది. ఈ సంక్షోభం వల్ల దేశంలోని ఎగుమతి ఆధారిత వుత్పత్తి రంగం దెబ్బతిన్నది. ఈ రంగంలో మహిళలు అధికంగా పని చేస్తున్నందువల్ల ప్రస్తుతం వీరు ఉపాధి కోల్పోతున్నారు. ఎగుమతి ఆధారిత రెడీమేడ్ దుస్తుల రంగంలో మహిళలు లక్షల సంఖ్యలో పని చేస్తున్నారు. వీరి ఉపాధి కూడా అభద్రతలో పడింది. మన దేశంలో మహిళలు అధికంగా అసంఘటిత రంగంలో పని చేస్తున్నారు. ఇప్పటికే అభద్రతలో వున్న వీరి జీవితాలు ఇప్పుడు మరింత సంక్షోభంలో పడుతాయి. ప్రస్తుత సంక్షోభంలో అమెరికా వడ్డీరేట్లు తగ్గించడం వల్ల అమెరికా ద్రవ్య పెట్టుబడులు వెనుకబడిన దేశాల్లోకి వెళ్లి ఎక్కువ ఆదాయాన్ని పెంచుకోచూస్తాయి. కనుక మన దేశంలో ఇంత వరకూ ప్రవేశించని అతికొద్ది రంగాలతో పాటు అన్ని రంగాల్లోనూ విదేశీ పెట్టుబడులు వెంటనే ప్రవేశిస్తాయి. అట్లా వ్యవసాయ రంగంలో మరిన్ని విదేశీ పెట్టుబడులు ప్రవహించనున్నాయి. భారత పాలకులు ఇప్పటికే కార్పోరేట్ సాగుకు రంగం సిద్ధం చేసి వుంచారు. మనది అర్ధవలస-అర్ధభూస్వామ్య దేశం కనుక గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగమే ప్రధాన ఉపాధి రంగంగా వుంది. ఇప్పుడిక కార్పోరేటీకరణ మరింత వేగవంతమై ఈ మహిళల ఉపాధి ప్రశ్నార్థకమవుతుంది. ఎంతో మంది మహిళలు పూర్తిగా ఉపాధిని కోల్పోతే మరెంతో మంది ఏదో దొరికిన పనితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది, ఎంత తక్కువకైనా శ్రమను అమ్ముకోవడానికి సిద్ధపడాల్సి వస్తుంది. ఇక ఉద్యోగం వుంటుందా, ఊడుతుందా అనే పరిస్థితి ఉన్నపుడు సౌకర్యాల గురించీ, హక్కుల గురించీ మహిళలు అడిగే ప్రశ్నే వుండదు. లైంగిక వేధింపులనూ, అసమానతనూ, వివక్షనూ ప్రశ్నించలేరు. అన్ని రంగాల్లోనూ పరిస్థితి ఇలాగే వుంటుంది. సాఫ్ట్‌వేర్ రంగం సంక్షోభంలోపడ్డం వల్ల ఆ రంగంలో ఉద్యోగం కోల్పోయిన ఇంజనీరింగ్ చదివిన మహిళలు అధ్యాపక వృత్తిలోకి వస్తున్నారు. అంటే మహిళలు పని ఎంచుకునే హక్కును కోల్పోతున్నారు.

ఇలా మహిళలు స్వయంగా ఉపాధిని కోల్పోవడం ఒక ఎత్తయితే తమ భర్తలో, తండ్రులో, కొడుకులో ఉపాధి కోల్పోవడం వల్ల మహిళల మీద అదనపు భారం పడుతుంది. ఇన్నాళ్లూ సామాజిక ఉత్పత్తికి దూరంగా వున్న మహిళలు కూడా చిన్నదో చితకదో తమ అర్హతలకు ఎంత మాత్రం సరితూగని ఉద్యోగాన్ని వెతుక్కోవాల్సి వస్తుంది. అమ్మాయిల చదువులు ఆగిపోవడం, మహిళలకు పోషకాహారం లోపించడం, జబ్బులపాలవడం, వైద్యం కొనుక్కోలేకపోవడం వంటి సమస్యలన్నీ మరింత పెరుగుతాయి. వరకట్న హింస పెరుగుతుంది. అమ్మాయిలకు పెళ్లిళ్లవడం మరింత కష్టమవుతుంది. ఈ సంక్షోభంలో ఉపాధిని కోల్పోయి దిక్కుతోచని పరిస్థితిలోపడే పురుషులు తమ అశాంతినీ, అసహనాన్నీ మహిళలపై ప్రదర్శించుకుంటారు. ఫలితంగా మహిళలపై మానసిక, శారీరక హింస తీవ్రతరం అవుతుంది. అత్యాచారాలు కూడా పెరిగిపోతాయి, కుటుంబాలకు తిండిపెట్టే మార్గంగా మహిళల శరీరాలు సరుకు అవడం మరింత పెరుగుతుంది.

మధ్యతరగతి కుటుంబాలు షేర్లు కొనడం బాగా పెరిగింది. ఇప్పుడు షేర్ మార్కెట్లతోపాటు భవిష్యత్‌పై వీళ్లు పెంచుకున్న ఆశలు కూడా కుప్పకూలిపోయి కుటుంబాల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. పురుషులు ఆత్మహత్య చేసుకుంటే మహిళలపై, పిల్లలపై పడే ప్రభావం తెల్సిందే. ఇలా కుటుంబాల్లో రక రకాల సమస్యలు తలెత్తి మహిళల మానసిక, శారీరక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటాయి. ఇలా ఆర్థిక రంగంలో తలెత్తిన సంక్షోభం ప్రాథమిక ఆర్థిక యూనిట్ అయిన కుటుంబంలో ప్రతిఫలించి కుటుంబాల్లో అల్లకల్లోలం చెలరేగుతుంది. కుటుంబం ఆర్థిక యూనిట్‌గా వుండనప్పుడు సంక్షోభాల ప్రభావం కుటుంబంలో వుండదు, మహిళలపై ఆ భారమూ ఉండదు. సోషలిస్టు వ్యవస్థలో మాత్రమే కుటుంబం ఆర్థిక యూనిట్‌గా దాని పాత్రను కోల్పోతుంది. అంతేకాదు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ వ్యక్తిగత లాభాపేక్షపై ఆధారపడి వుండదు. కనుక ఆర్థిక వ్యవస్థలో సంక్షోభాలకు తావే వుండదు. సంక్షోభాలకు తావులేని సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకు దారితీసే నూతన ప్రజాస్వామిక ఆర్థిక వ్యవస్థను సాధించుకోవడం కోసం మహిళలు సంఘటితంగా పోరాడాలి. ఈ లక్ష్యసాధన కోసమే కామ్రేడ్ అనురాధా గాంధీ వంటి ఎందరో విలువైన కామ్రేడ్స్ పోరాడుతూ ప్రాణత్యాగం చేశారు. ఆ మార్గాన్ని మరింత ముందుకు తీసుకుపోదాం. ★

**అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం వర్ధిల్లాలి!**

సిద్ధాంత వ్యాసం

# ఉదారవాదాన్ని

రెక్టిఫికేషన్ క్యాంపెయిన్‌లో భాగంగా అధ్యయనం కోసం - 2

చురుకైన సైద్ధాంతిక పోరాటానికై మనం నిలబడతాం. ఎందుకంటే, మన పోరాటావసరాల రీత్యా, పార్టీలోను, విప్లవ సంస్థలలోను సమైక్యతను సాధించటానికి అదే ఆయుధం కాబట్టి ప్రతి కమ్యూనిస్టు, విప్లవకారుడు ఆ ఆయుధాన్ని చేపట్టాలి.

అయితే ఉదారవాదం సైద్ధాంతిక పోరాటాన్ని నిరాకరించి సూత్రబద్ధం కాని శాంతికై నిలబడుతుంది. తత్ఫలితంగా, క్షీణించి పోయేటటువంటి, నిరాశాపూరితమైన ధోరణి పెరిగేందుకు తోడ్పడి, పార్టీలోని మరియూ విప్లవ సంస్థలలోని కొన్ని శాఖలు, కొంత మంది సభ్యులు రాజకీయంగా దిగజారిపోవటానికి దోహదకారి అవుతుంది.

ఉదారవాదం అనేక విధాలుగా తలెత్తుతుంది.

ఒక వ్యక్తి తప్పు చేసినట్లు స్పష్టంగా తెలిపోయినప్పటికీ, ఆ వ్యక్తి తన పాత పరిచయస్తుడనో, తన పట్టణ వాసుడనో, పాఠశాల మిత్రుడనో, దగ్గరి స్నేహితుడనో తాను ప్రేమించే వాడనో, తన పాత సహచరుడనో, తనకింద లోగడ పని చేసిన వాడనో, ఆ వ్యక్తితో సూత్రబద్ధమైన చర్చలకు దిగకుండా స్నేహ, సామరస్యాలను కాపాడుకొనేందుకై పరిస్థితులు గాడి తప్పటానికి అవకాశమివ్వడం. అందరితోను మంచిగా వుండాలనే తత్వంతో విషయాన్ని సమగ్రంగా పరిశీలించక పైపైన తడమటం. తత్ఫలితంగా సంస్థకూ, ఆ వ్యక్తికి కూడా నష్టం జరుగుతుంది. ***ఇది మొదటి తరహా ఉదారవాదం.***

సంస్థకు, చురుకుగా తన నిర్మాణాత్మకమైన సూచనలను తెలియపరచకుండా చాటుమాటున బాధ్యతారహితమైన విమర్శలు చేయుటం, ఇతరులకు ముఖాముఖిని ఏమి చెప్పకుండా చాటుమాటున చాడీలు చెప్పటం, సమావేశంలో ఏమి చెప్పకుండా, ఆ తర్వాత చెవులు కొరకటం. సమిష్టి జీవన సూత్రంపట్ల లెక్కలేకుండా విశృంఖలమైన సొంత పద్ధతితో వ్యవహరించటం. ***ఇది రెండో తరహా ఉదారవాదం.***

తనమీద వ్యక్తిగతంగా ప్రభావం చూపని విషయాలను గాలికి వదలివేయడం. తప్పు అని స్పష్టంగా తెల్సిన విషయాన్ని గురించి కూడా సాధ్యమైనంత తక్కువగా మాట్లాడటం, లౌక్యంగా వుండటం, కేవలం మందలింపులు రాకుండా వుంటానికై అతి జాగ్రత్తగా వుండటం: ***ఇది మూడవ తరహా ఉదారవాదం.***

ఆదేశాలను అమలు జరుపకపోవడం, సొంత అభిప్రాయాలను అన్నింటికన్న మిన్నగా గౌరవించుకోవడం సంస్థలో ప్రత్యేకమైన స్థానం కొరకు డిమాండ్ చేయడం, కాని ఆ సంస్థ క్రమశిక్షణను నిరాకరించడం. ***ఇది నాలుగో తరహా ఉదారవాదం.***

ఐక్యత మరియూ అభివృద్ధి కొరకు, పనిలో అభివృద్ధి కొరకు, పని సరిగ్గా జరగడానికై చర్చలలోకి దిగటం ద్వారా తప్పుడు భావాలకు వ్యతిరేకంగా పోరాటం జరపటానికిబదులు, వ్యక్తిపరమైన దాడులకు పాల్పడటం, గిల్లికజ్జాలు పెట్టుకోవటం వ్యక్తిగత ద్వేషాన్ని వెళ్లగక్కడం లేక కక్షసాధింపు కోరటం, ***ఇది ఐదో తరహా వుదారవాదం.***

తప్పు అభిప్రాయాలను వింటూ వాటిని ఖండించకుండా వదలివేయటం, విప్లవ ప్రతిఘాతుక భావాలను విని కూడా రిపోర్టు చెయ్యకపోగా, ఏమి జరగనట్లు వాటిని సహించి వూరుకొనటం. ***ఇది ఆరో తరహా ఉదారవాదం.***

ప్రజల మధ్య వుంటూ కూడా ప్రచారం, ఆందోళన కార్యక్రమాలు చేయకపోవటం, సభలలో మాట్లాడకపోవటం, వారి గురించి పరిశోధనలు, పరిశీలనలు చేయకపోగా వారి బాగోగులను గురించి పట్టించుకొనకుండా వారి మానాన వారిని వదలివేయటం. తాను కమ్యూనిస్టుననే సంగతిని మరచి, కమ్యూనిస్టు కాని మామూలు వ్యక్తిలాగే ప్రవర్తించడం; **ఇది ఏడో తరహా ఉదారవాదం.**

ఒక వ్యక్తి, ప్రజల ప్రయోజనాలకు నష్టకరమైన చర్యలను చేయడం చూచి కూడా ఆగ్రహపడకపోవటం, ఆ చర్యలకు బాధ్యుడైన వ్యక్తికి ఆ పనులకు పాల్పడకుండా నచ్చచెప్పడం గాని ఆపడంగాని చేయకపోవటం లేక ఆ విషయాలు ఆ వ్యక్తికి వివరించకపోవటం, ఆ వ్యక్తి తన పనులు కొనసాగనివ్వటానికి అనుమతినివ్వటం; **ఇది ఎనిమిదో తరహా ఉదారవాదం.**

ఒక ఖచ్చితమైన ప్లాను, డైరెక్షనూ లేకుండా ఏదో అర్థమనస్కంగా పని చేయటం, ఏదో చేసినట్లు చెడిపోయినట్లు పనిచేస్తూ విషయాలు గాడి తప్పటానికి అవకాశమివ్వటం. పూజారిగా వున్నంతకాలం ఆ తలా, ఈ తలా అనే తేడా లేకుండా శఠగోపం పెట్టటమే తన పని అన్న చందంగా వ్యవహరించటం, **ఇది తొమ్మిదో తరహా వుదారవాదం.**

# ఖండించండి

*- మావో*

*సెప్టెంబర్ 7, 1937*

విప్లవానికి ఘనమైన సేవ చేసినట్లుగా తనను తాను భావించడం; పెద్ద అనుభవజ్ఞుడనని గర్వపడటం; పెద్ద పనులు నిర్వహించటం చేతగాకపోయినా చిన్న పనులు స్వీకరించటానికి నిరాకరించడం; పనిలో నిర్లక్ష్యంగా వుండడం, అధ్యయనంలో వెనకపడటం; ***ఇది పదో తరహా ఉదారవాదం.***

తన తప్పులేమిటో తనకు తెలిసివుండి కూడా వాటిని సరిదిద్దుకొనటానికి ప్రయత్నించకపోవటం; స్వవిషయంలో వుదారవాద వైఖరిని కలిగి వుండటం, ***ఇది పదకొండో తరహా వుదారవాదం.***

ఇలాగే ఇంకా అనేకం పేర్కొనవచ్చు. అయితే ఈ పదకొండు ముఖ్యమైనవి.

ఇవన్నీ ఉదారవాద రూపాలే.

విప్లవ సంస్థలలో ఉదారవాదం చాలా ప్రమాదకరమైంది. అది తొలిచి వేసే స్వభావం గలది; ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుంది; సంఘీభావాన్ని పాడుచేస్తుంది; కార్యశూన్యతను ప్రవేశపెడుతుంది; తగాదాలను సృష్టించుతుంది. పకడ్బందీయైన నిర్మాణమూ, ఖచ్చితమైన క్రమశిక్షణా విప్లవ కార్యకర్తలకు లేకుండా చేస్తుంది; విధానాలు పూర్తిగా అమలు జరగకుండా ఆటంకంగా తయారౌతుంది; పార్టీ నాయకత్వాన గల సంస్థలకు తాను నడిపించు ప్రజలతో సంబంధం లేకుండా దూరం చేస్తుంది. అది అతి తీవ్రమైన తప్పుధోరణి.

పెటీబూర్జువా స్వార్థపూరిత మనస్తత్వం నుండి ఉదారవాదం ఉద్భవిస్తుంది; అది సొంత ప్రయోజనాలకు ప్రథమ స్థానమిచ్చి ఎంచుకొంటుంది; విప్లవ ప్రయోజనాలను రెండో స్థానానికి నెడుతుంది; ఆ విధంగా సిద్ధాంతంలోనూ, రాజకీయంగానూ, నిర్మాణంలోనూ ఉదారవాదానికి దోవతీస్తుంది.

ఉదారవాదులు మార్క్సిస్టు సూత్రాలను వొట్టి పిడి సూత్రాలుగా ఎంచుతారు. మార్క్సిజాన్ని వారు అంగీకరించుతారు; అయితే దాన్ని ఆచరించడానికి గానీ, పూర్తిగా ఆచరించటానికి గానీ సిద్ధంకారు, తమ ఉదారవాదం స్థానంలో మార్క్సిజాన్ని వుంచటానికి వారు సిద్ధంకారు. అలాంటి వారికి వారి మార్క్సిజమూ వున్నది. కాని వారి ఉదారవాదం గూడా వున్నది. వారు మార్క్సిజం మాట్లాడుతూ ఉదారవాదాన్ని ఆచరిస్తారు. వారు ఇతరులకు మార్క్సిజం వర్తింప జేస్తూ తమకు మాత్రం ఉదారవాదాన్ని వర్తింపజేసుకొంటారు. ఈ రెండు వస్తువులనూ వారు తమ వద్ద ఎల్లప్పుడూ నిల్వచేసుకొని వుంటూ ఎప్పుడు ఏది అవసరమైతే దాన్ని వాడుతూంటారు. కొంతమంది మనస్సులు ఆ విధంగా పని చేస్తుంటాయి.

అవకాశవాదం యొక్క మరో రూపమే ఉదారవాదం; అది మార్క్సిజంతో మౌలికంగానే విభేదిస్తుంది. అది వ్యతిరేక స్వభావం గలది; ఆచరణలో శత్రువుకు సహాయపడే స్వభావం దానికుంది. అందువల్ల ఉదారవాదం మన మధ్య జీవించి ఉండాలనే మన శత్రువు కోరుకుంటాడు. దాని స్వభావం అలాంటిది కాబట్టి విప్లవకారుల శ్రేణులలో దానికి స్థానం వుండరాదు.

నెగెటివ్ స్వభావం కల ఉదారవాదాన్ని అధిగమించడానికై పాజిటివ్ తత్వం కల మార్క్సిజాన్ని మనం ఉపయోగించాలి. కమ్యూనిస్టు అయినవాడు విశాల మనస్కుడై వుండాలి; అతడు చురుకుగాను, దృఢవిశ్వాసం కల్గినవాడై వుండాలి; విప్లవ ప్రయోజనాలను తన ప్రాణంగా ఎంచుకోవాలి; విప్లవ ప్రయోజనాలకు తన స్వంత ప్రయోజనాలను లోబరుకొని వ్యవహరించాలి; ఎల్లప్పుడూ ప్రతిచోటా అసలు సిద్ధాంతానికి కట్టుబడి వుండాలి; తప్పు భావాలకూ, చర్యలకూ వ్యతిరేకంగా నిర్విరామమైన పోరాటాన్ని సాగించాలి; ఆ విధంగా పార్టీ సమిష్టి జీవితాన్ని దృఢపర్చటానికి, పార్టీకి ప్రజలకు మధ్య సంబంధాలను గట్టిపర్చటానికి కృషి చేయాలి; వ్యక్తికన్నా పార్టీని గురించి, ప్రజలను గురించి ఎక్కువ శ్రద్ధ వహించాలి; తన సొంతంకన్నా ఇతరులను గురించి ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఆవిధంగా మాత్రమే అతడు కమ్యూనిస్టుగా పరిగణింపబడతాడు.


మనలో కొందరు ప్రదర్శించే ఉదారవాద ధోరణులను వ్యతిరేకించటానికి, విశ్వాసం గల, నిజాయితీగల చురుకైన కమ్యూనిస్టులందరు ఐక్యం కావాలి; ఆవిధంగా వారిని సరైన దారిలోకి మరల్చాలి. సిద్ధాంత రంగంలో మనం నిర్వహించవలసిన కర్తవ్యాలలో ఇది ఒకటి.

★

పుస్తక పరిచయం

# పోరు నింగిలో సాహస పరిమళాలు వెదజల్లిన అగ్ని పుష్పాలు

# "ఎల్.టి.టి.ఇ. మహిళా సైనికులు"




జాతులు విముక్తినీ, దేశాలు స్వాతంత్ర్యాన్నీ, ప్రజలు విప్లవాన్నీ కోరుకుంటున్న నేటి యుగంలో ఎల్.టి.టి.ఇ. చేస్తున్న తమిళజాతి విముక్తి పోరాటం ఎన్నదగినది. అనన్య త్యాగాలతో, అద్భుతమైన సాహసాలతో శక్తివంతమైన పోరాట పటిమతో ప్రపంచ పోరు పటంపై తనదైన ముద్రను వేసుకున్న చరిత్ర ఎల్.టి.టి.ఇ.ది. తమ మాతృగడ్డపైనే వివక్షకూ, అన్యాయానికీ, అవమానాలకూ గురవుతున్న శ్రీలంక తమిళ జాతీయులను, సింహళ జాత్యాహంకార పాలకులపై విరుచుకుపడే విముక్తి పులులుగా మలిచిన చరిత్ర ఎల్.టి.టి.ఇ.ది. తన లక్ష్య సాధన కోసం ఎల్.టి.టి.ఇ.కి పటిష్టమైన సైనిక విభాగం వుంది. గెరిల్లా యుద్ధతంత్రాన్ని అనుసరించే ఈ సైనిక విభాగం సరైన ఎత్తుగడలతో గెరిల్లా యుద్ధాన్ని, మొబైల్ యుద్ధ స్థాయికి తీసుకు వెళ్లింది. ప్రపంచ పీడిత ప్రజలనూ, పోరాటకారులనూ వుత్తేజపరిచే అనేక విజయాలను సాధించింది. ఈ విజయాల్లో తమిళ పుత్రికలకు సగౌరవమైన పాత్ర వుంది. ఇదొక్కటే కాదు ఇక్కడ చెప్పుకోవాల్సింది, వీరి కోసం ప్రత్యేక మిలటరీ విభాగమే వుంది. ఈ నిర్మాణాన్ని 'విముక్తి పులుల మహిళా యూనిట్' అని పిలుస్తారు.

ఈ మహిళా సైన్యం తమిళజాతి విముక్తి పోరాటంలో నిర్వహించిన పాత్రను 'ఎల్.టి.టి.ఇ. మహిళా సైనికులు' అనే పుస్తకం ద్వారా అడిల్ యాన్ బాలసింగం అనే విదేశీ రచయిత్రి ప్రపంచానికి చాటింది. 1994లో ఇది వెలువడింది. తెలుగులోకి షహీదా అనువదించిన ఈ పుస్తకం 2008లో అవామీ జంగ్ ప్రచురణగా మన ముందుకు వచ్చింది.

ఈ పుస్తకం ఎల్.టి.టి.ఇ. మహిళా మిలటరీ యూనిట్ జననం, ఎదుగుదల, అభివృద్ధిల గురించి క్లుప్తంగా వివరిస్తుంది. 1986 నుండి 1992 వరకూ విముక్తి పోరాటంలో మహిళా మిలటరీ యూనిట్ సాధించిన విజయాలను ఈ పుస్తకం తడుముతుంది. అయితే అది (1986 నుండి 1992 వరకూ) ఎటువంటి కాలం? ఎల్.టి.టి.ఇ. ఎన్నో అద్భుతమైన విజయాలను పొందిన కాలం. ప్రపంచ పీడిత ప్రజల్లో గొప్ప ఆశలు రేకెత్తిన కాలం. మరి నేడు? వీరోచితమైన పోరాటం, అనన్యమైన త్యాగాలు చేస్తున్నప్పటికీ భారత విస్తరణవాదుల, అమెరికన్ సామ్రాజ్యవాదుల అండతో విరుచుకుపడుతోన్న సింహళ జాత్యాహంకార ప్రభుత్వం ధాటికి ఒక్కో స్థావర ప్రాంతాన్ని కోల్పోతున్న కాలమిది. గొప్ప వ్యూహకర్తలు, పోరాట పటిమగల నాయకత్వాన్ని కోల్పోయి యావత్ పీడిత ప్రజలూ, పీడిత జాతులూ తమిళజాతి భవిష్యత్ గురించి ఆందోళన పడుతున్న కాలం. ఈ సమయంలో ఆ రోజులను తలుచుకోవడంలోని ఔచిత్యం ఏంటి? అనే సందేహం రావొచ్చు. ఈనాడు ఓటమికి గురవుతుండవచ్చు, అయినప్పటికీ ఆనాడు అది పొందిన విజయాలు చరిత్రలో మాసిపోవు. ఆనాటి వారి అనుభవాలు మనకిప్పుడు విలువైనవి కాకుండా పోవు, నిజానికి ఈ ఓటమి నేపథ్యంలో వారి గత చరిత్రను గుర్తు తెచ్చుకోవడం ద్వారా వాళ్లలోని పోరాట పటిమ, యుద్ధ కౌశల్యం, అంకితభావం, దృఢదీక్ష, దేశభక్తిని అర్థం చేసుకుంటే, ఈ వెనుకడుగును తప్పక అధిగమిస్తారనే విశ్వాసం కలుగుతుంది. భవిష్యత్ పట్ల ఆశలు రేకెత్తుతాయి. కనుక వీరి అనుభవాలు అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ పీడిత ప్రజలకు విలువైన సంపదగానే ఉంటాయి.

1948లో బ్రిటీష్ వలసపాలన నుండి శ్రీలంక విముక్తిని పొందింది. ఆ తర్వాత ఇక్కడ అధికారంలోకి వచ్చిన సింహళ జాత్యాహంకారులు తమిళుల అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేశారు. దీనికి వ్యతిరేకంగా మొదట తమిళ జాతీయులు అహింసా పోరాటాన్ని చేపట్టారు. అలా తమిళ మహిళలు మొదట అహింసా పోరాటం ద్వారానే ఉద్యమ బాటపట్టారు. అహింసా పోరాటాల ద్వారా సాధించేదేం లేదనే గ్రహింపుతో 1972లో ఎల్.టి.టి.ఇ. ఏర్పడింది. ఇది ప్రారంభించిన సాయుధ పోరాటానికి మహిళలు మద్దతునిచ్చారు. మొదట్లో వీరి కృషి సాయుధ పోరాటానికి సహకరించడంగా వుండేది. క్రమంగా సాయుధ పోరాటంలో స్వయంగా పాల్గొనాలనే చైతన్యం వీరిలో ఎదిగింది. 1983 జూలైలో రాజ్యం ఆధ్వర్యంలో జరిగిన తమిళ వ్యతిరేక దాడులు వీరిని సాయుధ పోరాటంలో చేరడానికి వేగిరపరిచాయి. 1984లో

మహిళలు సాయుధ పోరాటంలో చేరి మిలటరీ శిక్షణను పొందారు. ఈ విషయంలో ఎల్.టి.టి.ఇ. నేత ప్రభాకరన్ కృషి, ప్రోత్సాహం ఎంతగానో వుంది. ఇలా భూస్వామ్య, పితృస్వామ్య భావజాలాలు బలంగా వుండే తమిళ ప్రపంచంపై ఈ మహిళలు నూతన కాంతిని ప్రసరింప చేశారు. మొదట్లో మహిళా కార్యకర్తలను మహిళా గెరిల్లా యూనిట్లుగా సమీకరించేవారు. ఈ యూనిట్లు ఎల్.టి.టి.ఇ. మిలటరీ నిర్మాణంలో ఒక విడి బలగాలుగా పని చేసేవి. శిక్షణా కాలంలో వీరు కఠినమైన శిక్షణను పొందేవారు. 1986 అక్టోబర్ 12న ఈ మహిళా యూనిట్ లెఫ్టినెంట్ కల్నల్ విక్టర్ సారథ్యంలో శ్రీలంక సైన్యంతో తలపడింది. శ్రీలంక సైనికులకు పెద్ద నష్టాన్నే కల్గించింది. 14 మంది శ్రీలంక సైనికుల శవాలతోపాటు అనేక ఆయుధాలు ఈ పోరాటంలో స్వాధీనమయ్యాయి. క్రమంగా తమ అనుభవాన్ని, పోరాట సామర్థ్యాన్ని పెంచుకుంటూ 1989, సెప్టెంబర్ 26న స్వతంత్రమైన నూతన మహిళా మిలటరీ యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ యూనిట్‌కు మొదటి నాయకురాలు సోతియా. మహిళా సైనికులు స్వయం పోషక నిర్మాణంగా ఉండడం వల్ల మహిళల్లోని ఆధారపడే తత్వం పోతుందనీ, వారిలో నిర్ణయాత్మకత, నాయకత్వ లక్షణాలూ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వీరు భావించారు. 1986లో మహిళలకు మొదటి శిక్షణను భారతదేశంలో ఇచ్చారు. 1987లో జాఫ్నా ద్వీపకల్పంలో రెండవ దఫా శిక్షణను పొందారు. ఈ శిక్షణా శిబిరంలో ఇన్‌స్ట్రక్టర్లుగా మహిళలే వున్నారు. క్యాంపు నిర్వహణ బాధ్యులుగానూ మహిళలే వున్నారు.

శ్రీలంక సైన్యంతో జరిగిన అనేక యుద్ధ చర్యల్లో ఈ మహిళా యూనిట్ కీలకమైన పాత్రను వహించింది. అనేక ఘటనల్లో మహిళలు పురుష యూనిట్లతో భుజం భుజం కల్పి పోరాడారు. తమకు ఇచ్చిన లక్ష్యాలను సాహసంతో, పట్టుదలతో ఛేదించి విజయాల్లో కీలకపాత్ర వహించారు. మన్‌కులం అనేది ఒక విశాలమైన ప్రభుత్వ మిలటరీ కాంప్లెక్స్. ఇది ఎల్.టి.టి.ఇ. అదుపులో వున్న ప్రాంతంలోని వన్ని అడవుల్లో వుండింది. విశాలమైన ముళ్లతీగల వలయాలతోనూ, యాంటీ పర్సనల్ మైన్లతో నిండిన క్షేత్రాలతోనూ దీన్ని భారీగా పోర్టిఫై చేశారు. ఈ క్యాంపులో 400 మంది సైనికులు వుండేవారు. ఎల్.టి.టి.ఇ. కదలికలకూ, పౌరుల స్వేచ్ఛకు ఇది ప్రమాదంగా వుండేది. రెండవ ఈలం యుద్ధం బద్దలయినప్పటి నుండి ఈ క్యాంపును ఎల్.టి.టి.ఇ. సెంట్రీలు దిగ్బంధించారు. 1990, నవంబర్ 23న ఈ క్యాంపుపై ఎల్.టి.టి.ఇ. దాడి చేసింది. మొత్తం ఆపరేషన్ ఫలితాల్ని నిర్ణయించగల కొన్ని సెంట్రీ పాయింట్లను పట్టుకునే ప్రమాదకరమైన అత్యంత కష్టభరితమైన కర్తవ్యాన్ని మహిళా సైనిక యూనిట్లకు అప్పగించారు. ఈ కర్తవ్యాలను నెరవేర్చాలంటే ముళ్ల తీగల ఫెన్సింగ్‌లను కత్తిరించుకుంటూ, మందుపాతరలను తొలగించుకుంటూ ముందుకు వెళ్లాల్సి వుంటుంది. ఈ కర్తవ్యాన్ని మహిళలు దృఢ సంకల్పంతో స్వీకరించారు.

శ్రీలంక సైన్యం తీవ్రంగా కొనసాగిస్తున్న భారీ మర తుపాకుల కాల్పుల మధ్యనే మోర్టార్ సెల్స్ మధ్య నుండే ముళ్లతీగల గుండా పాక్కుంటూ, మందుపాతరలను తీసివేస్తూ ముందుకుసాగి సెంట్రీ పోస్టులను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో 15 మంది మహిళా సైనికులు నేలకొరిగారు. సహచరులు ఒరిగిపోతున్నా నిస్పృహ చెందకుండా దృఢ సంకల్పంతో ముందుకుసాగి మహిళా సైనికులు ఈ దాడి విజయంలో కీలక పాత్రను పోషించారు. ఈ ఆపరేషన్‌లో 115 మంది శ్రీలంక సైనికులు చచ్చారు.



మహిళా సైనికులు చురుకైన పాత్ర వహించిన మొదటి పెద్ద యుద్ధం కొక్కావిల్ సైనిక క్యాంపుపై చేసిన దాడి. ఈ దాడిలో మహిళా సైనికులకు ఒక నిర్దిష్ట ప్రాంతంలో కొన్ని నిర్దిష్టమైన బాధ్యతలను అప్పగించారు. వీరు క్యాంపును స్వాధీనం చేసుకోవడానికి మొదటి రోజు సాయంత్రం నుండీ తెల్లవారే దాక కొట్లాడారు. కానీ స్వాధీనం చేసుకోలేకపోయారు. మర్నాడు సాయంత్రం మళ్లీ దాడి చేసి వీరోచితంగా పోరాడి సెంట్రీ పాయింట్లను స్వాధీనం చేసుకున్నారు. మరో రోజు మళ్లీ దాడి చేసి మొత్తం క్యాంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్లో 72 మంది శ్రీలంక సైనికులు చనిపోయారు. భారీ ఎత్తున ఆయుధాలు పోరాటకారుల వశమయ్యాయి. మావిద్దాపురం వద్ద మినీ క్యాంపుపై చేసిన దాడి కూడా మహిళా సైనికుల పోరాట పటిమను చాటుతుంది. చిమ్మ చీకటిలో, భోరున వర్షం కురుస్తుండగా మహిళా సైనికులు ఈ క్యాంపుపై దాడి చేశారు. మహిళా గెరిల్లాల భీకర దాడిని తట్టుకోలేక సింహళ సైనికులు తమ సెంట్రీ పోస్టులు వదిలి పారిపోయారు. కొన్ని సందర్భాల్లో మహిళలు వంటరిగా చేసిన సాహసాలు కూడా అద్భుతమైనవి. ఎలిఫెంట్ పాస్ యుద్ధంలో

కోహిల్లా అనే మహిళా సైనికురాలు తన ఏకే-ఎల్.ఎం.జి. ఆయుధంతో హెలికాప్టర్లను గురిచేసి కాల్చుతూ చివరి రక్తపు బొట్టు వరకూ శత్రువుకు తీవ్రమైన నష్టాన్ని కల్గించింది. మరొక ఘటనలో గాయపడిన గెరిల్లాలను తీసికెళ్లడానికి శత్రువు అడ్వాన్స్‌ను నిలువరించడం కోసం ఒక సాహస సైనికురాలు ఒక్కతే తన ఏకే-ఎల్.ఎం.జి.తో ముందుకు దూసుకు వెళ్లి వీరోచితంగా కాల్పులు జరిపి శత్రువును నిలువరించింది. ఈ మహిళా సైనికుల చరిత్రలో ఇటువంటి సాహస గాథలు ఎన్నెన్నో.

మహిళలు సైన్యంలోకి రావడాన్ని వ్యతిరేకించిన తమ పురుష సహచరుల్లోని పితృస్వామ్య భావజాలాన్ని ఇలా తమ యుద్ధ నైపుణ్యంతో పోగొట్టారు. పురుష కార్యకర్తలు, మహిళా పోరాటకారుల విజయాలపట్ల ఎనలేని గౌరవాన్నీ, మెచ్చుకోలునూ, గర్వాన్నీ వ్యక్తం చేస్తుంటారు. మహిళలు సైన్యంలోకి రావడాన్ని మొదటి నుండీ సమర్థించిన, ప్రోత్సహించిన ప్రభాకరన్ సైతం మహిళలు తన అంచనాలకు మించిపోయారని ఒప్పుకున్నాడు. ఆఖరికి శత్రువులైన సింహళ సైనికులు కూడా మహిళా సైనికుల ధైర్యాన్నీ, పట్టుదలనూ మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. శ్రీలంకలోని ఒక వార్తా పత్రికలో ఒక సింహళ కాలమిస్టు "యుద్ధ రంగంలో టైగర్ సైనికులు, ముఖ్యంగా మహిళా కార్యకర్తలు, అద్భుతమైన ప్రేరణనూ, భీకరత్వాన్నీ ప్రదర్శిస్తారు - ఎంతగా అంటే వారు వారి శత్రువుల మన్ననలను కూడా పొందారు'' అని రాశాడు.

మహిళలు సాయుధ పోరాటంలోకి వచ్చిన కొద్ది కాలానికే వారు దక్షిణాసియాలోనే శక్తివంతమైన భారత సైన్యంతో ఢీకొన్నారు. శ్రీలంక సమస్య పట్ల మొదటి నుండి పెద్దన్న పాత్ర వహిస్తూ వచ్చిన భారతదేశం 1987లో శ్రీలంకకు సైన్యాన్ని పంపింది. మొదట్లో మహిళలతో యుద్ధం చేయడమంటే సులువని భావించిన పితృస్వామ్య దురహంకార భారత సైన్యానికి మహిళా సైనికులు గట్టిగా బుద్ధి చెప్పారు. 70 వేల సంఖ్యలో వున్న శ్రీలంక సైన్యాన్నీ, వీరికి అండగా వచ్చిన లక్ష మంది భారత సైన్యాన్నీ, సంఖ్యాపరంగానే కాక, ఆయుధపరంగానూ ఎన్నోరెట్లు తక్కువగా వున్న ఎల్.టి.టి.ఇ. సైన్యం ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించింది. గెరిల్లా యుద్ధ తంత్రంతో పురుష టైగర్లతో పాటు మహిళా టైగర్లు కీలకమైన పాత్ర వహించారు. దీనితో చావు తప్పి కన్ను లొట్టబోయి భారత సైన్యం తిరుగు మొఖం పట్టింది. "అన్నింటికంటే ఎక్కువగా భారత సైన్యాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ క్యాంపెయిన్లో భీకరంగా పోరాడిన మహిళా సైనికుల సాహసం, దృఢ నిశ్చయం, పోరాట నైపుణ్యం. భారత మిలటరీ చరిత్రలో మొదటిసారిగా జవాన్లు భీకరమైన పోరాటాల్లో స్త్రీలతో తలపడ్డారు. మహిళా గెరిల్లాల చేతిలో తీవ్ర నష్టాలను పొందారు. ఈ అపూర్వమైన పరిణామం బలమైన, పురుషాహంకార, గర్విష్టి భారత సైన్యాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది'' అనంటుంది ఈ పుస్తక రచయిత్రి అడిల్ యాన్ బాలసింగం.

మన్నార్ కిల్లినొచ్చి, వడమరిచి, వలాలి, ఎలిఫెంట్‌పాస్ వంటి ప్రాంతాల్లో జరిగిన యుద్ధాల్లోనూ, వివిధ రెయిడ్లలోనూ, అడవి బేసులు కాపాడుకోవడానికీ మహిళా సైనికులు ఎంతో శక్తివంతంగా, భీకరంగా పోరాడారు. ఈ క్రమంలో వారు ఎన్ని కష్టాలను ఓర్చుకున్నారో, తిండీ, నీరు, నిద్రా వంటి ప్రాథమిక అవసరాలకు కూడా ఎంతగా దూరమయ్యారో అర్థమవుతుంది.

జంగిల్ వార్ ఫేర్‌లోనే కాక మహిళా సైనికులు పట్టణ ప్రాంత యుద్ధాల్లోను అనుభవాన్ని గడించారు. ఆత్మాహుతి సైనాకులుగానూ తయారయ్యారు. సాయుధంగా శత్రు సేనలతో కొట్లాడ్డమేకాక, యుద్ధ రంగం మధ్యవున్న సైన్యానికి శత్రు డేగ కళ్ల నుండి తప్పుకుంటూ ఆయుధాలనూ, తిండి సామాగ్రినీ మందులనూ చేరవేయడంలోనూ, గాయపడిన సైనికులను మోసుకెళ్లి చికిత్స చేయడంలోనూ, ఇంటలిజెన్స్, కమ్యూనికేషన్స్, రెక్కీ వంటి బాధ్యతలను నెరవేర్చడంలోనూ మహిళలు వీరోచితమైన పాత్రను వహించారు. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడంలో ఈ ఆరేళ్ల కాలంలో సోతియా, కెప్టెన్ ఆషా, కెప్టెన్ అజిత, కెప్టెన్ అరుందతి, కెప్టెన్ అంజన, మేజర్ దరని, జెనా, వాహిని, మాలతి, కోహిల్లా, జమేలా వంటి 318 మంది సాహసోపేత యువతులు మాతృదేశం కోసం వీరోచితంగా ప్రాణత్యాగం చేశారు. ఇలా మొత్తంగా ఈ మహిళా సైనికులు పితృస్వామ్య సమాజం రూపొందించిన మహిళా నమూనాను బద్దలు కొట్టడంలో శక్తివంచన లేకుండా కృషి చేశారు. వీటన్నింటినీ ఈ పుస్తకం వివరిస్తుంది.

"సాయుధ పోరాటాల్లో మహిళల అనుభవాల్ని ఇలా విడిగా నమోదు చేసిన పుస్తకాలు చాలా అరుదు. అందులోనూ సమకాలీన పోరాటాల గురించి. అందుకని దీని ప్రాముఖ్యతను గుర్తించి మన సైనికులు దీనిని అధ్యయనం చేయాలని కోరుతున్నాం. ఇది సైనికుల అనుభవమే. అయితే మహిళా సైనికుల అనుభవం కావడం వల్ల మన పి.ఎల్.జి.ఎ. మహిళలకు మరింతగా తమ అనుభవాల్ని పోల్చి చూసుకోవడానికీ, నేర్చుకోవడానికీ, గుణపాఠాలు తీసుకోవడానికీ ఉపయోగపడ్తుందని భావిస్తున్నాం. వారు తమ సహచరుల్లోని పితృస్వామ్య భావనలను తమ ఆచరణ ద్వారానే పోగొట్టిన తీరూ, నాయకత్వ పాత్రా ప్రత్యేకంగా మన అనుభవాలతో పోల్చదగినవే'' అని ఈ పుస్తకం చదవాల్సిన అవసరాన్ని ముందుమాటలో అవామీ జంగ్ వివరించింది. మన కాలంలోనే మన పక్కనే జరుగుతున్న పోరాటపు అద్భుతమైన మిలటరీ ప్రావీణ్యాన్ని తెలియజేస్తున్న ఈ పుస్తకాన్ని తప్పక అధ్యయనం చేద్దాం.

★

# రాజకీయ ఖైదీల విడుదలకూ, జైలు దుర్భర పరిస్థితుల మెరుగుదలకూ సంఘటితంగా పోరాడుదాం!

## సల్వాజుడుం వంటి సామూహిక దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం!!

### మే 15 నుండి 21 వరకు నిరసన వారాన్ని, మే 20, 21లలో బంద్‌ను పాటిద్దాం

నేరం అనేది ఈ దోపిడీ వ్యవస్థ స్వభావంలోనే వుంది. ఈ వ్యవస్థనే ఒక పెద్ద నేరస్తురాలు. అది దోపిడీ చేస్తుంది, దొంగతనాలు చేస్తుంది, అవినీతికి పాల్పడుతుంది, హింసకు పాల్పడుతుంది, హత్యలు చేస్తుంది, మారణహోమాలను సృష్టిస్తుంది, మనిషికీ మనిషికీ మధ్య అంతరాలను సృష్టిస్తుంది, అగాధాలను రేపుతుంది. వాళ్ల చేత నేరాలను చేయిస్తుంది. దాని అండదండలతో కొందరు భూముల్ని కబళించి భూస్వాములవుతారు, శ్రమను దోచుకొని పెట్టుబడిదారులవుతారు, ఇంకా మరెన్నో ఘోరాలు చేసి రాజకీయ నాయకులవుతారు, ఉన్నతాధికారులవుతారు, బడా కాంట్రాక్టర్లవుతారు. మొత్తంగా ఈ సమాజంలో గుర్తింపు ఉన్న 'పెద్ద మనుషుల'వుతారు. అది సృష్టించిన వర్గ, లింగ అసమానతల వల్ల మరికొందరు దొంగలవుతారు, హంతకులవుతారు, పతితులవుతారు, భ్రష్టులవుతారు.

తన నేరాలను కప్పిపుచ్చుకోవడానికి అది నేరపరిరక్షకురాలిగా వేషం మార్చుకొని తాను తయారు చేసిన నేరస్తుల్లో కొందరిని-కొందరిని మాత్రమే-శిక్షిస్తుంది. బడా నేరస్తులను వదిలేస్తుంది, రక్షిస్తుంది. కొందరు నేరస్తులతోపాటు మరికొందరు అమాయకులపై కూడా నేరాలు మోపి శిక్షిస్తుంది. అట్లా ఇదొక ప్రజాస్వామిక వ్యవస్థ అనీ, ఇక్కడ నేరాలకు తావు లేదనీ, నేరం చేస్తే శిక్షలుంటాయని ప్రజలను భ్రమింపచేయడానికీ, అట్లా తన నేరాలను నిరాటంకంగా కొనసాగించడానికీ ప్రయత్నిస్తుంది. ఇట్లా భ్రమింపజేయడానికి అది నేరాల నమోదు, అరెస్టు, న్యాయస్థానం, నేర విచారణ, చట్టాలు, బెయిళ్లు, జైలు శిక్షలు వంటి బూటకపు ప్రక్రియలను నడుపుతుంది. కానీ నిజానికి ఎవరిని నేరస్తులుగా బోనెక్కించాలో, ఎవరికి శిక్షలు విధించాలో అది ముందస్తుగానే నిర్ణయించేసింది. అట్లా అది తనను కాపాడుకోవడానికి కొందర్ని బలిపశువులను చేస్తుంది.

ఈ దోపిడీవర్గ వ్యవస్థ స్వభావాన్ని అర్థం చేసుకొని దీన్ని తుదకంటా పెకిలించి నూతన ప్రజారాజ్య వ్యవస్థను నిర్మించడం కోసం దేశంలో దీర్ఘకాలంగా సాయుధ పోరాట ప్రక్రియలో ఒక తీవ్రమైన కృషి జరుగుతోంది. ఈ కృషిని నేరమని ఈ నేర వ్యవస్థ గగ్గోలు పెడుతోంది. ఈ కృషిలో పాల్గొంటున్న విప్లవకారులను నేరస్తులని ప్రకటిస్తోంది. తన ఉనికిని కాపాడుకోవడానికి, తన నేరాలను యధేచ్ఛగా కొనసాగించడానికి ఈ వ్యవస్థ పన్నిన కుట్ర ఇది. ఇదే కారణంతో నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాద వ్యవస్థ భగత్‌సింగ్ తదితరులను తీవ్రవాదులని ప్రకటిస్తే, సామ్రాజ్యవాదులకు ఊడిగం చేస్తున్న నేటి దోపిడీ వ్యవస్థ మావోయిస్టు తదితర విప్లవ పార్టీల కార్యకర్తలను తీవ్రవాదులని ప్రకటిస్తోంది. అది తయారు చేసిన బూటకపు చట్టాల ప్రకారం విప్లకారులు నేరస్తులే అనుకున్నా, విప్లవకారులను శిక్షించడానికి అది కనీసం ఆ బూటకపు చట్టాలనయినా అమలు చేయడం లేదు. తన చట్టాలను తానే తుంగలో తొక్కి, విప్లవకారుల తలలకు వెలలను నిర్ణయిస్తోంది, పట్టుకొని హత్య చేస్తోంది, కోవర్టులను తయారు చేసి వెన్నుపోట్లను నేర్పుతుంది. విప్లవకారులు మహిళలైన పక్షంలో అత్యాచారాలను చేసి మరీ హత్య చేస్తోంది. చంపడం సాధ్యం కానప్పుడు రోజుల తరబడి చిత్రహింసలు పెట్టి, జీవచ్ఛవాలుగా చేసి, లెక్కలేనన్ని కేసులుపెట్టి కోర్టు బోనులెక్కించి, జైలు కటకటాల్లోకి విసిరేస్తోంది. చంపడం, రోజుల తరబడి పోలీసు కస్టడీలో చిత్రహింసలు పెట్టడం, సంబంధంలేని కేసులు పెట్టడం, బెయిళ్లను నిరాకరించడం, ఏళ్ల తరబడి జైళ్లలో పెట్టడం... ఇవేవీ చట్టబద్ధం కావు. అయినప్పటికీ ఈ వ్యవస్థ నిస్సిగ్గుగా ఇటువంటి హేయమైన చర్యలకు పాల్పడుతూనే వుంది. విప్లవ కార్యకర్తలనే కాదు విప్లవాలను సమర్థిస్తున్న, విప్లవోద్యమంపై జరుగుతున్న రాజ్యహింసను ఖండిస్తున్న ప్రజాస్వామికవాదులపై కూడా చంపడంతోపాటు అన్ని రకాల రాజ్యహింసనూ ప్రయోగిస్తోంది.

### నరక కూపాలను తలదన్నే జైళ్లు

జైళ్లు సంస్కరణాలయాలనీ, ఖైదీల్లో పరివర్తనను తీసుకురావడానికి ఇవి కృషి చేస్తాయనీ వాళ్ల సంక్షేమాన్ని పట్టించుకుంటాయనీ ప్రభుత్వాలు, జైలు అధికారులూ చెప్పుకుంటారు. ఈ 'సంస్కరణాలయాలు' ఎంత గొప్పగా వున్నాయో ఒకసారి చూద్దాం. 1894లో బ్రిటీష్ పాలకులు తయారు చేసిన జైలు మాన్యువల్‌నే చిరుమార్పులతో ఇప్పటికీ అమలు

చేస్తున్నారు. ఒక వలసదేశాన్ని అణచిపెట్టడం కోసం సామ్రాజ్యవాదులు తయారు చేసిన మాన్యువల్‌నే ఒక 'స్వతంత్ర' దేశం అమలుచేయడం సిగ్గుచేటు. ఖైదీలకు ఎన్ని గ్రాముల తిండి, ఏరకమైన తిండి, ఎన్నిపూటలు ఇవ్వాలో, అలాగే సబ్బులు, బట్టలు వగైరాలు ఎన్ని ఇవ్వాలో ఈ మాన్యువల్‌లో ఆనాడు నిర్ణయించిన దాని ప్రకారమే ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ఈ మాన్యువల్లో నిర్ణయించిందే చాలా తక్కువ, అధికారుల అవినీతి వల్ల ఆ మాత్రం కూడా ఖైదీలకు చేరదు. నాటికీ, నేటికీ సామాజిక, ఆర్థిక రంగాలలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పులకు అనుగుణంగా మాన్యువల్‌ను మార్చలేదు. నాటి ధరలకు అనుగుణంగా వేసిన లెక్కలనే చిరు మార్పులతో నేటికీ అమలు చేస్తున్నారు. ఉదాహరణకు పండుగ రోజులలో ఖైదీలకు 100 గ్రాముల మిఠాయి, 50 గ్రాముల ఖారా వంటివి ఇవ్వడానికి మాన్యువల్‌లో 40 పైసలు కేటాయించారు. కొన్ని సంవత్సరాల క్రితం దాన్ని ఒక్క రూపాయికి పెంచారు. ఒక్క రూపాయితో 100 గ్రాముల మిఠాయి, 50 గ్రాముల ఖారా ఇవ్వడమనేది అసాధ్యం. ఇటువంటి అసంబద్ధ విషయాలు మాన్యువల్లో ఎన్నో వున్నాయి. ఫలితంగా ఖైదీలకు చాలీ చాలని తిండే దొరుకుతోంది. చాలా జైళ్లలో తాగడానికి శుభ్రమైన నీరు కూడా దొరకని పరిస్థితి. అన్ని జైళ్లలోను సామర్థ్యానికి మించి రెండు మూడు రెట్లు ఖైదీలను బ్యారక్‌లలో కుక్కుతున్నారు. ఈ పరిస్థితికి తోడు అపరిశుభ్రత మూలంగా ఈగలు, దోమలు పెరిగిపోయి ఖైదీల ఆరోగ్యం దెబ్బతింటోంది. వైద్యం చేయించడంలో జైలు అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 150-200 మంది ఖైదీలు మరణిస్తున్నారు. ఇక ఖైదీల మానసిక వికాసానికీ, విజ్ఞానానికీ తగిన కార్యకలాపాలు లేవు. సరైన లైబ్రరీలు లేవు. ఖైదీల సమాచార హక్కును నిరాకరిస్తూ వార్తా పత్రికలను కూడా సరిగా అందించడంలేదు. శిక్షలు పడిన ఖైదీలు చేస్తున్న పనులకు కనీస వేతనాన్ని ఇవ్వకుండా వాళ్ల శ్రమను దోచుకుంటున్నారు. నిజానికి ఇవన్నీ ఖైదీల హక్కులు, వారికి ఈ అవకాశాలన్నీ కల్పించాలి. ఖైదీలు నిర్బంధంలో వుండడమే శిక్షగానీ, జైలు పరిస్థితులు శిక్షలాగా ఉండకూడదని న్యాయ నిపుణులు పలుసార్లు నొక్కి చెప్పారు. ఇక ఖైదీల న్యాయపరమైన హక్కులు కూడా దారుణంగా హరించబడుతున్నాయి. వీరిని విచారణకు గాను కోర్టు వాయిదాలకు సరిగా తీసికెళ్లడంలేదు. బెయిల్, పెరోల్, ఫర్లో వంటివి మంజూరు చేయడం లేదు. ఫలితంగా ఖైదీలు ఏళ్లకేళ్లు జైళ్లలో మగ్గిపోతున్నారు.

నిజానికి జైళ్లకు పరివర్తనను తీసుకువచ్చే సంక్షేమాన్ని పట్టించుకునే స్వభావం ఉండే అవకాశమే లేదు. ప్రజల శ్రేయస్సును పట్టించుకోవడం దోపిడీ ప్రభుత్వాలకు స్వభావరీత్యానే ఉండదు. ప్రభుత్వ అణచివేత యంత్రాంగంలో భాగమైన జైళ్లకూ ఈ స్వభావం వుండదు. కనుక ఇవి పీడిత ప్రజలకు వ్యతిరేకంగానే వుంటాయి. అణచివేత ద్వారానే ఖైదీలను అదుపుచేయాలని చూస్తాయి. అంతేకాని సంస్కరణ, పరివర్తన అనే మాటలు జైలు నిఘంటువులో ఉండవు. నిజానికి జైళ్లు ఎవర్ని సంస్కరిస్తాయి? ఎవరిలో పరివర్తనను తీసుకువస్తాయి? జైళ్లలోని మెజారిటీ ఖైదీలు క్షణికోద్రేకంతోనో, తొందరపాటుతోనో, తెలిసీ తెలియకనో నేరాలు చేసినవాళ్లు. వీళ్లలో పరివర్తనను తీసుకురావాల్సిన బాధ్యత జైళ్లపైలేదు. ఆ నేరాలు చేసిన తర్వాత నుండే ఇటువంటి వారిలో పశ్చాత్తాపం మొదలవుతుంది. 30 శాతం ఖైదీలు ఏ నేరాలు చేయకుండానే తప్పుడు నేరాలు ఆరోపించబడి జైళ్లలోకి వస్తున్నారు. వీళ్లలో రావాల్సిన పరివర్తన ఏముంటుంది? 20 శాతం మంది మాత్రమే నేరాలకు అలవాటుపడినవారు. వీళ్లను దొంగలుగానో, హంతకులుగానో, తాగుబోతులుగానో, తిరుగుబోతులుగానో, రేపిస్టులుగానో మార్చుతున్నది ఈ వ్యవస్థనే. ఈ వ్యవస్థ కల్పించిన అసమానతలు ఆకలి, పేదరికం, ప్రభుత్వ ఆదాయ మార్గాలుగా రోజు రోజుకూ పెరుగుతున్న మద్యం దుకాణాలూ, వేశ్యా గృహాలు, స్త్రీల పట్ల సమాజంలో అమలవుతున్న పితృస్వామ్య భావజాలం వీళ్లను ఇలా తయారు చేస్తున్నాయి. వీళ్లలో పరివర్తన రావాలంటే ఈ వ్యవస్థనే మారాలి. ఇక విప్లవకారుల్లో ఇవి తెచ్చే పరివర్తన అంటే, దోపిడీ స్వభావాన్నీ, రాజ్యాంగ యంత్రపు పీడననూ, అధికారుల నిరంకుశత్వాన్నీ, అవినీతినీ, తోటి ఖైదీల విషాధ గాథలను ఇంకా లోతుగా అర్థం చేయించి వారి దృఢత్వాన్ని మరింత పెంచడమే.

## రాజకీయ ఖైదీల పరిస్థితి

***సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రాధాన్యత గల అంశాలలో ఎవరైతే నిస్వార్థంగా పీడిత ప్రజల పక్షాన అంటే అణచివేయబడుతున్న కులాలు, దోపిడీకి గురవుతున్న వర్గాల పక్షాన నిలిచి ఉద్యమాలు నిర్మిస్తారో వారికి, సైద్ధాంతిక నిబద్ధత వున్నట్లయితే వారిపై ప్రభుత్వం ఎటువంటి కేసులు పెట్టినప్పటికీ వారందరినీ రాజకీయ ఖైదీలు అనవచ్చు.***

ప్రస్తుతం దేశవ్యాప్తంగా పదకొండు మంది కేంద్ర కమిటీ సభ్యులు మొదలుకొని సాధారణ సభ్యుల వరకూ వందల సంఖ్యలో మావోవాది కార్యకర్తలు జైళ్లలో మగ్గుతున్నారు. జనశక్తి పార్టీకి చెందిన కొంతమంది కామ్రేడ్స్ కూడా జైళ్లలో మగ్గుతున్నారు. వీరెవ్వరినీ రాజకీయ ఖైదీలుగా గుర్తించడం లేదు. ఇక సాధారణ ఖైదీలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలతోపాటు మరికొన్ని అదనపు సమస్యలు కూడా రాజకీయ ఖైదీలు ఎదుర్కొంటున్నారు. నిజానికి జైళ్లలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జాతీయోద్యమ కాలం నుంచీ రాజకీయ ఖైదీలు పోరాడుతూనే వున్నారు. భగత్‌సింగ్-దత్తులు మూడు నెలలకు పైగా నిరాహారదీక్ష చేశారు.

ఆ తర్వాత కూడా ఈ పోరాట వారసత్వం కొనసాగుతూ వచ్చి 1994-95లలో ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ ఖైదీల చారిత్రక పోరాటంగా బద్దలయింది. ఈ పోరాటం ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఖైదీలూ, రాజకీయ ఖైదీలు పలు హక్కులను సాధించుకున్నారు. అయితే మావోయిస్టు పార్టీ ఆవిర్భవించి పాలకవర్గాల దృష్టిలో అది దేశ అంతర్గత భద్రతకు ఏకైక ముప్పుగా మారిన తర్వాత దేశవ్యాప్తంగా ఉద్యమంపై అణచివేతలో ఒక గుణాత్మకమైన మార్పు వచ్చింది. ఈ మార్పు సహజంగానే నక్సలైట్ ఖైదీలపైన కూడా ప్రతిఫలించింది. 1994-95 పోరాటం ద్వారా సాధించుకున్న హక్కులు మళ్లీ క్రమంగా హరించబడుతున్నాయి. జైలు అధికారులుగా చాలా క్రూరులను నియమిస్తున్నారు. ఫలితంగా రాజకీయ ఖైదీలు చాలా నిర్బంధాన్ని అనుభవిస్తున్నారు. జైళ్లలో వున్నవారిపై కొత్త కొత్త కేసులు పెడుతూ వేధిస్తున్నారు. మావోవాది నేత మల్లా రాజిరెడ్డిపై 21 కేసులున్నాయని డి.జి.పి. స్వయంగా మానవహక్కుల కమీషన్ ముందు రాసి ఇచ్చాడు. కానీ పది నెలల తర్వాత డజన్ల కొద్దీ కొత్త కేసులను పెట్టారు. జనశక్తి నేత అమర్‌పై కూడా ఈ విధంగానే కొత్త కేసులు బనాయించారు. వీరిద్దరూ తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడుతున్నప్పటికీ సరైన వైద్యం చేయించడంలేదు. అనేక మంది విప్లవకారులను జైలు గేటు వద్ద మళ్లీ మళ్లీ అరెస్టు చేస్తుండడంతో ఏళ్లకేళ్లు విచారణ ఖైదీలుగా మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. మరికొందరు కామ్రేడ్స్ యావత్ జీవిత శిక్షపడి జైళ్లలో మగ్గిపోతున్నారు. పీపుల్స్‌వార్ సానుభూతిపరులైన సముద్రాల మల్లేశం, శీలం రమేష్‌ల శిక్షాకాలం రిమిషన్‌తో 20 సంవత్సరాలు దాటిపోతున్నది. కామ్రేడ్ బాల గణేష్ శిక్షాకాలం రిమిషనతో 15 సంవత్సరాలు దాటిపోయింది. ఈయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అలాగే 60 సంవత్సరాల వయసుదాటిన రాచకట్ల శంకర్ చక్కెర వ్యాధితోపాటు మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఈయన శిక్షాకాలం 15 సంవత్సరాలు దాటినప్పటికీ విడుదల చేయడంలేదు.

ఆంధ్రప్రదేశ్‌లోనే కాక దేశవ్యాప్తంగానూ జైళ్లలో రాజకీయ ఖైదీలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కలకత్తాలోని ప్రెసిడెన్సీ జైలులో ఖైదీగా వున్న కామ్రేడ్ బరున్‌దాకు దాదాపు 70 సంవత్సరాల వయసు వుంటుంది. ఈయనకు తీవ్రమైన కంటి సమస్య వుంది. ఈ సమస్య వల్ల ఏ క్షణంలోనైనా అంధత్వం వచ్చే అవకాశం వుంది. దీనితోపాటు గుండె జబ్బు, ప్రోస్టేట్ గ్లాండ్స్ సమస్య, పైల్స్ సమస్య వున్నాయి. రాయ్‌పూర్ జైలులో వున్న కామ్రేడ్ నారాయణ సన్యాల్‌కు కూడా 70 సంవత్సరాల వయసే వుంటుంది. ఈయన కూడా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఒక సంవత్సరం పోరాడితే గానీ ఈయన చేయికి అవసరమైన ఆపరేషన్ చేయించలేదు. ఒకసారి బెయిల్‌పై విడుదలైన ఈ కామ్రేడ్‌ను జైలు గేటులోనే అరెస్టు చేసి మళ్లీ జైల్లో పెట్టారు.

మహిళా రాజకీయ ఖైదీలపట్ల కూడా జైలులో అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. బీహార్-ఝార్ఖండ్ మహిళా ఉద్యమ నాయకురాలైన కామ్రేడ్ షీలాదీదీని, ఆమె 50 సంవత్సరాల వయసును కూడా పట్టించుకోకుండా తీవ్ర చిత్రహింసలు పెట్టి రూర్కెలా జైలులో పెట్టారు. ఈమె ఆర్థరైటీస్ అనే ఎముకల జబ్బుతో బాధపడుతున్నది. భోపాల్‌లో అరెస్టయిన ఆయుధ తయారీ విభాగానికి చెందిన మహిళా కామ్రేడ్స్‌ను చాలా రోజుల వరకూ కాళ్లకు చేతులకూ సంకెళ్లు వేసి బంధించారు. ఇది చట్ట విరుద్ధమైన చర్య. అలాగే రాయ్‌పూర్ జైలులో కామ్రేడ్స్ మాలతి, గీతలను వంటరి ఖైదులో బంధించారు. ఇలా బంధించడాన్ని వ్యతిరేకించినందుకు వాళ్ల తలలను గోడలకేసి బాది హింసించారు. అమరవీరుల బంధుమిత్రుల కమిటీ సభ్యురాలు స్వరూపపై 35 కేసులు మోపి జైల్లో పెట్టారు.

ప్రజాస్వామికవాదులను కూడా జైళ్లలో పెట్టి హింసిస్తున్నారు. పి.యు.సి.ఎల్.కు అఖిల భారత ఉపాధ్యక్షులుగానూ, ఛత్తీస్‌గఢ్ యూనిట్‌కు కార్యదర్శిగానూ పని చేస్తున్న డాక్టర్ బినాయక్‌సేన్‌ను, జైల్లో కామ్రేడ్ నారాయణ సన్యాల్‌ను కల్సాడన్న నెపంతో అరెస్టు చేసి జైల్లో పెట్టారు. దండకారణ్యంలో జరుగుతున్న సల్వాజుడుం మారణహోమాన్ని ప్రశ్నించినందుకే డాక్టర్ బినాయక్‌సేన్‌పై ఈ రకమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. హ్యూమన్‌రైట్స్ అవార్డ్ గ్రహీత, ప్రజావైద్యుడూ అయిన బినాయక్‌సేన్ అరెస్ట్‌పై ప్రపంచవ్యాప్తంగా నిరసన వెల్లువెత్తింది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, బ్రిటన్ పార్లమెంట్ సభ్యులు, 27 మంది నోబుల్ బహుమతి గ్రహీతలు, పలువురు మేధావులు నిరసన వ్యక్తం చేశారు. ఈయన విడుదలను డిమాండ్ చేస్తూ దేశంలో పలు ఆందోళనలు జరిగాయి. అయినప్పటికీ ప్రభుత్వం నిస్సిగ్గుగా జైల్లోనే బంధించి వుంచింది. ఇదే విధంగా మహారాష్ట్రకు చెందిన ప్రశాంత్ రాహి అనే సీనియర్ జర్నలిస్టును డెహ్రాడూన్‌లో అరెస్ట్ చేసి వారం రోజులపాటు ఘోరంగా చిత్రహింసలు పెట్టి మావోయిస్టు కమాండర్ అని ఆరోపిస్తూ జైల్లో పెట్టారు. ప్రశాంత్ రాహి 17 సంవత్సరాలుగా ఉత్తరాఖండ్ ప్రజాపోరాటాల్లో పాల్గొంటూ హిమాచల్ టైమ్స్, స్టేట్స్‌మెన్ లాంటి పత్రికల్లో ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ రాస్తున్నారు. ఈయన అరెస్టును కూడా పలువురు ప్రజాస్వామికవాదులు ఖండించారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు.

## జీవిత ఖైదీల దురవస్థ

రాష్ట్ర వ్యాప్తంగానూ, దేశవ్యాప్తంగానూ అనేక మంది సాధారణ ఖైదీలూ, కొంతమంది రాజకీయ ఖైదీలూ యావత్ జీవిత ఖైదీలుగా కటకటాల నడుమ మగ్గిపోతున్నారు. జీవిత ఖైదుననుభవిస్తున్న సాధారణ ఖైదీల వేదన వర్ణనాతీతం. అంత సుదీర్ఘకాలం వీళ్ల జైలులో మగ్గిపోవడం వల్ల వీరి కుటుంబాలు విచ్ఛిన్నమైపోతున్నాయి. పితృస్వామ్య సమాజంలో భర్తే కుటుంబ ఆర్థిక భారాన్ని ఎక్కువగా మోస్తాడు. కనుక, ఇటువంటి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. భార్యా పిల్లల భవితవ్యం ప్రశార్థకమవుతున్నది. మగదిక్కు లేని కుటుంబాలు సామాజిక అణచివేతను కూడా ఎదుర్కొంటాయి. ఇంత సుదీర్ఘకాలం పాటు భర్త ఎడబాటు వల్ల వీరి భార్యలు ఆర్థిక, సామాజిక, లైంగిక సమస్యలను ఎదుర్కుంటున్నారు. తమ కుటుంబాలు ఎదుర్కునే పలు సమస్యలు జీవిత ఖైదీలకు తీవ్ర మానసిక వేదనను కల్గిస్తున్నాయి. ఫలితంగా కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

విశాఖ జైలులో ఉన్న ఒక ఖైదీకి ఇటీవల ఆయన భార్య రాసిన ఒక ఉత్తరాన్ని చూస్తే ఖైదీల కుటుంబాలు ఎంత దారుణమైన పరిస్థితులను ఎదుర్కుంటున్నాయో కళ్లకు కడుతుంది. **'పిల్లలతో కలిసి విశాఖ జైలుకు రమ్మని నీవు రాసిన ఉత్తరం అందింది. రావాలనే వుంది. కానీ ఎలా? ఇప్పటికే ఓ పూట తింటే ఓ పూట పస్తులుంటున్నాం. పిల్లల చదువులకు తడిసి మోపెడవుతున్నది. దీనికి తోడు పిల్లలకు ఎప్పుడూ అనారోగ్యమే. మందులు కొనడమే కష్టంగా వుంది. ఇక విశాఖ రావడానికి చార్జీల ఖర్చులు ఎలా సర్దుకునేది. పైగా నీకు డబ్బులు కావాలని కూడా రాశావు. ఉన్నది ఇక ఒకటే మార్గం. మానం అమ్ముకోవాలి. సరేనంటే తెలియజేయగలవు'** ఈ ఉత్తరం 'న్యాయ' వ్యవస్థకు ఓ చెంపదెబ్బ కావాలి. ఖైదీలు అప్పుడప్పుడు కుటుంబాలతో గడపడం కోసం వుద్దేశించిన పెరోల్, ఫర్లో వంటి న్యాయపర హక్కులను కాలరాచివేస్తున్నందున కుటుంబాలకూ, వీరికీ దూరం మరింత పెరుగుతోంది. ఇలా ఖైదీలను ఏళ్లకేళ్లు జైళ్లలో మగ్గబెట్టడం వల్ల నిజమైన పరివర్తన సాధ్యమవుతుందా? ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలను పోషించడానికి కుటుంబ సభ్యులు కూడా నేరస్తులుగా మారవల్సి వస్తుంది. సుదీర్ఘమైన జైలు జీవితం వల్ల, ఆరోగ్యాలు పాడయ్యి జీవిత ఖైదీలు ఎక్కువగా మరణిస్తున్నారు. కఠినమైన శిక్షలు విధించడం ద్వారా నేరాలను అదుపు చేయగలమనే విషయం శాస్త్రీయంగా ఎక్కడా నిరూపించబడలేదు. జైళ్లలోని పరిస్థితులను, ఖైదీల పరివర్తనను అధ్యయనం చేసిన జస్టిస్ ముల్లా, జస్టిస్ పాండురంగారావుల కమీషన్లు 'అయిదు సంవత్సరాల జైలు జీవితంలో ఖైదీలలో మార్పు రావడం సాధ్యమేననీ, అంతకన్నా ఎక్కువ కాలం జైలులో వుంటే సమాజం మీద వ్యతిరేకత ఏర్పడి సమాజానికి భారంగా, హానికరంగా మారవచ్చని' విశ్లేషిస్తూ అయిదు సంవత్సరాలు జైలులో గడిపిన జీవిత ఖైదీల విడుదల గురించి ఆలోచించాలని సూచించాయి. ఈ సూచనలను ప్రభుత్వాలు పట్టించుకున్న పాపానపోలేదు.

## ఆటవికమైన ఉరిశిక్షలు

కంటికి కన్ను పంటికి పన్ను అనే 'న్యాయ' సూత్రం చాలా ఆటవికమైనదని ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులు వ్యతిరేకిస్తున్నారు. ఫలితంగా ప్రపంచంలోని అనేక దేశాల్లో వురిశిక్షలను రద్దుచేశారు. కానీ అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని గొప్పలుపోయే భారతదేశంలో మాత్రం ఈ ఆటవిక న్యాయం కొనసాగుతూనే వుంది. బీహార్‌లోని గయా జిల్లాకు చెందిన కృష్ణమోచి, వీర్‌కున్వర్ పాశ్వాన్, ధర్మేందర్ సింగ్, నానే లాల్‌మోతిలకు బాబువా జిల్లాకు చెందిన శోభిత్ చామర్‌కు టాడా కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ శిక్షను 2002, ఏప్రిల్ 15న సుప్రీంకోర్టు ఖాయం చేసింది. బెంగాల్‌లోనూ ఇద్దరికి ఉరిశిక్ష వేశారు. బీహార్‌లో ఉరిశిక్షను విధించిన ఈ అయిదుగురిపై ఒక భూస్వామిని చంపిన నేరాన్ని మోపారు. వీరికి ఉరిశిక్ష విధించి కోర్టులు తమ భూస్వామ్య, దోపిడీ వర్గాల విధేయతను చాటుకున్నాయి.

## శిక్షలు-వర్గ స్వభావం

1894 నాటి జైలు మ్యానువల్‌ను అనుసరించి 1979లో రూపొందించిన ఎ.పి. జైల్ రూల్స్‌లో ఖైదీల ఆర్థిక, సామాజిక హోదాను బట్టి ఎ, బి, సి అనే శ్రేణులను రూపొందించారంటేనే జైళ్లలో ఎంత వర్గ వివక్ష అమలవుతుందో అర్థం చేసుకోవచ్చు. అంటే పేదవాళ్లు చిన్న చిన్న నేరాలు చేసినప్పటికీ జైళ్లో దుర్భరమైన జీవితాన్ని గడపాలి, కానీ ధనవంతులు ఎంత పెద్ద నేరాలు చేసినప్పటికీ జైళ్లో సౌకర్యవంతమైన జీవితాన్ని గడపొచ్చు. అంతేకాదు పేదవాళ్లు బెయిల్స్‌కు ష్యూరిటీలు కూడా కట్టలేక, కోర్టుల్లో న్యాయాన్ని కొనుక్కోలేక, కేసులు ఓడిపోయి, కఠినమైన శిక్షలకు గురవుతూ జైళ్లల్లో మగ్గిపోతున్నారు.

## ఉధృతమవుతోన్న జైలు పోరాటాలు

జైళ్లలోని దుర్భరమైన పరిస్థితులకు వ్యతిరేకంగా జైళ్లు మరోసారి పోరాట కేంద్రాలవుతున్నాయి. ఈసారి ఈ పోరాటం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కావడంలేదు. దేశవ్యాప్తంగా రాజకీయ ఖైదీలు వుద్యమబాట పడుతున్నారు. జీవిత ఖైదీల విడుదల, జైలు పరిస్థితుల మెరుగుదలను డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ జైళ్లలో 2008లో ఖైదీలు నిరాహారదీక్ష చేశారు. పలు ప్రజాసంఘాలు ఐక్యవేదికగా ఏర్పడి రాజకీయ ఆందోళనను చేపట్టాయి. అలాగే రాజకీయ ఖైదీలుగా

గుర్తించడంతో సహా 27 డిమాండ్ల పత్రాన్ని రూపొందించి ముఖ్యమంత్రికి ఇచ్చారు. 2008, ఏప్రిల్ 7 నుండి నాగ్‌పూర్ సెంట్రల్ జైల్లో 19 రోజులపాటు వివిధ డిమాండ్లతో సమ్మె చేశారు. ఛత్తీస్‌గఢ్-రాయ్‌పూర్ కేంద్ర కారాగారంలో ఖైదీలుగా వున్న కామ్రేడ్స్ మాలతి, మీనాలు ఏప్రిల్ 3న నిరాహారదీక్ష చేశారు. ఆగస్టు 24న కలెక్టర్ వచ్చినపుడు డిమాండ్ల పత్రాన్ని ఇచ్చారు. దానితో కక్షకట్టిన అధికారులు కామ్రేడ్ మీనాను కోర్టు వాయిదాకు వెళ్లి వచ్చాక ఆగస్టు 26న పట్టుకొని కొట్టారు. గొప్ప పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ మీన స్పృహ తప్పే వరకూ నినాదాలిస్తూనే వుంది. స్పృహ తప్పాక ఆమెను సెల్‌లో వేశారు. దీనికి నిరసనగా ఈ కామ్రేడ్స్ ఆగస్టు 27న ఆమరణ నిరహారదీక్ష ప్రారంభించారు. తెల్లవారి జైలు సూపరింటెండెంట్ వచ్చి సెల్‌లో వేయడాన్ని సమర్థిస్తూ మాట్లాడాడు. దానితో దీక్ష కొనసాగింది. సెప్టెంబర్ 4న డి.ఐ.జి. వచ్చి మాట్లాడాడు. అయినా ఫలితం లేకపోయింది. సెల్‌లో వేయడం తప్పని, అలా రూల్స్‌లో లేదని ఒప్పుకోవడంతో సెప్టెంబర్ 9న నిరాహారదీక్ష విరమించారు. అయితే ఇప్పటికీ జైలు అధికారులు ఈ కామ్రేడ్స్‌ను వేధిస్తున్నారు. రాష్ట్ర మానవహక్కుల కమీషన్ కూడా వీళ్లను తిట్టి జైలు అధికారులు చెప్పినట్లు వినమని 'హితవు' చెప్పి తన వర్గ స్వభావాన్ని చాటుకుంది. ఎ.పి.లో ప్రస్తుతం రాజకీయ ఖైదీలు చేస్తున్న అత్యధిక డిమాండ్లు గతంలో 94-95లలో పోరాడి సాధించుకున్నవే. అంటే రాజకీయ ఖైదీలూ, వారికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామిక శక్తులూ, ప్రజాసంఘాలు కల్సి పోరాడి సాధించుకున్న హక్కులకు ఏ దిక్కూ లేకుండా పోయిందని అర్థం. ప్రజాస్వామిక ఆకాంక్షలను పాలకవర్గాలు పట్టించుకున్న తీరు ఇది! రాజకీయ ఖైదీలు చేస్తున్న డిమాండ్లు రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ఛైర్మన్ సుభాషన్ రెడ్డి దృష్టికి వెళ్లాయి. ఆయన రాజకీయ ఖైదీలు ఎప్పుడో సాధించుకున్న ప్రత్యేక బ్యారక్-వంటగది వంటి విషయాలు ఎందుకు అమలుకావడంలేదో జైలు అధికారులను వివరణ కోరాడు. దానికి జైలు అధికారులు నక్సలైట్ ఖైదీలు అంటూ జైలు మాన్యువల్‌లో ఎక్కడా రాయలేదని అహంకారంతో జవాబిచ్చారు. వందేళ్ల క్రితం తయారు చేసిన జైలు మాన్యువల్‌ను అనుసరించి తయారుచేసిన ఎ.పి. జైల్ రూల్స్‌లో నక్సలైట్ ఖైదీలు అని లేకుంటే చేర్చుకోవాలిగానీ ఇక అదే ప్రామాణికం అన్నట్టు మాట్లాడారు. నిజానికి కాలం చెల్లిన జైల్ మాన్యువల్‌ను మార్చాలనేది కూడా రాజకీయ ఖైదీల డిమాండ్‌గా ఎప్పటినుండో వుంది. రాజకీయ ఖైదీలుగా గుర్తించడానికి కూడా ప్రభుత్వం నిరాకరిస్తోంది. ఒక స్పష్టమైన రాజకీయ లక్ష్యంతో విప్లవ పార్టీ నాయకత్వంలో సుదీర్ఘకాలంగా పోరాడుతున్న విప్లవకారులను రాజకీయ ఖైదీలుగా గుర్తించ నిరాకరించడం అవివేకం. ప్రజా రాజకీయాలనే విస్మరించడం ఇది.

## రాజకీయ ఖైదీల విడుదల కమిటీ ఏర్పాటు

జైళ్ల లోపల రాజకీయ ఖైదీలు చేస్తున్న పోరాటాలను ఒక దేశవ్యాప్త ప్రజాస్వామిక ఉద్యమంగా మలచడం కోసం రాజకీయ ఖైదీల విడుదల కమిటీ (సి.ఆర్.పి.పి.) ఏర్పడింది. ఇందులో కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు భాగస్వాములుగా ఉంటారు. రాజకీయ ఖైదీలు నేరస్తులు కారు కనుక వారిని వెంటనే విడుదల చేయాలనే డిమాండ్‌తో జైలు సమస్యల పరిష్కారం కోసం సి.ఆర్.పి.పి. ఉద్యమిస్తోంది. 2008 మార్చి 31 నుండి ఏప్రిల్ 1 వరకూ ఢిల్లీలో రెండు రోజులపాటు మహాసభ జరిపి కొన్ని తీర్మానాలనూ, 60 డిమాండ్లనూ రూపొందించింది. విస్తృతమైన ప్రజారాశుల మద్దతును కూడగట్టి ఉద్యమాన్ని దృఢంగా నడపవలసిన బాధ్యత దీని ముందుంది.

## ప్రజలపై సామూహిక హత్యాకాండ

తన దోపిడీని నిరాటంకంగా కొనసాగించడానికి రాజ్యం డీకేలో సల్వాజుడుం, బీహార్-ఝార్ఖండ్‌లో సేంద్ర, ఒడిస్సాలో శాంతిసేన పేరుతో సామూహిక హత్యాకాండకు పాల్పడుతోంది. ముఖ్యంగా డీకేలో ఉద్యమ అణచివేతలో భాగంగా ఉద్యమానికి పునాది అయిన ప్రజలను ఊచకోత కోస్తూ జాతి హననానికే తెగబడింది. బస్తర్ ప్రాంతాన్ని సామ్రాజ్యవాదులకు దోచిపెట్టడం కోసం, వారి కనుసన్నలతో 2006 జూన్‌లో మొదలైన జుడుం ఇప్పటికి 700 మందికి పైగా ప్రజల ప్రాణాలను హరించింది. వందల మంది మహిళలపై అత్యాచారాలు చేసింది. 500కు పైగా గ్రామాలను తగులబెట్టి బూడిద కుప్పలుగా మార్చింది. 2008 ఫిబ్రవరిలో పశ్చిమ బస్తర్‌లోని పుల్లుం గ్రామంపై జుడుం మూక దాడి చేసి గ్రామస్తులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపితే 10 మంది గ్రామస్తులు చనిపోయారు. 2009, జనవరి 8న దక్షిణ బస్తర్‌లోని సింగారం గ్రామంపై దాడి చేసి 18 మందిని విచక్షణా రహితంగా కాల్చి చంపారు. జుడుం పాల్పడుతున్న సామూహిక హత్యాకాండకు ఈ రెండు ఘటనలు చిన్న ఉదాహరణలు మాత్రమే. ఇటువంటి మరెన్నో ఘటనల నడుమ ఇక్కడి ఆదివాసీ ప్రజలు తల్లడిల్లిపోతూ అనుక్షణం అభద్రతతో బతుకులీడ్చుతున్నారు. ఈ సామూహిక హత్యాకాండను దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలి. వీటికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం వుంది.


*(మిగితాది 33వ పేజీలో...)*

సంస్మరణ

# కామ్రేడ్స్ భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు అమర్ రహే!



కామ్రేడ్ సుఖదేవ్



కామ్రేడ్ భగత్‌సింగ్



కామ్రేడ్ రాజ్‌గురు

మార్చి 23, భారత విప్లవ వీరులు కామ్రేడ్స్ భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల అమరత్వపు రోజు. దేశ స్వాతంత్ర్యం కొరకు ఈ ముగ్గురు వీరులు ప్రాణత్యాగం చేసిన రోజు.

భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురుల గురించి కొత్తగా పరిచయం చేయవల్సిన అవసరం లేదు. వాళ్ల నమ్మిన రాజకీయ విశ్వాసాలు, నడిచిన విప్లవ మార్గం, చూపిన తెగువ, చేసిన త్యాగంతో భారత పీడిత ప్రజలకు చిరస్మరణీయులయ్యారు. దోపిడీ వర్గాలకు మాత్రం కంట్లో నలుసులయ్యారు.

బ్రిటీష్ సామ్రాజ్యవాదుల క్రూరపాలన విధించిన దాస్య శృంఖలాలను చేధించడానికి దేశంలో ఉద్యమ జ్వాలలు చెలరేగినయి. మొదటి నుండి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పలు పోరాటాలు చెలరేగినప్పటికీ ఒక స్పష్టమైన స్వాతంత్ర్య కాంక్షతో ప్రభంజనలా ఈ పోరాటం ముందుకొచ్చింది 1857లో. 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామాన్ని బ్రిటీష్ సామ్రాజ్యవాదులు క్రూరమైన దమనకాండతో, కుట్రలతో, కుహకాలతో అణచివేసినప్పటికీ ప్రజల్లో ఆ పోరాటం రగిలించిన స్వాతంత్ర్య కాంక్షను ఆర్పలేకపోయారు. క్రమంగా పోరాటాలు మళ్లీ ఉధృతమయ్యాయి. ఈ పోరాటాల ఉధృతిని తగ్గించడానికీ, బ్రిటీష్ పాలకులకు ఏమాత్రం ఇబ్బంది కల్గించని మార్గంలో ఈ పోరాటాలను నడిపించడానికి గాంధీ అహింసా మార్గంతో ముందుకు వచ్చాడు. బ్రిటీష్ వాళ్లే ముందుకు తెచ్చారు - తమకు రక్షణ వాహికగా. అయితే గాంధీ ఎంతో కాలం ప్రజల్ని భ్రమల్లో ఉంచలేకపోయాడు. మంత్రాలకు చింతకాయలు రాలవనీ, హింసకు సమాధానం ప్రతిహింసేననీ, విప్లవమే దేశ ప్రజల ముందున్న ఏకైక మార్గమనే గ్రహింపు మొదలైంది. ఈ గ్రహింపే 'హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' వంటి సంస్థ ఏర్పాటుకు దారితీసింది. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుఖదేవ్, రాజగురు, భగవతీచరణ్, దుర్గాభాభీ, సుశీలాదీదీ వంటి వారిని ఏకం చేసి చారిత్రక రంగం మీదికి తీసుకువచ్చింది. 'హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్' 1928లో 'హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్'గా పేరు మార్చుకుంది. ఈ పేరును మార్చడంలో భగత్‌సింగ్ కీలక పాత్ర వహించాడు. దీనికి కారణం ఆనాటికి తను మార్క్సిజం వైపు ఆకర్షితుడు కావడమే. ఆనాటి నుండి సోషలిజం స్థాపనే ఈ సంస్థ లక్ష్యంగా మారింది. అంటే బ్రిటీష్ వాళ్లను తరమడం మాత్రమే వారి లక్ష్యం కాదు. బ్రిటీష్ వాళ్లను తరిమేసిన తర్వాత దేశంలో సోషలిజాన్ని స్థాపించాలన్నది వారి లక్ష్యం.

లాలా లజపతిరాయ్ హత్యకు ప్రతీకారంగా 1928 డిసెంబర్ 17న సాండర్స్ అనే పోలీసు అధికారిని చంపి ఈ సంస్థ సంచలనం సృష్టించింది. గాంధీ మార్గానికి సమాంతరంగా ఈ దేశ ప్రజల ముందు మరో నూతన మార్గాన్ని వుంచింది. క్రమంగా భగత్‌సింగ్, ఆజాద్, సుఖదేవ్ తదితరులు విప్లవనాయకులుగా దేశవ్యాప్తంగా ప్రసిద్ధిని పొందారు. దేశ యువతకు మార్గదర్శకులయ్యారు. బ్రిటీష్

సామ్రాజ్యవాదులకు కంట్లో నలుసులయ్యారు. 1929 ఏప్రిల్ 8న అసెంబ్లీ (నాటి పార్లమెంటులో) భగత్‌సింగ్, బటుకేశ్వర దత్తులు బాంబులు విసిరి బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని సాయుధంగానే కూల్చాలనే స్పష్టమైన లక్ష్యాన్ని ప్రకటించారు. ఆ తర్వాత వారు పంచిన కరపత్రంలో "ఒక మనిషిని మరో మనిషి పీడించే స్థితికి చరమగీతం పాడాలంటే విప్లవం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది" అని ప్రకటించారు.

అసెంబ్లీలో బాంబు వేసినందుకుగాను బ్రిటీష్ ప్రభుత్వం భగత్‌సింగ్, దత్తులను అరెస్టు చేసింది. బ్రిటీష్ ప్రభుత్వాన్నీ, న్యాయస్థానాలను భగత్‌సింగ్ తదితరులు ఏనాడూ గుర్తించలేదు కనుక కోర్టులో వారు ఎటువంటి ప్రతివాదనలూ దాఖలు చేయలేదు. అయితే కోర్టులో కొన్ని ప్రకటనలు చేయడం ద్వారా వారు విప్లవ రాజకీయాలను విశేషంగా ప్రచారం చేశారు. భగత్‌సింగ్ తన సుదీర్ఘ వాంగ్మూలంలో "విప్లవం అంటే బాంబులూ, పిస్తోళ్ల సంస్కృతి కానే కాదు, అన్యాయం మీద ఆధారపడి వున్న వర్తమాన సామాజిక వ్యవస్థ మార్పు చెందాలన్నదే విప్లవం వల్ల మేం ఆశిస్తున్నది" అన్నాడు. అలాగే "స్వాతంత్ర్యానికి అర్థం తెల్లవారి చేతుల్లోని అధికారం నల్లవాళ్ల చేతుల్లోకి మారడం కాదు. అప్పుడది అధికార మార్పిడి అవుతుంది. సిసలైన స్వాతంత్ర్యం-తిండిగింజల్ని పండించే రైతు ఆకలితో అలమటిస్తూ నిద్రపోనప్పుడు, చేనేత కార్మికుడి ఒంటిమీద నూలు పోగు లేకుండా నగ్నంగా ఉండనప్పుడు, తాపీ మేస్త్రీ కొంపాగోడు లేకుండా ఉండనప్పుడు వచ్చినట్టు" అని చెప్పాడు. బాంబు విసిరిన కేసులో యావజ్జీవ శిక్ష వేసి అండమాన్‌కు పంపాలని నిర్ణయించారు. కానీ కాకోరీ దోపిడీ కేసులో సుఖదేవ్‌తో పాటు వీరికి కూడా సంబంధం ఉందని నేరారోపణ చేసి, నామమాత్రపు విచారణ చేసి భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురులకు ఉరిశిక్ష విధించారు.

ఈ ఉరిశిక్షను దేశం యావత్తు గర్హించింది. ఉరిని రద్దు చేయాలని బ్రిటీష్ ప్రభుత్వానికి పది లక్షల టెలిగ్రాంలు వెళ్లాయి. ఈ టెలిగ్రాంలు పంపిన వారిలో బ్రిటన్ పార్లమెంట్ సభ్యులు కూడా వున్నారు.

ఉరిశిక్షను రద్దు చేయమని బ్రిటీష్ వైశ్రాయ్‌ని కోరాలని గాంధీపై తీవ్రమైన వత్తిడి వచ్చింది. కానీ సామ్రాజ్యవాద తొత్తు అయిన గాంధీ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రవర్తించాడు. 1931 మార్చి 24న వీరిని ఉరితీయాలని మొదట కోర్టు నిర్ణయించింది. కానీ వురితీసే రోజున దేశవ్యాప్తంగా వెల్లువెత్తె నిరసనను తట్టుకోవడం కష్టమనే ఉద్దేశ్యంతో ఒక రోజు ముందుగానే 1931 మార్చి 23న ఈ విప్లవ వీరులను రహస్యంగా ఉరితీసారు. 'సరే, మిత్రులారా వెళ్తున్నాం' అని జైలులోని తమ సహచరులకు వీడ్కోలు చెప్పి, ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ ధీరోదాత్తంగా వురికొయ్యను సమీపించారీ యువ కిశోరాలు. ఉరితీసే ముందు 'మేము తృప్తిగా నినాదాలు ఇచ్చుకోవడానికి అవకాశం ఇవ్వమ'ని అడిగి 'విప్లవం వర్థిల్లాలి', 'సామ్రాజ్యవాదం నశించాలి' అని నినదిస్తూ ఉరికంబాన్ని ఎక్కారు. ఉరికొయ్య పడ్డ శబ్దం వినిపించగానే జైలంతా 'ఇంక్విలాబ్ జిందాబాద్', 'భగత్‌సింగ్ జిందాబాద్', 'సుఖదేవ్ జిందాబాద్', 'రాజగురు జిందాబాద్' అనే నినాదాలతో మారుమోగిపోయింది.

నేటికీ ఆ నినాదాలు పీడిత ప్రజల గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే వున్నాయి. వీళ్ల త్యాగం ఇప్పటికీ విప్లవకారులకు శిరోధార్యమే. బ్రిటీష్ వాళ్లు వెళ్లిపోయినప్పటికీ వచ్చింది స్వాతంత్ర్యం కాదని, పలు సామ్రాజ్యవాద దేశాల గుప్పిట్లో దేశం ఉక్కిరి బిక్కిరవుతోందనీ, కనుక నిజమైన స్వాతంత్ర్యం కోసం వాళ్ల ఆశయ సాధనలో విప్లవ పోరాటం కొనసాగుతోంది.

ప్రజల్లో భగత్‌సింగ్ తదితరులపట్ల ఉన్న అభిమానాన్ని తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో సామ్రాజ్యవాద బంట్లయిన బూర్జువా, మతోన్మాద, రివిజనిస్టు పార్టీలు నిస్సిగ్గుగా 'భగత్‌సింగ్ వారసులం' అని చెప్పుకుంటున్నాయి.

వీటి అవకాశవాదాన్ని తిప్పికొడుతూ ఈ విప్లవ వీరుల వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలని విప్లవ ప్రజానీకానికి 'క్రాంతి' పిలుపునిస్తోంది. ★

---

*(...31వ పేజీ తరువాయి)*

## ఆందోళనకు పిలుపు

రాజకీయ ఖైదీల విడుదలతోపాటు, జైలు పరిస్థితుల్లో మార్పులను డిమాండ్ చేస్తూ, ప్రజలపై పాలకవర్గాలు చేస్తోన్న సల్వాజుడుం వంటి సామూహిక దాడులను ఖండిస్తూ మే 15 నుండి వారం రోజులపాటు ఆందోళనలు చేపట్టాలని సి.పి.ఐ.(మావోవాది) నిర్ణయించింది. ఇందులో భాగంగా మే 20, 21 తేదీలలో ఎ.పి., ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో బంద్‌ను పాటించాలని నిర్ణయించింది. ఈ ఆందోళనలను ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు, సభలతో పాటు పలు మిలిటెంట్ రూపాల్లో చేపట్టాలనీ, వీటిల్లో విస్తృతంగా భాగస్వాములు కావాలనీ ప్రజలకూ, ప్రజాస్వామికవాదులకూ, పార్టీ శ్రేణులకూ పిలుపునిచ్చింది. ఈ అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలనీ, రాజ్యహింసను ఎలుగెత్తి చాటాలనీ ఖైదీల కుటుంబ సభ్యులకూ, బంధుమిత్రులకూ, సల్వాజుడుం బాధితులకూ పిలుపునిచ్చింది. ★

# అమరులకు వినమ్ర నివాళి

## కామ్రేడ్ కాసబోయిన రవి (సాగర్)

వరంగల్ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబంలో కామ్రేడ్ సాగర్ జన్మించాడు. తల్లిదండ్రులు పెట్టుకున్న పేరు రవి. పుట్టి పెరిగిన వూరిలోనే కామ్రేడ్ రవి 10వ తరగతి వరకు చదువుకున్నాడు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో పైచదువులు చదువుకోలేకపోయాడు.

కామ్రేడ్ రవి ఇంటికి పెద్దకొడుకు కావడంతో కుటుంబ బాధ్యతలు తనపై పడ్డాయి. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడం కోసం మిఠాయిల దుకాణంలో పనికి కుదిరాడు. అప్పుడప్పుడు వ్యవసాయ పనులకు కూడా వెళ్లేవాడు. చిన్న వయసులోనే పార్టీకి పరిచయమయి, సంఘంలో చేరాడు. పార్టీ అప్పగించిన పనిని క్రమశిక్షణతో చేసేవాడు. పోస్టర్లు వేయడం, రాజకీయ ప్రచారం చేయడంలో చురుగ్గా పాల్గొనేవాడు. పెత్తందార్లకు వ్యతిరేకంగా యువతను కూడగట్టేవాడు. వాళ్లను సంఘంలో చేర్పించడానికీ, పార్టీలోకి భర్తీ చేయడానికి కామ్రేడ్ రవి కృషి చేశాడు. మిఠాయి దుకాణంలో పని చేస్తున్న క్రమంలోనే అపెండిసైటిస్ వ్యాధికి గురయ్యాడు. అనారోగ్యంగా వున్నా గానీ పనికి వెళ్లేవాడు. ఆపరేషన్ చేయించుకొని 2003లో పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు.

మొదట నర్సంపేట దళ సభ్యుడిగా ప్రజలకు సాగర్ పేరుతో పరిచయమయ్యాడు. 2005లో నర్సంపేట ఏరియా కమిటీ సభ్యుడై ఎన్.జి.ఎస్. కమాండర్‌గా కొంత కాలం పని చేశాడు. మిలటరీపరంగా చాలా చురుగ్గా వుండే కామ్రేడ్ సాగర్‌ను జిల్లా కమిటీ 2006లో యాక్షన్ టీంలో నియమించింది. మానుకోట పట్టణంలో సెల్‌టవర్ పేల్చివేతలో ప్రముఖ పాత్ర వహించాడు. చాలాసార్లు శత్రువుకు చిక్కి, చాకచక్యంగా తప్పించుకున్నాడు. ఖమ్మం జిల్లా కామేపల్లి రోడ్డుపై మైన్ అమర్చిన తర్వాత సాధారణ దుస్తుల్లో వెళ్లి చెక్ చేస్తున్న కామ్రేడ్ సాగర్‌కు పోలీసులు తారసపడినాగానీ ఎటువంటి గందరగోళానికి గురికాకుండా అదే వూరివాడినని చెప్పి పోలీసులను నమ్మించాడు.

2008 నుండి అమరుడయ్యేనాటి వరకూ కొత్తగూడెం - నర్సంపేట ఏరియాలో పని చేశాడు. ప్రజలతో సంబంధాలను పటిష్టపరుచుకుంటూ, ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నాడు. కొద్దికాలం పాటు కొరియర్‌గా కూడా పని చేశాడు.

కామ్రేడ్ సాగర్ 2005లో పెళ్లి చేసుకున్నాడు. కొంత కాలానికి ఆమె అనారోగ్య కారణాల వల్ల ఇంటికి వెళ్లిపోయింది. ఒక బిడ్డ కూడా పుట్టింది. జీవిత సహచరిని తిరిగి ఉద్యమంలోకి తీసుకురావడానికి చాలా ప్రయత్నాలు చేశాడు.

ఆర్గనైజేషనల్‌గా, మిలటరీపరంగా చురుగ్గా వుండే కామ్రేడ్ సాగర్ ప్రజలతో ఎంతో మర్యాదగా వుండేవాడు. వాళ్ల ఆదరాభిమానాలను చూరగొన్నాడు. క్యాడర్‌తో ఆప్యాయంగానూ వుండేవాడు. ఇతరుల మనస్సును నొప్పించని తత్వం కామ్రేడ్ సాగర్‌ది. మహిళల ఆరోగ్యంపట్ల చాలా శ్రద్ధ కనబరిచేవాడు. వాళ్లు నాయకత్వంలోకి రావాలని తపనపడేవాడు. ఏ పనిలోనైనా పట్టుదలతో, క్రమశిక్షణతో చురుగ్గా పని చేసేవాడు.

2009, జనవరి 28న కొత్తగూడెం-నర్సంపేట ఏరియా పరిధిలోని పోసాపురం గ్రామంలోకి సాధారణ దుస్తులతో వెళ్లిన కామ్రేడ్ సాగర్‌ను పోలీసులు చుట్టుముట్టి వెంటాడి పట్టుకున్నారు. ప్రజలు చూస్తుండగానే అడవిలోకి తీసుకెళ్లారు. అడవిలో అర్ధరాత్రి వరకూ చిత్రహింసలు పెట్టినా, పార్టీ రహస్యాలను బహిర్గతపర్చలేదు. అతని నుండి ఏ సమాచారాన్నీ రాబట్టలేని పోలీసులు ఆ రాత్రే దారుణంగా కాల్చి చంపారు. కామ్రేడ్ సాగర్ అమరత్వం ఎన్.టి. ఉద్యమానికి తీరని నష్టం.

ఉద్యమంపట్ల విశ్వాసం, దృఢదీక్ష, పట్టుదల, చురుకుదనం కామ్రేడ్ సాగర్ నుండి మనం నేర్చుకోవాలి. అతని ఆశయాలనూ పూరించుదామని శపథం చేద్దాం.

### క్షమాపణలు

జనవరి–ఫిబ్రవరి 2009 సంచికలో 2009, జనవరి 15న పోలీసులు చేసిన బూటకపు ఎన్‌కౌంటర్లో కామ్రేడ్ అశోక్ అమరుడయ్యాడని పేర్కొంటూ తన జీవిత చరిత్రను కూడా ప్రచురించాం. కానీ కామ్రేడ్ అశోక్ క్షేమంగానే వున్నాడు. జనవరి 15 నాటి బూటకపు ఎన్‌కౌంటర్లో అమరుడైనది కామ్రేడ్ సంజీవ్. కా. సంజీవ్ అమరత్వానికి వినమ్రంగా జోహార్లర్పిద్దాం. సమాచార లోపం వలన జరిగిన పొరపాటుకు చింతిస్తున్నాం.

## కామ్రేడ్ తుర్సం సంపత్ (అరవింద్)

కామ్రేడ్ తుర్సం సంపత్ (అరవింద్)(25)ది వరంగల్ జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపెల్లి గ్రామం. నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు.

కామ్రేడ్ అరవింద్‌కు చిన్ననాడే పార్టీతో పరిచయం ఏర్పడింది. పస్రాలో చదువుకుంటున్నప్పుడు ఆర్.ఎస్.యు.లో పని చేయడం ప్రారంభించాడు. అందులో చురుగ్గా పాల్గొంటూ అనేక మంది విద్యార్థులను కూడగట్టాడు.

2004 చర్చల సమయంలో పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. ఆ తర్వాత ఎస్.జడ్.సి.ఎం.కు గార్డుగా బాధ్యతలు స్వీకరించాడు. ఎంతో క్రమశిక్షణతో వుండేవాడు. సమయాన్ని వృధా చేయకుండా సాహిత్యాన్ని చదివేవాడు. గార్డుగా వుంటూనే ప్రజలతో సత్సంబంధాలను ఏర్పర్చుకొని వారి అభిమానాన్ని చూరగొన్నాడు. నిత్య నిర్బంధంలో నాయకత్వాన్ని రక్షించుకోవాలనే గట్టి పట్టుదలతో వుండేవాడు.

2007 అక్టోబర్‌లో గార్డు బాధ్యతల నుండి రిలీవ్ అయి ఏటూరునాగారం-మహదేవ్‌పూర్ ఏరియా దళంలో సభ్యునిగా చేరాడు. దళానికి కొరియర్‌గా వుంటూ ఓపికతో పనులను చేసుకొని వచ్చేవాడు. కా. అరవింద్‌కు ఏ పని అప్పగించినా చేస్తాడని దళానికీ, బాధ్యులకు గట్టి విశ్వాసం వుండేది. అందరితో గలగలా మాట్లాడేవాడు ఏనాడు తన మొఖంలో కోపం కనబడేదికాదు.

2009 జనవరిలో జరిగిన కె.కె.డబ్ల్యు. డీసీ సమావేశంలో కామ్రేడ్ అరవింద్‌ను ఏరియా కమిటీ సభ్యునిగా ప్రమోట్ చేసి ఏటూరునాగారం-మహదేవ్‌పూర్ ఏరియా కమిటీలోకి తీసుకున్నారు. డివిజన్‌లో ఒకవైపు తీవ్ర శత్రు నిర్బంధం పెరగడం, ఎన్‌కౌంటర్లలో సహచర కామ్రేడ్స్ అమరులవడం, మరోవైపు లొంగిపోవడం జరుగుతున్నా కామ్రేడ్ అరవింద్ మాత్రం పార్టీలో దృఢంగా నిలబడ్డాడు. మిలటరీపరంగా చురుగ్గా వుండేవాడు. రోజూ వ్యాయామం చేస్తూ ఇతరులకు నేర్పించేవాడు. తెలియని విషయాలను అడిగి తెలుసుకునేవాడు. శత్రువుపట్ల తీవ్రమైన వర్గకసిని ప్రదర్శించేవాడు.

ఏసీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించిన కామ్రేడ్ అరవింద్ ప్రతిఘటనలో భాగంగా కొన్ని ముఖ్యమైన పనుల కోసం ఒక టీంను తీసుకొని వెళ్లాడు. జనవరి 28న తిరిగి వస్తున్న క్రమంలో సల్వాకా-వీరాపూర్ మధ్యలో విద్యుత్ ఘాతానికి గురయి అమరుడయ్యాడు.

దెబ్బతిన్న ఎన్.టి. ఉద్యమాన్ని పునర్ నిర్మించడం కోసం దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్న కామ్రేడ్ అరవింద్ అమరత్వం కె.కె.డబ్ల్యు. ఉద్యమానికి తీవ్రమైన నష్టం.

కామ్రేడ్ అరవింద్‌లోని చురుకుదనం, దృఢదీక్ష మనందరికీ ఆదర్శం. ★

---

*(...18వ పేజీ తరువాయి)*

వున్నాయి. [హెర్ష్ సీమోర్.ఎమ్, 'శాంసన్ అభిరుచి: ఇజ్రాయెల్ అణ్వాయుధ అభిరుచి: ఇజ్రాయెల్ అణ్వాయుధాగార అమెరికా విధానం,' రాండం హౌస్, న్యూయార్క్ 1991]

ఇజ్రాయెల్, అమెరికా సామ్రాజ్యవాదం రెండూ హమాస్-ఫతాల మధ్య వైరుధ్యాన్ని ఉపయోగించుకోవాలనుకుంటున్నాయి. 2007 జూన్ 14న హమాస్ సైన్యం దహలాన్ ఉపకరణాన్ని కూడా తొలగించేసి, గాజా అంతర్గత భద్రతను చేతిలోకి తీసుకుంది. గ్రూపుల మధ్య జరుగుతున్న ఘర్షణలపై గట్టిగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వైరుధ్యాలను ఆయుధాల ద్వారానే పరిష్కరించుకోవాలని మాట్లాడిన హమాస్ మాటను వివిధ పాలస్తీనా సంస్థలు నిర్దాక్షిణ్యంగా ఖండించాయి. హమాస్ చేసిన వ్యూహాత్మక తప్పిదాన్ని ఉపయోగించుకుని, అబ్బాస్ దేశవ్యాప్త అత్యవసర పరిస్థితిని ప్రకటించాడు. ఐక్య ప్రభుత్వాన్ని రద్దుచేసి, అమెరికా, ఇజ్రాయెల్‌లను సంతృప్తి పరచడానికి, అమెరికా అనుకూలుడైన సలాం ఫయద్‌తో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. ఆవిధంగా, హమాస్ ఆధీనంలోని గాజా, పాలస్తీనా అథారిటీ అధీనంలోని పశ్చిమ తీరాల మధ్యనున్న రాజకీయవేర్పాటు పాలస్తీనీయులను మరింతగా చిన్నాభిన్నం చేస్తున్నది. అందువల్ల ఇజ్రాయెల్ వ్యతిరేక, అమెరికా వ్యతిరేక నిజమైన శక్తులన్నింటిని ఐక్యం చేసి, యూదు దురహంకార ప్రభుత్వంపై దాడులు ప్రారంభించే, మధ్య ఆసియా వ్యవహారాల్లో అమెరికా అనవసర జోక్యాలన్నింటినీ అడ్డుకొనే సమగ్ర వ్యూహం ఇప్పుడెంతైనా అవసరం. ★

**అనన్య త్యాగాలు, అవిశ్రాంత కృషితో అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం**

# పోరాటాలు - సభలు - ప్రతిఘటన

ఏ.ఒ.బి

## విశాఖ డివిజన్

### జూలై 28, అమరుల సంస్మరణా వారం సందర్భంగా...

### బలిమెల విజయస్ఫూర్తితో అమరుల స్మృతి చిహ్నంగా వెలిసిన స్థూపాలు

పి.ఎల్.జి.ఎ. బలగాలు సాహసోపేతంగా చేసిన బలిమెల ఘటన దేశ పీడిత ప్రజలకు ఎంతో ఉత్తేజాన్ని, ఆనందాన్ని పంచిపెట్టింది. కుట్రలతో, మోసపూరితంగా ఉద్యమాల్ని అణచివేస్తూ వరుస విజయాలతో 'మావోయిస్టు రహిత' రాష్ట్రంగా చేస్తామని ప్రగల్భాలు పలికిన నిరంకుశ పోలీసు అధికారుల గోబెల్స్ ప్రచారం బట్టబయలైంది.

మన్నెంలో రెండు సంవత్సరాలుగా ఏరియా డామినేషన్ పేరుతో క్రూరాతి క్రూరంగా ప్రజలపై, దళాలపై పాశవిక దాడులు నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమానికి ఎంతో నష్టం చేకూర్చింది. వాకపల్లి, కన్నవరం, అమిడేలు ఘటనలతో ప్రజల్ని భయపెట్టి తనకు కనకవర్షం కురిపించే బహుళజాతి సంస్థలకు ప్రజల జీవితాల్ని, భూముల్ని ధారాదత్తం చేయబూనుకుంది. బాక్సైట్ తవ్వకాలతో వేలాది కుటుంబాల్ని నిర్వాసితుల్ని చేయడానికి తన కిరాయి సైన్యంతో తీవ్ర నిర్బంధాన్ని కొనసాగించింది. ఈ నిర్బంధాన్ని ఓడించడానికి వేసిన పథకం బలిమెల వద్ద విజయవంతమైంది. ఈ విజయంతో ప్రజలు ఉవ్వెత్తున కదిలారు.

2008 జూలై అమరుల సంస్మరణ వారాన్ని ఘనంగా నిర్వహించాలని విప్లవోత్సాహంతో కదిలారు. వాకపల్లి ఘటన నేపథ్యంలో అమరులైన అమిడేలు వీరుల త్యాగాలను, బాక్సైట్ వుద్యమ నేపథ్యంగా అమరులైన గునికిరాయి అమరుల త్యాగాల్ని గుర్తు చేసుకున్నారు. ఎక్కడికక్కడ సిమెంట్ స్థూపాల్ని, మట్టి స్థూపాల్ని నిర్మించ పూనుకున్నారు. భారీ వర్షాలు, శత్రువు అరెస్టులు, నిర్బంధం ఏవీ ప్రజలను అడ్డుకోలేకపోయాయి. చాలా ధైర్యంగా, సెంట్రీలు ఏర్పర్చుకొని, సమిష్టి శ్రమతో శత్రు దుర్గాలకు సమీపంలోనే వీటిని నిర్మించారు.

కోరుకొండ, పెదబయలు ఉద్యమ ప్రాంతంలోని పోరాట గ్రామాలన్నింటిలో ఈ స్థూపాల కార్యక్రమం ఒక క్యాంపెయిన్‌లా సాగింది. జి.మాడుగుల మండలం నుండి బొయితెలి వచ్చే రోడ్డుపై నూర్మతి, వాకపల్లి ఘాటి, పుల్సుమామిడి, మద్దిగరువు గ్రామాల ప్రధాన రహదార్లపై పట్టపగలే స్థూపాలు నిర్మించారు. వందలాది మంది స్త్రీలూ, పురుషులు ఈ నిర్మాణాలలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం గతంలో ఎన్నడూ లేని విధంగా డివిజన్ వ్యాప్తంగా 78 స్థూపాలు నిర్మించారు. అమిడేలు అమరుల శవాల్ని దించినచోట ఒక స్థూపాన్ని నిర్మించారు.

గత సంవత్సరం నిర్మించిన సూరిమెట్ట గ్రామంలోని కా. సతీష్ స్థూపానికి రంగువేసి జెండా ఎగురవేసారు. అమరుల స్థూపాల్ని నిర్మిస్తే ప్రభుత్వం నుంచి ఎంతటి నిర్బంధాన్ని ఎదుర్కోవాలో ప్రజలు ఎరిగినదే. ఎందుకంటే అమరుడు సతీష్ స్థూపం, ఉదయగిరి అమరుల బస్‌షెల్టర్ నిర్మాణంలో పాల్గొన్న ఎందరినో పోలీసులు అరెస్టు చేశారు. కా. సతీష్ అన్న సూరిబాబు నేటికీ జైల్లోనే వున్నాడు. ఆ రోజు భయంతో వెనుకాడిన ప్రజలు నేడు ఎన్ని అడ్డంకులు ఎదురైనా సిద్ధమేనని ఉత్సాహంతో కదిలారు. గొందిపెల్లి గ్రామం వద్ద అమరులు కామ్రేడ్స్ దుర్గన్న, ప్రభాకర్‌ల స్మృతిలో స్థూపం నిర్మించారు. భూమి కోసం, స్వేచ్ఛ కోసం అమరులౌతున్న తమ ప్రియమైన కామ్రేడ్లను స్మరించుకుంటూ స్థూపాల్ని నిర్మించారు. ఈ స్థూపాలు నిర్మాణం అవుతున్న క్రమంలో జి.మాడుగులకు వెళ్లే ఎందరినో పోలీసులు అరెస్టులు చేసినప్పటికీ ప్రజలంతా ధైర్యంగా కదిలి విడిపించుకున్నారు.

### అమరుల కుటుంబాలకు లేఖలు

జూలై 28 సంస్మరణ వారం సందర్భంగా అమరవీరుల కుటుంబాలనూ, బంధుమిత్రుల్ని ఓదారుస్తూ అమరుల త్యాగాల్ని, ఉద్యమ చరిత్రను ఎత్తిపడుతూ విశాఖ డివిజనల్ కమిటీ పేరుతో సందేశాన్ని పంపారు. అమరులైన కామ్రేడ్స్ ఫోటోలు పంపారు. తమ దు:ఖంలో సగభాగాన్ని పంచుకునే పి.ఎల్.జి.ఎ. విప్లవ ప్రజల మద్దతు తమకు ఎప్పటికీ ఉంటుందనీ, అమరుల రూపాల్ని స్మరిస్తూ వారి స్మృతి చిహ్నంగా స్థూపాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. అమరుల ఆశయ సాధనకు ఎల్లప్పుడు విప్లవ ప్రవంతితో ముందుకు సాగుతూ తమ వంతు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అందర్నీ నేరుగా కలవలేని నేటి స్థితిని అర్థం చేయిస్తూనే కలవగలిగే కుటుంబాలను కల్సి ఓదార్చారు.

### వాకపల్లి మహిళల న్యాయం కోసం 'ఛలో పాడేరు'

వాకపల్లి ఘటన జరిగి 2008, ఆగస్టు 20 నాటికి సంవత్సరం అయింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సెక్షన్ల ప్రజలు, ప్రజాసంఘాలు,

గిరిజన సంఘాలు వాకపల్లి మహిళల పోరాటానికి మద్దతు తెల్పుతూ ఒక ఉద్యమంగానే పోరాడాయి. మెమోరాండాలు, అర్ధనగ్న ప్రదర్శనలు, నిరహారదీక్షలు, బంద్‌లు, ర్యాలీలు, బైఠాయింపులు, అరెస్ట్‌లు, వినూత్నమైన సృజనాత్మక రూపాల్లో పోరాడినారు. గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ని రూపాల్లో తమ నిరసన గళాన్ని వ్యక్తం చేసిన పోరాటం ఇదేనని చెప్పవచ్చు. అయితే ప్రజలూ, బాధిత మహిళలూ ఎంతగా పోరాడినా న్యాయం మాత్రం జరుగలేదు.

కోర్టులు, చట్టాలు, పోలీసు యంత్రాంగం అన్నీ వాకపల్లి మహిళలపై కక్షగట్టాయి. అయినప్పటికీ ఈ విషయంలో న్యాయం జరిగేదాకా పోరాటాన్ని ఆపమనీ, వారి న్యాయ పోరాటానికి సంపూర్ణ మద్దతును నేటికి తెలియజేస్తూనే వున్నారు పోరాట ప్రజానీకం. న్యాయం మాట అటుంచి బాధిత మహిళల పైననే కేసు నమోదు చేయటం రాజ్యం స్వభావానికి అద్దం పడుతోంది. బాధిత మహిళల న్యాయ పోరాటం ఆగస్టు 20 నాటికి సంవత్సరం నిండుతున్న సందర్భంగా వారి పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వ ఏకపక్ష ఖాకీ తీర్పుల్ని నిరసిస్తూ ఆదివాసీ ప్రజలూ, ప్రజాసంఘాలు 'ఛలో పాడేరు' కార్యక్రమం తీసుకున్నాయి. ఈ సందర్భంగా పాడేరులో బహిరంగసభ జరప తలపెట్టారు.

ఈ సభకు ప్రజలంతా కదలాలని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా నాలుగు రోజుల ముందు ఏడు పంచాయతీల ప్రజలు ఇంజెరి పంచాయితీ గౌడ్‌పుట్ పాఠశాల ఆవరణలో సభ జరిపారు. ఇందులో 400 మంది పాల్గొన్నారు. 20న జరిగే పాడేరు సభకు విస్తృతంగా కదలాలని ఆదివాసీ ప్రజాప్రతినిధులు, యువత ఈ సభలో ప్రసంగించారు. ఈ సమావేశం 2 గంటలపాటు జరిగింది.

ఆగస్టు 20న జరిగే సభకు మూడు రోజుల ముందు నుండే మద్దిగరువు, బొయితెలిలలో తిరిగే బస్ సర్వీసులు, ప్రయివేట్ వాహనాలను పోలీసులు బంద్ చేశారు. అయినప్పటికీ ప్రజలు బొయితెలి, కిల్లంకోట, ఇంజెరి, లింగేటి, బొంగరం, నూర్మతి, బీరం పంచాయితీల నుండి విస్తృతంగా కదిలారు. ప్రయివేట్ వాహన యజమానులతో ముందే ప్రజలు మాట్లాడుకున్నప్పటికీ పోలీసులు యాజమాన్యాన్ని ముందు రోజే పిలిపించి బెదిరించటంతో ఏ వాహనం లోపలికి రాలేదు. దాంతో మద్దిగరువులో ప్రజలంతా కలుసుకొని నూర్మతి వరకు ర్యాలీగా కదిలారు. నూర్మతి హైస్కూల్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పర్చారు. విలేఖరులను పిలిపించి ఇంటర్వ్యూ ఇచ్చారు. పాడేరులో జరిగే సభకు పోలీసులు అవాంతరాలు కల్పించడంతో బహిరంగ సభ జరగలేదు. దాంతో అక్కడికి హాజరయిన ప్రజా, పౌరహక్కుల, మహిళా సంఘాల ప్రతినిధుల్ని నూర్మతి పిలిపించారు. వాకపల్లి ఘటనపై వేసిన పుస్తకాన్ని నూర్మతి సభలో బాధిత మహిళలు ఆవిష్కరించి, ప్రసంగించారు.

దాదాపు నాలుగు వేల ప్రజలు ఈ సభలో పాల్గొన్నారు. పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తూ, వాకపల్లి మహిళలకు న్యాయం జరగాలని, దోషుల్ని శిక్షించాలని ప్రజలంతా ముక్త కంఠంతో నినదించారు. ఈ ప్రాంతంలో ఈమధ్య కాలంలో ప్రజలు ఇంత పెద్దెత్తున కదలటం ఇదే ప్రథమం. ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాడేరు సభను అడ్డుకున్నా నూర్మతిలో ప్రజలు సభను విజయవంతం చేశారు. ప్రసార మాధ్యమాల ముందు తమ పోరాట సందేశాన్ని వినిపించారు. తమ డిమాండ్లను అన్ని సంఘాలు లిఖితపూర్వకంగా రాసి పి.ఒ., కలెక్టర్, ఎస్.పి.లకు పంపాయి. దోషులను శిక్షించేదాకా ఉద్యమాన్ని ఆపమని ప్రజలంతా నినదించారు.

## దోపిడీదారుల ఇళ్లపై కరువు దాడులు

విశాఖ డివిజన్‌లో 2008 నవంబర్-డిసెంబర్‌లలో కొందరు దోపిడీదారుల ఇళ్లపై పి.ఎల్.జి.ఎ. అండతో ప్రజలు దాడులు చేసి ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. డివిజన్‌లోని చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయితీలోని మేడూరు గ్రామస్తుడైన మర్రి బాబూరావు కాంగ్రెస్ పార్టీకి చెందినవాడు. ఇతను సర్పంచ్‌గా వుంటూ అవినీతికి పాల్పడి ప్రభుత్వ నిధులను స్వాహా చేశాడు. దీనికితోడు రంగురాళ్ల వ్యాపారం చేస్తూ ప్రజలను దోచుకొని లక్షలు సంపాదించి ముగ్గురు భార్యలతో ఏసీ గదులలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు.

తాను పాల్పడుతున్న అవినీతి, అక్రమాలను విప్లవోద్యమ చైతన్యంతో ప్రజలు వ్యతిరేకిస్తూ వుండడంతో సహజంగానే విప్లవోద్యమంపై ఈ సర్పంచ్ ద్వేషాన్ని పెంచుకున్నాడు. విప్లవోద్యమ కార్యకలాపాల గురించి పోలీసులకు సమాచారం ఇస్తూ వున్నాడు. కొందరు మిలీషియా సభ్యులను పోలీసులకు పట్టించాడు. ప్రజలను బెదిరిస్తూ పెత్తందారుగా మారాడు.

ఈ ద్రోహి ఆగడాలను భరించలేని ప్రజలూ, పి.ఎల్.జి.ఎ. కల్సి 2008, నవంబర్ 30న ఇతని ఇంటిపై దాడిచేసి ధాన్యం, నగదు, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం బాబూరావు ప్రజల సమక్షంలో తన తప్పులన్నీ ఒప్పుకున్నాడు. ప్రజా వ్యతిరేక, అవినీతి పనులను వదులుకుంటానని వేడుకున్నాడు. సర్పంచ్ పదవికి రాజీనామా చేశాడు.

# కోటిపల్లి బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండిద్దాం!

ఉద్యమ ప్రాంతాల్లో బూటకపు ఎన్‌కౌంటర్లలో సాధారణ ప్రజలను చంపడం ప్రభుత్వ అణచివేత విధానంలో భాగమే. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాలకు దూరం చెయ్యడమే ఈ హత్యల లక్ష్యం. ఇందులో భాగంగా 2009, జనవరి 20న విశాఖపట్నం జిల్లా పెదబయలు మండలానికి ఆనుకొని వున్న ఒడిస్సాలోని కుడుములగుమ్మ బ్లాక్ కోటిపల్లిలో ముగ్గురు ఆదివాసీలను గ్రేహౌండ్స్ పోలీసులు దారుణంగా కాల్చిచంపారు. నక్సలైట్లకు సమాచారం అందిస్తున్నారనే నెపంతో గొల్లూరి సెంబు (45), గొల్లూరి బుద్ర (40)లను బంధువులూ, గ్రామస్తుల ముందే పట్టుకొని, రెండు గంటల పాటు చిత్రహింసలు పెట్టి, ఊరంతా తిప్పి శ్మశానం దగ్గర అందరి ముందే కాల్చి చంపారు. అదే సమయంలో నీళ్లకు వెళ్లి వస్తున్న పాంగి సదాయి (20) అనే యువతిని కూడా విచక్షణారహితంగా కాల్చి చంపారు. బంధువులూ, గ్రామస్తులు కాల్పులను అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించారు. అయినప్పటికీ పోలీసులు దుర్మార్గంగా కాల్పులు జరిపి ఈ హత్యలకు పాల్పడ్డారు. అందరూ చూస్తుండగానే కాల్చిచంపి ఎన్‌కౌంటర్లో ముగ్గురు మావోవాదులు చనిపోయారని ఎప్పటిలాగే నిస్సిగ్గుగా ప్రకటించారు. అంత బహిరంగంగా కాల్చి చంపి ఎన్‌కౌంటర్ అని ప్రకటించారంటే పోలీసులు, ప్రభుత్వాలు ఎంత బరితెగించి వున్నాయో. ప్రజల జీవించే హక్కు ఇంకెంత ప్రమాదంలో పడిందో అర్థం చేసుకోవచ్చు.

మృతుల్లో గొల్లూరి సెంబు, గొల్లూరి బుద్రలు అన్నదమ్ములు. వీరికి తొమ్మిది మంది పిల్లలున్నారు. పాంగి సదాయికి గత సంవత్సరమే పెళ్లయింది. ఆమె భర్త పేరు సన్యాసి. వీళ్లను దారుణంగా చంపి వారి కుటుంబాల్లో చిచ్చు రేపారు.

ఆంధ్ర గ్రేహౌండ్స్ పోలసులకు ఒడిస్సాలో అడుగుపెట్టే అధికారమే లేదు. కానీ అలవాటుగానే చట్ట విరుద్ధంగా సరిహద్దులు దాటి ఒడిస్సాలోకి అడుగుపెట్టడమే కాక 'ఎన్‌కౌంటర్'కు పాల్పడ్డారు. తమ నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎన్‌కౌంటర్ ఆంధ్ర ప్రాంతంలో జరిగినట్టుగా అబద్ధాలాడారు.

ఈ దారుణ హత్యలకు సంబంధించిన నిజా నిజాలను వెలికితీసి సమాజానికి చాటినందుకు విశాఖ పౌరహక్కుల సంఘం నాయకుడు సుగునాథంను అరెస్టు చేసి దొంగ కేసులు పెట్టారు. మానవహక్కుల వేదిక నాయకులు ఈ సంఘటనపై నిజనిర్ధారణ కోసం కోటిపల్లి వెళ్లి బంధువులూ, గ్రామస్తులతో మాట్లాడి ఇది బూటకపు ఎన్‌కౌంటరనీ, మృతులకు మావోవాదులతో ఎటువంటి సంబంధం లేదనీ ప్రకటించారు. ఈ ఘటనపై న్యాయవిచారణ జరిపించాలనీ, మృతుల కుటుంబాలకు అయిదు లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, పౌరహక్కుల నాయకుడు సుగునాథంపై కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దారుణ హత్యలను 'క్రాంతి' తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల జీవించే హక్కును హరించే ఇటువంటి ఘటనలకు వ్యతిరేకంగా విశాలమైన ఉద్యమాలు నిర్మించాలని ప్రజలకూ, ప్రజాస్వామ్యవాదులకూ విజ్ఞప్తి చేస్తోంది.

ఇదే గ్రామంలో గోవిందు అనే షావుకారి బతుకుదెరువు కోసం వచ్చి స్థిరపడి చుట్టుపక్కల వారపు సంతల్లోనూ, గ్రామాల్లోనూ చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ మేడూరులో దుకాణం పెట్టుకున్నాడు. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని తప్పుడు లెక్కలు, తప్పుడు తూకాలు, అధిక వడ్డీలతో మోసం చేసి ఆస్తులు పెంచుకున్నాడు. ఈ మోసాన్ని ప్రశ్నించిన ప్రజలను తిట్టడం, కొట్టడం చేసేవాడు. బతుకుదెరువు కోసం వచ్చిన ఈ షావుకారు క్రమంగా ప్రజల బతుకులనే శాసించే విధంగా తయారయి ప్రజల అసహ్యానికి గురయ్యాడు. దీనితో 2008 నవంబర్ 30న బాబూరావు ఇంటితోపాటే, ఈ షావుకారు ఇంటిపైన కూడా ప్రజలు, పి.ఎల్.జి.ఎ. దాడిచేసి అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన మైదాన ప్రాంతాల నుండి వచ్చి దోచుకునే వారిలో వణుకు పుట్టించింది.

ఇదే డివిజన్ పరిధిలోని ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కుడుములగుమ్మ బ్లాక్‌లో వున్న రోల్లగడ్డ పంచాయితీలోని కుట్టిగూడ, చెరుకుబండ గ్రామాల్లోని మూడు కుటుంబాలపై 2008 డిసెంబర్ 12న ప్రజలు దాడి చేసి ఆస్తులు స్వాధీనం చేసుకున్నారు.

రోల్లగడ్డ పంచాయితీలో దాదాపు 64 గ్రామాలు వుంటాయి. ఈ పంచాయితీ ఏర్పడి 30 సంవత్సరాలు అవుతుంది. ఈ 30 సంవత్సరాలుగా ఈ పంచాయితీపై కుట్టిగూడకు చెందిన సుందరవంతల కుటుంబమే ఆధిపత్యం చెలాయిస్తున్నది. సర్పంచులుగా పంచాయితీ సమితి చైర్ పర్సన్లుగా ఎక్కువగా ఈ కుటుంబీకులే ఉంటారు. వీరంతా ప్రభుత్వ పథకాల పేరిట

విడుదలయ్యే నిధులను స్వాహా చేస్తూ, కాంట్రాక్టులను పొందుతూ లక్షల డబ్బును సంపాదించారు. అలాగే కొత్త కొత్త స్వచ్ఛంద సంస్థలను ఈ ప్రాంతానికి తీసుకువస్తూ ఆ కార్యకలాపాల పేరుతో కూడా లక్షలు మింగుతున్నారు. అంతేకాక ప్రజల్లో ప్రభుత్వ సంస్కరణల పట్ల భ్రమల్ని పెంచుతూ ఉద్యమ వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్నారు. విప్లవ సంఘం సంఘటితం కాకుండా అడ్డుకుంటున్నారు. కాబట్టి గత సంవత్సరకాలంగా దోపిడీ రాజకీయ పదవుల నుండి రాజీనామా చేయాలనీ, అక్రమాలను మానుకోవాలనీ పార్టీ, ప్రజలూ వీరిని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అయినప్పటికీ వినకపోవడంతో 2008 డిసెంబర్ 12న కరువుదాడి చేసి వీళ్ల గొడ్లు, మేకలు, ధాన్యం, ఇంటి సామాగ్రిలను స్వాధీనం చేసుకొని ప్రజలు పంచుకున్నారు. మూడు రోజుల తర్వాత వీళ్లు పదవులకు రాజీనామా చేశారు.

చెరుకుబండ గ్రామవాసి కించోయ్ కొర్ర సారా వండి, వ్యాపారం చేస్తూ ప్రజలను దోచుకుంటున్నాడు. సారా వ్యాపారం మానుకోవాలని సంఘాలు ఎన్నిసార్లు హెచ్చరించినా చెవిన పెట్టలేదు. పైగా పోలీసుల అండదండతో వ్యాపారం చేస్తూ ప్రజలను బెదిరించేవాడు.

గల్లేల్ బుద్దు కూడా ఈ గ్రామం వాడే. గతంలో సి.ఆర్.పి.ఎఫ్. శిక్షణకు వెళ్లి ప్రజలు వ్యతిరేకించడంతో తిరిగి వచ్చాడు. పేరుకు ఉపాధ్యాయుడిగా ఉంటూ ఒక్కరోజు కూడా బడికి పోకుండా జీతం పొందేవాడు. కాంట్రాక్టర్‌గా పని చేస్తూ డబ్బులను దోచుకునేవాడు. ఉద్యమ కార్యకర్తలపట్ల వ్యతిరేకతను ప్రదర్శించేవాడు. కనుక 2008, డిసెంబర్ 12న ఈ ఇద్దరి ఇళ్లపై దాడిచేసి ప్రజలు ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

కుట్టిగూడ, చెరుకుబండ గ్రామాల్లో చేసిన ఈ మూడు దాడులను సక్రమంగా నిర్వహించడం కోసం, స్వాధీనం చేసుకున్న ఆస్తిని పంపిణీ చేయడానికి తొమ్మిది మందితో కూడిన ఒక కమిటీని ప్రజలు ఏర్పాటు చేసుకున్నారు. ఏసీ గైడెన్స్‌లో కమిటీ ఈ మూడు దాడులకు నాయకత్వం వహించింది.

మొత్తంగా డివిజన్‌లో జరిగిన ఈ దాడులన్నీ ప్రజలను పుత్తేజపరిస్తే ప్రజా వ్యతిరేకుల గుండెల్లో గుబులును రేపాయి.

## ప్రజల నాయకత్వంలో బియ్యం పంపిణీ

విశాఖ డివిజన్ పరిధిలోని ఒడిస్సా ప్రాంతం కుడుములగుమ్మ బ్లాక్‌లోని జోడాంబ్ పంచాయతీలో దాదాపు 70 గ్రామాలుంటాయి. ప్రభుత్వం నుండి ప్రతీనెలా అందాల్సిన బియ్యం ఏ గ్రామానికి సక్రమంగా అందవు. బియ్యం పంపిణీ చేసే పంచాయతి సెక్రటరీ, సేల్స్‌మేన్‌లు చిత్రకొండ షావుకారులకు క్వింటాళ్లకొద్ది బియ్యం అమ్ముకుంటారు. అంతేగాక తూకంలో మోసం చేయడం, కార్డులు లేవని బియ్యం ఇవ్వకపోవటం, పంచాయతీలోని మొత్తం గ్రామాలకు ఒకటి, రెండు రోజులే బియ్యం ఇచ్చేసి నిల్వలు అయిపోయాయని చేతులు దులిపేసుకోవటం, కొన్ని గ్రామాల్లో నెలల తరబడి ఇవ్వకపోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ దోపిడీ పద్ధతులు మారాలని ప్రజలు ఎప్పటి నుండో డిమాండ్ చేస్తూ వచ్చారు.

ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యల పరిష్కారానికి, మిలీషియా నిర్మాణాల్లో చర్చించి సెక్రటరీ, సేల్స్‌మెన్‌లు కాకుండా ప్రజల్లో నుండే ఒక కమిటీని ఏర్పర్చుకొని పంపకాలు చేసుకోవాలని తీర్మానించారు. ఈ వెలుగులో 2008, నవంబర్ 11న దాదాపు 15 గ్రామాలకు చెందిన నాలుగు వందల మంది ప్రజలు సమావేశమయ్యారు. పై విషయాలన్నీ చర్చించి తమనుండే ఒక కమిటీని ఎన్నుకున్నారు. కార్డులేని కుటుంబాలకు 10 కిలోలు, కార్డు వున్న వారికి 25 కిలోల చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. బియ్యం అందరికీ అందే వరకు ఇవ్వాలని, ప్రజలకు ప్రతి విషయంలో జవాబుదారిగా వుండాలని నిర్ణయించారు. ఈ విధంగా నాలుగు వార్డులకు చెందిన 307 కార్డులున్న 32 గ్రామాల్లో 120 క్వింటాళ్ల బియ్యం పంపిణీ బాధ్యత ఈ కమిటీ నిర్వహిస్తున్నది. గతంలో రెండు, మూడు గంటల దూరం వెళ్లి 15 గ్రామాలవారు తెచ్చుకునేవారు. నేడు ప్రజలు నిర్ణయించిన స్థలంలో ఇవ్వటంతో అందరికీ దగ్గరయ్యింది. ప్రతి నెల క్రమం తప్పక బియ్యం అందుతున్నాయి.

ఈ నిర్ణయం అమలులోకి రావటం చూసి ప్రజలు ఎక్కడికక్కడ కమిటీలు పెట్టుకొని బియ్యం పంపిణి చేసుకోవడానికి ముందుకొచ్చారు. కాగా ప్రజల ఐక్యత ముందు సెక్రటరీ, సేల్స్‌మెన్‌లు తలవంచక తప్పలేదు.

## మరణించిన మిలీషియా కుటుంబాలకు చేయూత

విశాఖ డివిజన్ పరిధిలోని ఒడిస్సా ప్రాంతం కుడుములగుమ్మ బ్లాక్‌లోని జోడాంబ్ పంచాయతీలోని గ్రామం సుట్టుగొంది. బలిమెల డ్యాము పరీవాహక గ్రామాల్లో వెనుకబడిన లోతట్టు గ్రామం ఇది. ఇక్కడ కువి తెగకు చెందిన 21 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరు ఉప్పు, మిరపకాయలు, కిరోసిన్ వంటివి డ్యాముకు ఆవలి వైపున వున్న డైక్-3 గ్రామానికి డ్యాములో నాలుగు గంటలు నాటు పడవలో ప్రయాణించి తెచ్చుకుంటారు. 2008, నవంబర్ 28న సంతకు వెళ్లి తిరిగి వస్తుండగా డ్యాము మధ్యలోకొచ్చిన తర్వాత తీవ్రమైన గాలులకు అలల తాకిడి పెరిగింది. పెద్ద పెద్ద అలలు వచ్చి ఒకేసారి పడవని నీటిలో ముంచేసాయి. నలుగురు ప్రాణాలతో

కష్టపడి బయటకు రాగా మిగతా ఏడుగురు నదిలో ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఇద్దరు మహిళలు వున్నారు. ఇలా జీవిక కోసం ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకొని గంటలకొద్దీ ప్రమాదకరమైన ప్రయాణం చేసే గ్రామాలు నేటికీ ఎన్నో! ఇదే డ్యాములో గ్రేహౌండ్స్ పోలీసులు చచ్చినప్పుడు హెలికాప్టర్లు, స్టీమర్లు, గజ ఈతగాళ్లు, బెలూన్స్ మొదలైన సకల ప్రయత్నాలతో కోట్ల ఖర్చుతో వారి శవాల్ని బైటకు తీసారు. అదే సాధారణ పౌరులు చనిపోతే ఏ ఒక్క ప్రభుత్వ అధికారి పట్టించుకోలేదు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలే వెతికి శవాల్ని బయటికి తీసారు.

నదిలో చనిపోయిన వాళ్లంతా మిలీషియా సభ్యులే. వీళ్ల మరణాలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో చలింపజేశాయి. చనిపోయిన వారి స్మృత్యర్థం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సంతాపసభను జరుపుకున్నారు. డిసెంబర్ 7న జరిగిన ఈ సభలో చనిపోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. చనిపోయిన వారి కుటుంబాల్ని అన్ని గ్రామాల వాళ్లూ తమవంతుగా ఆదుకుంటామని ప్రతినబూనారు. తక్షణ సాయంగా రెండు బస్తాల ధాన్యం, రెండు బస్తాల చామలు, 15 వందల రూపాయలు ఈ కుటుంబాలకు అందించారు.

దోపిడీ ప్రభుత్వాలకు ఆశపడకుండా ప్రజలే ఐక్యంగా ఏ సమస్యలొచ్చినా పరిష్కరించుకోవాలని సభలో మాట్లాడారు. ప్రజల నిజమైన అధికారం కోసం పోరాటమే ఏకైక మార్గమని అందరం సాయుధంగా పోరాడుదామని ప్రతినబూనారు. ఈ మీటింగ్‌లో స్థానిక దళం కూడా పాల్గొంది.

## కోరాపుట్ డివిజన్

### ఇన్ఫార్మర్ల ఖతం

ఏ.ఒ.బి.లోని కోరాపుట్ డివిజన్‌లో వేళ్లూనుకుంటున్న వుద్యమాన్ని అణచిపెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇక్కడ ఇన్ఫార్మర్ వ్యవస్థను తయారు చేస్తున్నది. ఈ ప్రాంతంలో సారా వ్యాపారులుగా, కాంట్రాక్టర్లుగా, షావుకార్లుగా, వడ్డీ వ్యాపారులుగా, భూస్వాములుగా, రాజకీయ నాయకులుగా వుంటూ ప్రజలను దోచుకుంటున్న ఆదివాసేతరులైన సోండీ తెగవాళ్లు పోలీసులతో చేతులు కల్పి ఇన్ఫార్మర్లుగా తయారవుతున్నారు. నారాయణపట్నం బ్లాకు బొరిగి పంచాయితీ సులపలమండ గ్రామానికి చెందిన విజయ్, నాగులబెడ్డ గ్రామానికి చెందిన మార్కేండేయులు కాంట్రాక్టర్లుగా ఉంటూ ఇన్ఫార్మర్లుగా తయారయ్యారు. దివిటిగూడ గ్రామం వద్ద దళం మకాం వేసినప్పుడు వీళ్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే తృటిలో దళం పోలీసు దాడి నుండి తప్పించుకోగల్గింది. హెచ్చరికలు చేసినప్పటికీ తమ పద్ధతులు మార్చుకోకపోవడంతో ఈ ద్రోహులిద్దరినీ పి.ఎల్.జి.ఎ., ప్రజలూ కలిసి మట్టుబెట్టారు.

### పంట స్వాధీనం

కోరాపుట్ జిల్లా నారాయణపట్నం బ్లాక్‌లో బొరిగి పంచాయతి ఒకటి. ఇది సోండీల పట్టు అధికంగా వున్న పంచాయతీ. చుట్టుపక్కల గ్రామాలలో సోండీల దోపిడీ చెప్పలేనిది. అప్పుల పేరుతో, తెగని తప్పుడు లెక్కలతో ఆదివాసీలను బెదిరించి భూములను లాక్కున్నారు. ఇది దాదాపు 15 సంవత్సరాల నుండి జరుగుతున్నది. వీరు నివసిస్తున్న గ్రామం దగ్గర కాకుండా చుట్టుపక్కల గ్రామాల పరిధిలోని భూములకు కూడా యజమానులుగా చలామణి అవుతూ కష్టం చేయకుండా, పరాన్న బుక్కులుగా పాలుకు చేయిస్తూ అమాయకులైన ఆదివాసీల శ్రమను దోచుకుంటున్నారు.

ఈ విధంగా సోండీలు మోసపూరితమైన పద్ధతుల్లో మంజరిగూడ భూములను కాజేశారు. కాజేసిందేకాక భూములు కోల్పోయిన వారిచేత సేద్యం చేయించుకొని సగం వాటాను కాజేస్తున్నారు. సులువైన మోసపూరితమైన పద్ధతుల్లో భూములను లాక్కోవడంతో రైతులు పండించిన పంటను పాలు రూపంలో వాటాలుగా చేసి దోచుకుంటూ వస్తున్నారు. దాదాపు పన్నెండున్నర ఎకరాల పంటను సంవత్సరానికి రెండు దఫాలుగా పాలుకు చేయిస్తూ కష్టపడకుండా భూయజమానులుగా చెప్పుకుంటున్నారు. ఇటువంటి మోసాన్ని ప్రజలకు వివరించి పంటను స్వాధీనం చేసుకొమ్మని పార్టీ పిలుపునిచ్చింది.

ఆ పిలుపుకు ప్రజలు స్పందించడంతో 10 గ్రామాల ప్రజలు స్త్రీ పురుషుల తేడా లేకుండా 12 ఎకరాలను కోసుకోవడానికి కదిలారు. 2008, మే 14న అందరూ మంజరిగూడకు చేరుకొని పంటను కోసి స్వాధీనం చేసుకున్నారు. ఈ పంటకోత కార్యక్రమంలో 200 మంది మహిళలతోపాటు మొత్తం 450 మంది పాల్గొన్నారు. కరువు దాడుల కమిటీ నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతం అయింది.

★

**ప్రజల్లో రాజకీయ కృషిని కొనసాగించాలంటే, ప్రజలకు యుద్ధ లక్ష్యాన్ని అర్థం చేయించాలి**

# బూటకపు ఎన్‌కౌంటర్లకు నిజమైన ఎన్‌కౌంటర్‌తో చెప్పిన సమాధానమే

# చారిత్రాత్మక మర్కగావ్ ఆంబుష్

దండకారణ్యం స్పెషల్ జోన్ పరిధిలో బైలాడిల్లా, కొత్తపల్లి, రాణిబోధిలి, ఉర్పల్‌మెట్ట, తాడిమేండ్ర, మోదక్‌పల్లి వంటి ఎన్నో వీరోచిత ప్రతిఘటనా చర్యలను పి.ఎల్.జి.ఎ. విజయవంతం చేసింది. వీటిల్లో కొన్ని చారిత్రాత్మకమైనవి కూడా. ఇదే కోవలో పి.ఎల్.జి.ఎ. చేసిన మర్కగావ్ ఆంబుష్ కూడా వీరోచితమైనది, సాహసోపేతమైనది, చారిత్రాత్మకమైనది.

మర్కగావ్ డీకేలోని గడ్‌చిరోలి డివిజన్‌లో వుంది. గడ్‌చిరోలి డివిజన్ ఉద్యమ ప్రారంభం నుండి తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కుంటున్నది. ఇక్కడి నిర్బంధాన్ని తెలంగాణా ప్రాంతంలో అమలయిన నిర్బంధంతో పోల్చవచ్చు. ఉద్యమ అణచివేత కోసమే ఇక్కడ 'ప్రాణహిత' క్యాంపు వుంది. కమాండో-60 అనే బలగం వుద్యమ అణచివేత కోసమే ఏర్పడింది. ఈ కమాండో బలగాలు క్రమం తప్పకుండా కూంబింగ్స్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గ్రామాల మీద పడి ప్రజలను కొట్టడం, తిట్టడం, అరెస్టులు చేయడం, చివరకు ఎన్‌కౌంటర్ల పేరుతో హత్యలు చేయడం బాగా పెరిగింది. 2006 నుంచి బూటకపు ఎన్‌కౌంటర్లలో 30 మంది అమాయక ఆదివాసీలను కమాండో బలగాలు పొట్టన పెట్టుకున్నాయి. ఇక్కడి కోర్టులు కూడా పరమ నిరంకుశంగా వ్యవహరిస్తూ నక్సలైట్ ఖైదీలు ఏళ్లకేళ్లు జైళ్లలో మగ్గేలా చేస్తున్నాయి. ఇటీవల కసంసూర్ ప్రాంతంలో ఏడుగురు సంఘ సభ్యులకు జీవిత ఖైదు విధించాయి.

ఉద్యమ అణచివేతలో భాగంగా నిర్బంధంతోపాటు సంస్కరణలను కూడా అమలు చేస్తున్నారు. రోడ్లు వేయడం, బావులు, కుంటలు, చెరువులు తవ్వడం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో వేస్తున్న రోడ్లు ఉద్యమ అణచివేత బలగాలను తరలించడానికైతే, బావులు, చెరువులు, కుంటలు వంటివి ప్రజలను భ్రమల్లో ముంచెత్తి ఉద్యమాల నుండి పక్కదారి పట్టించడానికే. ఈ అణచివేతకు ప్రతిగా పి.ఎల్.జి.ఎ. ప్రతిఘటన క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2008, అక్టోబర్ 26న అహిరి ఏరియాలోని కోరేపల్లి గ్రామం వద్ద పి.ఎల్.జి.ఎ. ఒక ఆంబుష్ చేసి అయిదుగురు కమాండో బలగాలను మట్టుబెట్టి మరో అయిదుగురికిపైగా గాయపరిచింది.

2009 ఫిబ్రవరి 1న, టిప్రాగఢ్ ఏరియాలోని మర్కగావ్ గ్రామ సమీపంలో మరో వీరోచిత ఆంబుష్‌ను విజయవంతం చేసింది. గ్యారపత్తి పోలీసు క్యాంపు నుండి ఒక ఎస్.ఐ.తోపాటు 15 మంది కమాండో పోలీసులు కూంబింగ్‌కు బయల్దేరారు. అప్పటికే కాపువేసిన పి.ఎల్.జి.ఎ. కామ్రేడ్స్ శత్రు బలగాలను చుట్టుముట్టి హోరాహోరీగా పోరాడారు. ధైర్య సాహసాలతో, ఫైర్ అండ్ మూవ్‌మెంట్‌తో, మూడు బలగాల నడుమ మంచి సమన్వయంతో, కొద్ది సేపట్లోనే 8 మంది పోలీసులను మట్టుబెట్టారు. మిగిలిన పోలీసులు అక్కడి చేనులోని ఒక పాకలో దూరిపోయి, ఆ పాకలో వున్న 70 సంవత్సరాల వృద్ధున్నీ, అతని ఎనిమిదేళ్ల మనువడినీ కవచంగా ఉపయోగించుకొని ప్రతిఘటించడం మొదలుపెట్టారు. గెరిల్లాలు చుట్టుముట్టి మరికొంతసేపు కాల్పులు జరిపి మరో నలుగురు పోలీసుల్ని చంపేశారు. ఆ తర్వాత ఆ వృద్ధున్నీ, బాలున్నీ పేరు పెట్టి పిలుస్తూ బయటకు రమ్మని గట్టిగా అరుస్తూ పాకకు అతి సమీపంలోకి వెళ్లారు. తమకు అతి సమీపంలోకి గెరిల్లాలు రావడంతో ధైర్యం వచ్చిన ఈ తాత మనవళ్లూ శాయశక్తులా పెనుగులాడి పోలీసులను విడిపించుకొని ఒక్క ఉదుటున పరిగెత్తి గెరిల్లాలను చేరుకున్నారు. ఇక ఆ తర్వాత తమ కాల్పులను వుధృతం చేసి ఆ ముగ్గుర్నీ చంపేశారు. ఈ ఘటనలో మొదటి అరగంటలోనే 12 మంది బలగాలను చంపేస్తే, తాత మనవళ్లను రక్షిస్తూ కాల్పులు జరపడం వల్ల చివరి ముగ్గుర్ని చంపడానికి గంట 20 నిమిషాలు పట్టింది.

ఈ ఆంబుష్‌లో చిక్కుకున్న పోలీసులకు సహాయం కోసం గ్యారపత్తి క్యాంపు నుండి వచ్చిన పోలీసులను మార్గమధ్యంలో మరో గెరిల్లా టీం కాల్పులు జరిపి నిరోధించింది. ఈ కాల్పులతో భయభ్రాంతులకు గురై పోలీసులు క్యాంపుకు పారిపోయారు. ఇంకోవైపు నుండి మైన్‌ప్రూఫ్ వాహనంలో వచ్చిన పోలీసు బలగాలను కూడా ఈ గెరిల్లాలు నిరోధించారు. దాని టైరుకు గురిచూసి కాల్పులు జరిపి పంచర్ చేయడంతో ఆ వాహనం అలాగే నిలిచిపోయింది. అందులోని పోలీసులు ఒక్కరు కూడా దిగకుండా 'బుద్ధిగా' లోపలే కూర్చుని వుండి ప్రాణాలు కాపాడుకున్నారు. ఇలా సాయంత్రం నాలుగు గంటల వరకూ గెరిల్లాలు వీరిని నిలిపివుంచారు. దాదాపు మధ్యాహ్నం పన్నెండున్నర కల్లా ఎన్‌కౌంటర్ ముగిసిపోతే మరునాడు ఉదయానికిగానీ పోలీసు బలగాలు తమ సహచరుల శవాల కోసం రావడానికి ధైర్యం చేయలేదు.

మరికొద్ది క్షణాల్లో ఈ ఆంబుష్ విజయవంతంగా ముగిసిపోతుందనగా సెక్షన్ డిప్యూటీ కమాండర్ కామ్రేడ్ రాంజీ

*(మిగిలాది 43వ పేజీలో...)*

*(...44వ పేజీ తరువాయి)*

చేస్తున్నాం. విదేశీ మదుపులు పెరిగాయి. సెక్యులేషన్‌తో విదేశీ మారకద్రవ్యం ఎప్పుడూ ప్రశ్నార్థకమే. ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, రూపాయి విలువ పడిపోవడం, అభివృద్ధి రేటు లెక్కలు ఎప్పుడూ వాస్తవాలకు భిన్నంగా చెప్పడం, సంక్షోభ ప్రభావం లేదని బుకాయించడం, ధరలను తగ్గించకుండా స్పెక్యులేషన్‌కు, ప్రయివేటీకరణకు పెద్దపీట వేయడం ప్రజలను భయకంపితుల్ని చేస్తున్నాయి. భవిష్యత్ అగాధంగా, అంధకారంగా గోచరిస్తుంది. భారత్-అమెరికా అణు ఒప్పందం జరిగిపోయింది. అమెరికా యుద్ధోన్మాద రథ చక్రాలకు భారత్‌ను కట్టిపడేసారు. ఇందులో నడిచిన రాజకీయ బాగోతం, 'ఓట్లకు కోట్ల కుంభకోణం'తో యు.పి.ఎ. విశ్వాస తీర్మానం నెగ్గడంలో నీతి, నిజాయితీ, నమ్మకంపోయి జార్ఖండ్ ప్రభుత్వాన్ని, అసెంబ్లీని బలిపెట్టిన ఘోర ఉదంతాలు దేశాన్ని కలవరపరుస్తున్నాయి. భారతదేశ సార్వభౌమత్వం, భవిష్యత్ ఎడల కనీసమైన స్పృహను ప్రదర్శించలేదు. ముంబాయి దాడుల్ని ఆసరా చేసుకుని పాకిస్తాన్ బూచిని, ఉగ్రవాదాన్ని చూపించి పోరాడుతున్న జాతుల్ని, ప్రజల్ని అణచివేయడానికి ఫాసిస్టు నల్ల చట్టాలను చేయడం ఎన్.ఐ.ఎ.(నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ)లను ఏర్పర్చడం అన్నీ అమెరికా అనుకూల విదేశీ విధానాలే, ప్రపంచబ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలే, దక్షిణ ఆసియా దేశాలపై పెత్తనం చేసే ఆధిపత్య విధానాలే. ప్రజలను చంపి మత ఘర్షణలు సృష్టించి మతాన్ని ఆధిపత్య రాజకీయంగా మార్చివేశారు. ప్రజల న్యాయమైన సమస్యల్ని, ప్రత్యేక హక్కుల్ని వాడుకుంటూ ప్రజల్ని చీల్చి ఓట్ల బ్యాంకులుగా పార్లమెంటరీ రాజకీయాల్ని నడుపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 9 సంవత్సరాల టి.డి.పి. చీకటి పాలన పోయింది. 2004 నుండి వై.ఎస్.ఆర్. పాలనలో చీకటి ఇంకా చిక్కబడిపోయింది. ప్రపంచబ్యాంకు విధానాలు మారలేదు. ముదిగొండ, గంగవరం కాల్పులతోపాటు ప్రజా పోరాటాలపై, విప్లవోద్యమంపై పాశవిక అణచివేత ఆగలేదు. అవినీతి ఉన్నత స్థాయికి చేరింది. జలయజ్ఞం పేరుతో కోటి ఎకరాలకు సాగునీరు అందకుండానే లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం కార్పోరేట్ సంస్థలు, బడా పెట్టుబడిదారులతో కలిసి ధనయజ్ఞంగామార్చి పంచుకున్నారు. ఫ్యాబ్ సిటీ, సిలికన్‌వ్యాలీ, ఐ.ఐ.టి. కాలేజీలు నిర్మించి సామ్రాజ్యవాదులకు ఆహ్వానం పలుకుతున్నారు. వై.ఎస్.ఆర్. సింగరేణి, ఆర్.టి.సి.లతోపాటు 30 పబ్లిక్‌రంగ సంస్థలను ప్రయివేటీకరించడం లక్ష్యంగా పెట్టుకున్నాడు. పాదయాత్రతో గెలిచిన ఘనతతో పల్లెబాట, నగరబాట, ప్రజాపథం జిమ్మిక్కులు మానలేదు. కేంద్ర, రాష్ట్ర పథకాలు, పింఛన్లు, అప్పుల రద్దు అన్నింటా బోగస్ లబ్ధిదారులకే ఫలాలు. తన వర్గం, బంధుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలే పరమావధి. ఇప్పుడు కొత్తగా వృద్ధ డ్వాక్రా మహిళలకు పింఛను పథకం బాకా ఊదడంతోపాటు 60 సంవత్సరాలలో ప్రగతిని కేవలం నాలుగేళ్లలోనే సాధించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడు. ఒక కోటి 20 లక్షల ఎకరాల భూమి వుండగా భూస్వాములకు నష్టం కలగకుండా పనికిరాని భూముల్ని, అదీ ఒక్క శాతం మాత్రమే ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నాడు వై.ఎస్.ఆర్. చర్చల వాగ్దానాన్ని కాలదన్ని మొదటివిడత చర్చలు ముగియగానే బూటకపు ఎదురుకాల్పులు, పాశవిక దాడితో చర్చలకు ఫుల్‌స్టాప్ పెట్టాడు. ఎస్.ఐ.బి., గ్రేహౌండ్స్‌ను, వేలాది బలగాలను ఉద్యమ ప్రాంతాల్లో మోహరించి పాశవిక నిర్బంధాన్ని అమలు చేశాడు. కామ్రేడ్ మాధవ్, కామ్రేడ్ ఎం.ఆర్.లతోపాటు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల రాష్ట్ర నాయకత్వాన్నీ, పార్టీ శ్రేణుల్ని హత్యలు చేసి విప్లవోద్యమంపై ఉక్కుపాదాన్ని మోపాడు. ఉచిత విద్యుత్‌ను 7 గంటలకు కుదించి వేసాడు, అదీ రైతాంగం అవసరాలకు సరిగా అందలేదు. ఏ రాష్ట్రంలోను లేనన్ని ఎస్.ఇ.జడ్‌లకు అనుమతినిచ్చి బహుళజాతి సంస్థలకు దళారీ పెట్టుబడిదారులకు వేల ఎకరాలను కట్టబెట్టి లక్షలాది రైతాంగాన్ని పంట పొలాల నుండి తరిమివేసారు. గంగవరం పోర్టు, కృష్ణపట్నం అల్ట్రామెగా థర్మల్ ప్లాంటు, కోస్తా కారిడార్, పోలవరం లాంటి ప్రాజెక్టులు, బాక్సైట్ లాంటి గనుల తవ్వకానికి అనుమతినిస్తూ ఆదివాసుల, మత్స్యకారుల, రైతాంగం వివిధ సెక్షన్ల ప్రజలకు నిలువనీడ లేకుండా చేసాడు. ఈ ఒప్పందంతో కోట్లాది రూపాయలను తనతోపాటు తన పరివారం దండుకున్నది. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని, కార్మికుల, వుద్యోగుల, టీచర్ల, డాక్టర్ల పోరాటాలను, రైతాంగ పోరాటాలను పాశవికంగా అణచివేస్తూ వాకపల్లి అత్యాచారాల్ని, వరంగల్ బహిరంగ బూటకపు ఎదురుకాల్పుల్ని సమర్ధించిన పాలెగాడి రాజ్యాన్ని నడుపుతున్న వై.ఎస్.ఆర్. దుష్టపాలనకు ప్రజా పోరాటాలతో అంతం పలకాలి.

మత ఘర్షణల్లోకి ప్రజలను ఈడ్చి, కాషాయరంగు టెర్రరిస్టులుగామారి హిందూ ఓట్లు చీలిపోకుండా హిందూ మత ఛాందసత్వాన్ని తన రాజకీయ ఎజెండాగా మార్చిన బి.జె.పి. పచ్చి అభివృద్ధి నిరోధక చరిత్ర, సామ్రాజ్యవాద అనుకూల విధానాలు ప్రజలకు సుస్పష్టమే. హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వరకు ఎన్నైనా ఘటనలు ఉదాహరణగా చెప్పవచ్చు. మైనారిటీలేకాదు ప్రజలంతా ఐక్యమై బి.జె.పి.ని తరిమికొట్టాలి.

టి.డి.పి. చంద్రబాబు స్వర్ణాంధ్ర పేరుతో స్మశానాంధ్ర చేసిన ఘనుడు, పరమ ఫాసిస్టు, అవినీతిపరుడు, ప్రపంచబ్యాంకు ఏజెంటు, పీడత ప్రజల శత్రువు. అధికారం కోల్పోయిన క్షణం నుండి పిచ్చెక్కిన చందంగా, తిరిగి ఎన్నిక కావడానికి ఎన్నో వాగ్దానాలు చేస్తున్నాడు.

మరోసారి మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నాడు. మహా (మాయ) కూటమితో ముందుకొస్తున్న మాంత్రికున్ని అన్ని సెక్షన్ల ప్రజలు ఐక్యంగా ఎదుర్కోవాలి.

సి.పి.ఐ., సి.పి.ఎం.లు పాలకవర్గాల సేవ చేస్తూ ప్రజలను మిలిటెంట్ పోరాటాల నుండి పక్కదారి పట్టిస్తున్నారు. ప్రజలను ఎర్రజెండా పేరుతో మోసం చేసే రాజకీయాల్ని, బెంగాల్‌లో బహుళజాతి కంపెనీల, టాటాల సేవలో పెట్టుబడిదారీ అనుకూల విధానాల్ని, నందిగ్రాం, సింగూర్ లాంటి సోషల్ ఫాసిస్టు హింసాకాండను ఎండగట్టాలి.

టి.ఆర్.ఎస్., నవ తెలంగాణా ప్రజా పార్టీలకు తెలంగాణా సమస్య ఎడల చిత్తశుద్ధి లేదు. ప్రజల్ని చీల్చి ఐక్య పోరాటాలకు విఘాతం కల్గిస్తూ పాలకవర్గాల చంకనచేరే స్వార్థ రాజకీయాలను బహిర్గతం చేయాలి. ఉద్యమాలు చేపట్టాలని నిలదీయాలి.

చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ కూడా దోపిడీ వర్గాల పార్టీనే అనేది స్పష్టం. సామ్రాజ్యవాదం, ఎస్.ఇ.జడ్‌లతో సహా ఏ విషయంలోను స్పష్టమైన వైఖరిని ప్రకటించలేని పరిస్థితిని ప్రశ్నించాలి. చిరంజీవి పార్టీలో చేరిన మాజీ కాంగ్రెస్, టి.డి.పి. నాయకులు, చిరంజీవిని ఎన్నికల రంగంలోకి తెచ్చిన కార్పొరేట్ శక్తులు ప్రజావ్యతిరేక శక్తులేనన్న నిజాన్ని గుర్తెరిగి ప్రజారాజ్యం పార్టీ రాజకీయాల్ని ఎండగట్టాలి.

ప్రజలకు సమస్యలున్నాయి. ఉద్యమిస్తున్నారు. పాలక పార్టీలపై భ్రమలు తొలగిపోతున్నాయి. తెలంగాణా సమస్యతోపాటు అన్ని సమస్యలకు పోరాటమే పరిష్కారం అని గుర్తిస్తున్నారు. ఆ పోరాటాలకు విప్లవోద్యమం అండగా నిలుస్తుంది. వాటిని మిలిటెంట్‌గా ముందుకు తీసుకువెడుతుంది. నిర్బంధాన్ని ప్రతిఘటిస్తూ ప్రజాసైన్యాన్ని, ప్రజారాజ్యాలను ఏర్పరుస్తుంది. అప్రతిహతంగా ముందుకు సాగుతున్న దండకారణ్యం, బీహార్-జార్ఖండ్ విప్లవోద్యమ బాటలో మునుముందుకు సాగుతుంది. ఆ మార్గాన ప్రజలు వేలాదిగా పాల్గొనాలి.

బూటకపు ఎన్నికలను బహిష్కరించి, ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను చేపట్టాలని, విప్లవోద్యమంపై నిర్బంధాన్ని ఖండించాలని కోరుతున్నాం. విశాఖ ఏజెన్సీలో బలిమెలలో 38 మంది గ్రేహౌండ్స్ పోలీసులను మట్టికరిపించిన వీరోచిత ప్రతిఘటనలను మార్గదర్శకంగా చేపట్టాలి.

(ఎన్.టి., ఎ.ఒ.బి. కమిటీలు సంయుక్తంగా విడుదల చేసిన కరపత్ర పాఠం)

*(...41వ పేజీ తరువాయి)*

అమరుడయ్యాడు. శత్రు శేషం లేకుండా చేయాలనే దృఢ సంకల్పంతో, గొప్ప సాహసంతో, శత్రువుకు అతి సమీపానికి దూసుకు వెళ్లి కాల్పులు జరుపుతుండగా తూటా తగిలి ఈ కామ్రేడ్ నేలకొరిగాడు. అలా కామ్రేడ్ రాంజీ తన నెత్తురును చిందించి ఒక చారిత్రాత్మక దాడిలో విజయకేతనమై పి.ఎల్.జి.ఎ.కు ప్రేరణ అయ్యాడు. పి.ఎల్.జి.ఎ.లో పెరుగుతున్న మహిళల భాగస్వామ్యమూ, పాత్రనూ అర్థం చేసుకోవడానికి ఈ దాడిలో ఇద్దరు మహిళా కామ్రేడ్స్ ప్రదర్శించిన తెగువను ప్రత్యేకంగా చెప్పుకోవాలి, వారిని అభినందించాలి. ఎ.కె.-47తో కాల్పులు జరుపుతూ ప్రాణాలు కాపాడుకోవడానికి పరిగెత్తుతూ పారిపోతున్న ఒక పోలీసును ఒక మహిళా కామ్రేడ్ పరిగెత్తుతూ వెంబడించి తన 12 బోర్ తుపాకీతో ఆ పోలీసును కాల్చిచంపి ఎ.కె.-47ను గుంజుకొని వచ్చింది. మామూలుగా గాయపడిన మరో పోలీసు తన ఎస్.ఎల్.ఆర్.తో కాల్పులు జరుపుతూ వుంటే మరో మహిళా కామ్రేడ్ వెళ్లి ఒక్క తన్ను తన్ని ఆ పోలీసు తుపాకీని గుంజుకొని వచ్చింది. "యుద్ధంలో గెలుపు ఓటములను నిర్ణయించేది తుపాకులు కాదు, అత్యున్నత మానవ చైతన్యం మాత్రమే" అనే సత్యాన్ని గొప్ప ధైర్య సాహసాలతో ఈ ఇద్దరు కామ్రేడ్స్ మరోసారి నిరూపించారు.

ఈ విజయంలో ప్రజల పాత్ర ముఖ్యమైనది. టిప్రాగఢ్ ఏరియా ప్రజల సహకారం లేకుండా ఈ విజయాన్ని ఊహించలేం.

ఈ ఘటనలో ఆరు ఎ.కె.-47లు, ఆరు ఎస్.ఎల్.ఆర్.లు, రెండు ఇన్సాస్‌లు, ఒక రెండించుల మోర్టార్, ఒక 9 ఎం.ఎం. పిస్టల్. మొత్తంగా 16 ఆయుధాలు దోపిడీ బలగాల చేతుల్నుంచి విముక్తి పొంది ప్రజా రక్షణ కోసం పి.ఎల్.జి.ఎ. చేతుల్లోకి వచ్చేశాయి. మన పి.ఎల్.జి.ఎ. చరిత్రలో ఇంతకంటే ఎక్కువ మందిని చంపి, ఎక్కువ ఆయుధాలను స్వాధీనం చేసుకున్న సంఘటనలు చాలానే వున్నాయి. కానీ ఇంత సంఖ్యలో వచ్చిన పోలీసులను ఒక్కరిని కూడా వదలకుండా కేవలం కాల్పుల ద్వారానే చంపిన మొదటి ఘటన ఇది. ఈ రకంగా ఈ ఘటన చారిత్రకతను సంతరించుకుంది. డీకే ఉద్యమ చరిత్రలోనూ, గడ్‌చిరోలి ఉద్యమ చరిత్రలోనూ ఈ ఘటనకు ఎంతో ప్రాధాన్యత వుంది. నిత్య నిర్బంధంలో నలిగిపోతూ, పోలీసు బలగాల మీద తీవ్రమైన వ్యతిరేకతనూ, కసినీ పెంచుకున్న గడ్‌చిరోలి విప్లవ ప్రజానీకాన్ని ఈ ఘటన ఎంతగానో వుత్సాహపరిచింది. వాళ్ల జయ, జయ ధ్వానాలతో పి.ఎల్.జి.ఎ.ను అభినందించి తమ వర్గకసిని ప్రదర్శించారు. ఇటువంటి మరెన్నో విజయాలను తన చరిత్రలో నమోదు చేసుకుంటూ అప్రతిహతంగా పి.ఎల్.జి.ఎ. ముందుకు పోతుందని ఆశిద్దాం. ★

## తీవ్రమైన ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని, సామ్రాజ్యవాద ఫాసిస్టు దాడుల్ని ఓడిద్దాం! సామ్రాజ్యవాద అనుకూల భారత దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్యవర్గాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడుదాం!!

## బూటకపు పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిద్దాం!

## దేశవ్యాపితంగా పెంపొందుతున్న విప్లవోద్యమాన్ని, ప్రజారాజ్యాధికారాన్ని విస్తరింపజేద్దాం!!!

**ప్రజలారా!**

పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల కోసం పరుగులు తీస్తున్న పాలకవర్గ పార్టీలు గత ఎన్నికల కంటే భిన్నంగా నేడు కొత్త ఎత్తుగడలతో ముందుకొస్తున్నాయి. వాస్తవ పరిస్థితికి భిన్నంగా వారు ఎలాంటి పథకాలతో మాయ చేస్తున్నారో ప్రజలు లోతుగా అర్థం చేసుకోవలసి వుంది. ఈ ఎన్నికల్లో వాటి అసలు స్వభావాన్ని బహిర్గతం చేయాలి. అంతర్జాతీయ చిత్రంలో, పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం సంక్షోభంలో పీకలోతుకు కూరుకుపోయి బయటపడలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది. గృహ రుణాల గాలిబుడగ పగిలి తీవ్రమైన సంక్షోభం పెద్ద పెద్ద బ్యాంకులు, బహుళజాతి కంపెనీలు దివాళా తీసి అమెరికాలోని అన్ని రంగాల్ని కుదిపేసింది. దీనిని నిలబెట్టడానికి బుష్ ప్రభుత్వం వందల, వేల బిలియన్ డాలర్ల ప్యాకేజీలు విడుదల చేసింది. వడ్డీరేట్లు అనేకసార్లు తగ్గించింది. అమెరికాను నిలబెట్టడానికి మిగిలిన సామ్రాజ్యవాద ప్రపంచం చాలానే ప్రయత్నించింది కానీ ఫలితం శూన్యం. అందుకే కొత్తగా వైట్‌హౌస్‌కొచ్చిన ఒబామా కూడా అమెరికా ఆర్థిక పరిస్థితి గడ్డుగా వుందని అన్నాడు. అమెరికాలో వున్న పరిస్థితే యూరప్ అంతటా, జపాన్‌లో వుంది. అన్ని దేశాల్లోను అన్ని రంగాలకు విస్తరించి 1930ల నాటి గ్రేట్ డిప్రెషన్‌ను తలపింపజేసిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఆసియా దేశాలను మరింత కలవరపెడుతున్నది. భారతదేశం విదేశీ అప్పులు, దిగుమతులు, ఎఫ్.ఐ.ఐ. మీద అధికంగా ఆధారపడడంతో భారత ఆర్థిక వ్యవస్థ కోలుకోలేనంత దీనస్థితిలో పడిపోయింది. అందుకే ప్రపంచ దేశాల మార్కెట్ సూచిలతో పోటీపడి 21,000 పాయింట్లున్న భారతదేశ సెన్సెక్స్ (బి.ఎస్.ఇ.) 1/3 వంతుకు తగ్గి మదుపరుల గుండెల్ని పిండేస్తున్నది. దీనితో ముడిపడిన రాజకీయాలు సామ్రాజ్యవాదాన్ని, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదాన్ని కాపాడేందుకు, దోపిడీ పెంచేందుకు ప్రపంచాన్ని మరింత కొల్లగొట్టడానికి బరితెగించి సామ్రాజ్యవాదం యుద్ధోన్మాదంతో ఆఫ్ఘన్ దాడి, ఇరాక్‌పై దాడిలాంటి పథకాలు రచిస్తున్నాయి. సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభ రాజకీయాలు యుద్ధాన్ని ప్రేరేపిస్తాయి. దానికి భిన్నంగా ప్రపంచ పీడిత జాతులు, ప్రజలు ఈ విప్లవ సంక్షోభ స్థితిని గుర్తించి ఎక్కడికక్కడ మిలిటెంట్ పోరాటాలు చేపట్టి దోపిడీని అంతం చేస్తారు. అటువంటి చైతన్యవంతమైన ప్రతిఘటనే యుద్ధ ప్రమాదాన్ని, యుద్ధోన్మాద దాడుల్ని ఎదుర్కొని ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పాలస్తీనాలను కాపాడుకోగలుగుతుంది. భారత్‌ను పావుగా మార్చి యుద్ధ వ్యూహాన్ని రచిస్తున్న అమెరికా దుష్ట పన్నాగాలను, అణు ఒప్పందాలను తిప్పికొట్టగలుగుతుంది. అటువంటి ఎజెండా గాని, చిత్తశుద్ధిగాని లేని ఎన్నికల పార్టీల 60 సంవత్సరాల ప్రయాణం ప్రజావ్యతిరేకంగా సాగింది. భారత పాలకవర్గ పార్టీలన్నీ సామ్రాజ్యవాద అనుకూల ముఖ్యంగా అమెరికా అనుకూల దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య పార్టీలే. దోపిడీ, అణచివేతే వారి సహజ లక్షణం.

ఈ దశాబ్ద కాలంలో ఎన్.డి.ఎ., యు.పి.ఎ. సంకీర్ణాలు ప్రజల సమస్యలను పరిష్కరించలేదు పైగా కొత్త సమస్యలను సృష్టించాయి. అవినీతిని, దోపిడీని పెంచి సామ్రాజ్యవాద దేశాలకు, బహుళజాతి సంస్థలకు మన సంపదల్ని తరలించారు. లైసెన్సులిచ్చారు, చట్టాలు మార్చారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో సదుపాయాలు కల్పించారు. ఎస్.ఇ.జడ్.ల వంటి ప్రత్యేక రాజ్యాలను ఏర్పరిచారు. చౌకగా ప్రజల శ్రమశక్తిని ప్రభుత్వరంగ సంస్థల్ని, ప్రజల భూముల్ని, ఖనిజాలు, అడవులు, నీరు, విద్యుత్ ఒక్కటేమిటి అన్నీ ప్రజలకు లేకుండా చేశారు. ప్రజలకు కనీసం విద్య, వైద్యం అందుబాటులో లేవు. ఉద్యోగ భద్రత, పని హక్కు హరించి వేయబడ్డాయి. ఆకలి దరిద్రం, అనారోగ్యం, కరువు కాటకాలు ప్రజలకు వరాలుగా ఇచ్చారు. భారత ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక జీవితంతో దుర్మార్గంగా ఆటలాడుకున్నారు. కడుపుచించుకుంటే వేల కోట్ల రూపాయల అప్పులు కనబడతాయి. వడ్డీలు కట్టలేక మరల అప్పులు

*(మిగితాది 42వ పేజీలో...)*